బొచ్చె పిల్లలు
ఆంధ్ర నుండి రెండు అంగుళముల వరకు మరియు 6" నుండి అంగుళముల వరకు ఆరోగ్యముగా పెరిగి యున్నవి
బొచ్చె / రాగండి
రేవు పిల్లలు అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.
భరణి ఫిష్ సీడ్ ఫారం
రాయవరం (P.O.) బొమ్మదేవు (బందరు తాలూకా, కృష్ణా జిల్లా.) ఫోన్: 39 (పోలవరం విశ్రాంతి)

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

P.S. బ్రాండ్ తారపాలిన్స్
100% గ్యారంటీ వాటర్ ప్రూఫ్
లారీలకు, బస్సులకు, పడవలకు, ఫ్యాక్టరీలకు, మీకు కావలసిన సైజులలో లభించును
పేమపోతుల సూర్యనారాయణరావు అండ్ సన్స్
ఫోన్ నెం 135 నామవరపుకోట తూ.గో. జిల్లా
నట్టి పేరు చాపలు, బాంబు బిళ్ళ, కేప్‌లు
మడతపంతం గుడ్డలు, లారీ వగ్గములు లభించును.

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 -- Licenced to post Without prepayment — హైదరాబాదు — శనివారం — 16-7-83 సంపుటం: 70 సంచిక: 104 — పుటలు: 8 — వెల: 50 పైసలు ★ HYDERABAD EDITION

సంపాదకీయం :

పంతాలు వదలాలి

ఆంధ్ర ప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సమ్మెని నివారించటానికి ఇటు ప్రభుత్వం వారి ప్రతినిధులూ, అటు ఎన్. జి. ఓ.ల నాయకులూ బుధ, గురువారాల నాడు సమావేశాలు జరిపి చూశారు. కాని వారి ప్రయత్నాలు ఫలించలేదు. సమ్మె జరిగేటే ఉంది. సమ్మె అన్నది ఎవరికీ కొత్త ఏమీ కాదు. ప్రస్తుతపు ఎన్.జి.ఓ.ల సమ్మె వ్యవహారంలో మాత్రం ఒక విశేషం కనబడుతోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ వారు ఎన్ జి.ఓ.ల సమ్మెని వ్యతిరేకిస్తూ కొన్ని ప్రకటనలు చేస్తున్నారు. సమ్మె చేస్తామనే వారి పట్ల జన సామాన్యంలో అసంతృప్తి కలిగించటానికి ఈ ప్రకటనలు తోడ్పడేట్లుగా ఉన్నాయి. కొంతకాలం కింద శ్రీమతి గాంధి కూడా కార్మికులకు అంటే సంఘాలు వగైరాలు కలిగి కలిసికట్టుగా పనిచేయ్యగలిగినవారు—దేశంలోని నిరుపేద జనం సంగతి ఆలోచించాలని విజ్ఞప్తులు చేసేవారు. తమిళనాడులో సమ్మె పిలుపు నిచ్చినప్పుడు అక్కడి ముఖ్యమంత్రి శ్రీ రామచంద్రన్ కూడా సమ్మె చేసేవారికి వ్యతిరేకంగా ప్రదర్శనలు చేస్తామని హెచ్చరించారు. చాలా సంవత్సరాల క్రితం ఒక అక్రాలీ తీవ్రవాది ఆమరణ నిరాహార దీక్ష మొదలు పెట్టినప్పుడు శ్రీ శే. ప్రతాప్ సింగ్ కైరాన్ మొదటి సత్యాగ్రహ దీక్ష ఆపేదాకా తమ పక్షం వారు ఒకరు ఆమరణ నిరాహార దీక్ష చేస్తారని ప్రకటించారు. సాధారణంగా సమ్మె చేస్తామనేవారు, నిరుపేదల సంగతి గుర్తు చేసేవారు సంపన్నులనతగిన వారి వర్గానికి చెందిన వారు గానే ఉంటారు. ఈ రకంగా తుల మంచి చెడ్డలని నిర్ణయించటం కిష్టం సమ్మె చేసేవారు ఇతరులకి ఇబ్బందులు కలుగుతాయని తెలిసే సమ్మె చేస్తారు. ఈవిధంగా తమ కోరికలు సాధించాలని వారు అనుకుంటారు. ప్రతిపక్షాల వారు కొందరు సమ్మెలని తమ ప్రయోజనాలకోసం వాడటంలో కొత్త ఏమీ లేదు. అత్యవసర పరిస్థితి విధింపబడిగా, ప్రజలు అస్తిగా పిలువబడే ధ్వంసం చెయ్యబడినా, ప్రజలలోని వివిధ వర్గాల వారి మధ్య ద్వేషాలు రగుల్పబడినా, పన్నుల భారం పెరిగినా—అంతా ప్రజల కోసమే అని చెప్పబడుతూ ఉంటుంది. ప్రభుత్వాన్ని నడిపేవారు తమకి ఎన్నో విధాలుగా మేలు చేకూర్చగలదనే ఆశతో ఓటు వేసినవారు ముందుముందు కొంత నిరాశ చెందవచ్చు. ఆశ అత్యధికమైనప్పుడు నిరాశకూడా అధిక పరిమాణాలని అందుకోవచ్చు. కొన్ని కోట్ల మంది జనం ఉండే ఒక రాష్ట్రంలో కొన్ని లక్షల మంది ప్రభుత్వోద్యోగులూ, వారిని వ్యతిరేకించే కొన్ని వేల మంది ఇతరులూ వారిలో రాజకీయవాదులూ, ఉన్నతాధికారులూ ఉండవచ్చు) ఘర్షణపడి జనసామాన్యాన్ని ఇబ్బంది పెట్టడం జనం కాదని ఎందరో అంటూనే ఉన్నారు. అందుచేత ఎన్ జి.ఓ.నాయకులు, రాష్ట్రంలో అధికారంలో ఉన్నవారు పంతాలు వీడుకుని మరొకసారి రాజీ కోసం ప్రయత్నిస్తే మంచిది.

అర్ధరాత్రినుంచి ఎన్.జి.ఓ.ల నిరవధిక సమ్మె ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 15:

ప్రభుత్వంతో చర్చలు విఫలమైనందున తమ ఏడు కోర్కెలను సాధించుకునేందుకు ఎన్. జి. ఓ. లు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం రాత్రి 12 గంటల నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

రాత్రి 1 గంట వరకు ఎన్ జి.ఓ.ల నాయకులను అరెస్టు చేసిన వార్తలేమీ రాలేదు.

పదో నూటికి నూరు పాళ్ల జయప్రదంగా జరుగుతున్నట్లు జిల్లా కేంద్రాల నుండి వార్తమానాలు అందాయని ఎన్.జి.ఓ.ల ప్రతినిధి చెప్పారు.

ఏపీ.జి.ఓ.ల సంఘం నాయకులు శుక్రవారం నగరం రాజధానిలోని వివిధ కార్యాలయాలకు వెళ్లి ఈ నిరవధిక సమ్మెకు ఉద్యోగులను సమీకరించారు.

సమ్మె పిలుపుకు రాష్ట్రమంతటా బ్రహ్మాండమైన మద్దతు లభించిందని ఎ. సి. ఇ. డబ్ల్యు. సహాధ్యక్షుడు శ్రీ కాళీశ్వరనాథం చెప్పారు.

మేము దృఢంగా వున్నాము. ఉద్యోగులంతా కార్యాచరణ సమరానికి అంగీకరించారు. ఉద్దేశపూరితమైన ప్రచారాలకు వారు లోనుకారు." అని ఆయన అన్నారు.

మంత్రులు కార్లు నడపడానికి ప్రభుత్వం అర్. టి. సి. మండి డ్రైవర్లను తీసుకుంటున్నది. అధికారులు మాత్రం తమ కార్లను తామే నడుపుకుంటారు.

గ్రేడ్ యూనియన్ హక్కుల పరిరక్షణ కోసం ఎన్.జి.ఓ. లతో పాటు నిరవధిక సమ్మెలో పాల్గొన్న ఇతరులు ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ బి. పూర్ణచంద్రరావు గౌరవాధ్యక్షులకు విజ్ఞప్తి చేశారు.

నిన్న అర్ధరాత్రి మండి పారంభించిన సమ్మెను శాంతియుతంగా జరుపవలసిందిగా, తెలుగుదేశం కార్యకర్తలు కర్తవ్యంపు చర్యలకు లొంగవలదని ఆయన ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

తెలుగుదేశం కార్యకర్తలు కూడా తమ వైఖరిని సామరస్య పూర్వకంగా ప్రజలకు తెలియజేసుకోవచ్చని, కర్తవ్యంపు చర్యలకు, హింసాత్మక ధోరణుల ప్రభోదానికి దిగవలదని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ ప్రకటనపై విమర్శ

రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది కోరికల విషయంలో ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు పెడదారి పట్టించేవిగానూ, బాధ్యతలను మరుగు పరచేవిగానూ వున్నాయని జె.సి.ఎ.యు. నాయకులు శ్రీ ఎం. ఎ. రహీం, శ్రీ ఏ. శంకరరావు, శ్రీ కె.ఎల్.ఎన్. రెడ్డి, శ్రీ ఎస్,ఎస్.కె. భిగి బాషాలు, శ్రీ హరినాథరావు ఒక ప్రకటనలో ఆరోపించారు.

ఏప్రిల్ 10వ తేదీన జారీ చేయబడిన 5వ అర్థికప్పును రద్దు చేయమన్నది తమ ఏడు కోరికలలో మొదటిదని రిటైర్మెంట్ వయస్సు తగ్గింపుకు సంబంధించిన 10(1)వ నిబంధనను ప్రభుత్వానున్న ఆవసరం దృష్ట్యా వుంచుకున్న మిగిలిన నిబంధనలు రద్దు చేయవలసిందని ఉద్యోగులు కోరారని, అయితే ప్రభుత్వం 1, 2, 3, 10. 14, 15, 16, 17, 18 19 నిబంధనలను ఆప్షనెట్టి దలచిందనీ వారు అన్నారు.

రిటైర్మెంట్ వయసు తగ్గింపుకు సంబంధించిన జి. ఓ. ను రద్దుచేయాలని తాము కోరినా, సుప్రీం కోర్టు తీర్పు వచ్చే వరకూ వేచి వుండటానికి తాము చివరికి అంగీకరించామని వారు చెప్పారు.

సర్వీసు వ్యవహారాలలో ఉద్యోగులకు అన్యాయం కల్పించే ప్రొడిమెంట్ నిబంధనలు లేదు ఎస్. ఆర్-2 నిబంధనను తొలగించే 48వ జి. ఓ.ను రద్దుచేయమని తాము కోరామని, బ్రిటిష్ హయాంనుండి కల ఈ రక్షణను పునరుద్ధరించటానికి ప్రభుత్వం ఎంతమాత్రం అంగీకరించలేదని వారు అన్నారు.

క్రిందటేడు డిసెంబర్ 12న ప్రభుత్వం ఉద్యోగులతో చేసుకున్న ఒప్పందంలోని నిబంధనలను అమలుచేసూ ఉత్తరులు జారీ చేయాల్సిందని తమ సర్వీస అని వారు వివరించారు. తమ కోరికలేవీ కోరలేదన్నారు. 30 రోజుల అరనెల జీతాన్ని సొమ్ము చేసుకోవడం వల్ల ప్రభుత్వంపై ఏదో భారం ఏమీలేదని సెలవు పెట్టిన ఉద్యోగి స్థానే వచ్చే ఉద్యోగికి యిచ్చే జీతమే సెలవు కాలం పనిచేసే ఉద్యోగికి లభిస్తుందనీ వారు వివరించారు.

కుటుంబ నియంత్రణ ఆపరేషను చేయించుకున్న ఉద్యోగులకు సర్వీసు కాలంలో యాంక్రిమెంట్ల ద్వారా లభించే మొత్తం నగదును చూపే రు. 3000కు మించదనీ, ఉద్యోగుల పిలలకు విద్యా వైద్య వసతుపాయాలు మున్నగువాటి మీద ప్రభుత్వం పెట్టవలసిన ఖర్చు యిందువల్ల తగ్గుతుందనీ, అందువల్ల ఈ ఇంక్రిమెంటు వల్ల ప్రభుత్వానికి లాభమే కాని నష్టం కాదని వారు వివరించారు. అంతే కాక ఈ పద్ధతిపై పెట్టే ఖర్చును కేంద్ర ప్రభుత్వం భరిస్తున్నదన్నారు.

ఉద్యోగులకు సంబంధించిన విధాన నిర్ణయాలపై గుర్తించబడిన ఉద్యోగ సంఘాలను సంప్రతించాలన్న తమ అయిదవ కోర్కెను కూడా ప్రభుత్వం త్రోసిపుచ్చింది. అందరికీ రు 2కు కిలో బియ్యం యివ్వాలన్న తమ కోరిక విషయంలో కూడా ప్రభుత్వం ప్రజలను పేదరికానవట్టిస్తూ, ఉద్యోగులు రెండు రూపాయలకు కిలో బియ్యం కావాలంటున్నారని ప్రచారం చేస్తున్నదని వారు అన్నారు.

విరుద్యోగ యువకులందరికీ నిరుద్యోగ భృతి యివ్వాలన్న తమ ఏడవకోరికను కూడా ప్రభుత్వం నిరాకరించిందని వారు అన్నారు.

రాష్ట్రపతికి స్వాగతం

హైదరాబాదు, జూలై 15.

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో మూడు వారాల పర్యటనకు రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ శుక్రవారం ఉదయం ఇక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ కె. సి. అబ్రహాం, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు పూలమాలలు వేసి స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్‌ను ప్రత్యేకంగా వేసి వోల్టా మియాన వద్దకు తీసుకొని వెళ్లి అక్కడి వేదిపున్న తమ మంత్రివర్గ సహచరులను, యితర ప్రముఖులను ఆయనకు పరిచయం చేశారు.

శ్రీయుతులు అక్బర్ అలీఖాన్, కె. బ్రహ్మానందరెడ్డి, టి. అంజయ్య, టి. సత్యనారాయణ, ముకా సిర్ షా, జి. వెంకటస్వామి. రోశయ్య, మదన్ మోహన్ తదితరులు విమానాశ్రయానికి వచ్చిన వారిలో వున్నారు.

గవర్నరు, ముఖ్యమంత్రి మెందాగా రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ విమానాశ్రయం నుండి రాష్ట్రపతి నిలయానికి కారులో వెళ్లారు.

నల్గొండ ఛైర్మన్‌గా సుధాకర్ ఏకగ్రీవ ఎన్నిక

నల్గొండ, జూలై 15:

నల్లగొండ మున్సిపాలిటీ ఛైర్మన్‌గా శ్రీ బి. సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఆయన పేరును శ్రీ బండా దామోదర రెడ్డి ప్రతిపాదించారు. అర్ డి.ఓ. శ్రీ ఎజేకుమార్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించి ఎన్నికను నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ డా. బిక్షపతి పార్టీకి రాజీనామా చేశారు. (కం)

రోశయ్య విజ్ఞప్తి

సమ్మె జరుగకుండా చూడవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ రోశయ్య ఒక లేఖ వ్రాశారు.

సమ్మెను విరమం చేసేందుకు ఎంత పట్టుదలగా ప్రయత్నిస్తున్నదో అదే పట్టుదలతో సమ్మెను ప్రభుత్వం నివారించాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రతిష్టకోసం ప్రాకులాడక ఎన్. జి. ఓ.లతో చర్చలను ముఖ్యమంత్రి కొనసాగించాలని శ్రీ రోశయ్య కోరారు.

ఉద్యోగులకు తలవంచను; అవినీతి నిర్మూలనే ప్రభుత్వ విధానం : ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 15:

"అరుకోట్ల ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించే నేను అరుదశలమందికి నాకుగా నేను తలవంచడం భావ్యంకాదని నా నమ్మకం" అని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు పేర్కొన్నారు.

ఈనెల 15 వ తేదీ అర్ధరాత్రి నుండి ప్రభుత్వోద్యోగులు నిరవధిక సమ్మె జరుపుతున్నదృష్ట్యా ముఖ్యమంత్రి శ్రీ రామారావు శుక్రవారం రాత్రి ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ఉద్యోగులను, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, లంచగొండితనం ఉగ్రరూప విధానం అవినీతి నిర్మూలించి స్వచ్ఛమైన పరిపాలన ప్రజలు కలించిందటం ప్రభుత్వ విధానమని పునరుద్ఘాటించారు.

"నన్ను పరిమిత వనరులతో ఇన్ని పదుద్దేశ్యాలతో పాగుతున్న ప్రభుత్వ వ్యవహారానికి అంతరాయం కలిగించే విధంగా పోరర ఉద్యోగులు సమ్మె చేయాలని నిర్ణయం తీసుకోవటం దురదృష్టకరం బాధాకరం" అని ఆయన అన్నారు.

"ఎంత అవసరం ఉన్నా, ఎన్ని ఇబ్బందులుఉన్నా ఈ నాటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గుర్తించి, సమాజహితమైన అవసరాలను అవగాహన చేసుకొని సమభావంతో, సహకారంతో, సహృదయంతో, సహనంతో, త్యాగంతో ఉద్యోగ సోదరులు ఇప్పటికైనా ప్రభుత్వంతో సహకరించాలని మరొక్కసారి అర్థిస్తున్నాను" అని శ్రీ రామారావు అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు చేసిన ప్రసంగాన్ని ఇక్కడ క్లుప్తంగా పొందుపరుస్తున్నాము.

"నేను ఉద్యోగులకు వ్యతిరేకిని. ఏదైనా కోరికలకి మీకు స్వాతంత్ర్యం వుంది. కాని అలా కోరే ముందు ఒక్కటి మాత్రం అర్థం చేసుకోండి. నేను కేవలం ప్రజా ప్రతినిధిని మాత్రమే. ప్రజల సొత్తుకు దర్శకత్వం మాత్రమే. మీరేడిగినా నన్ను కాదు - అఖిలాంధ్ర ప్రజానీకాన్ని అడుగుతున్నామని మాత్రం గుర్తుంచుకోండి. నేను వేలిన్నన్నది నా సొత్తు కాదు. పేద ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంగా ప్రభుత్వానికి కలించిన సుంకం. పాలు వంచలేకున్నది ప్రజా సేవేమో" అని సోదర భావంతో, వినయంతో విజ్ఞప్తి చేయడం జరిగింది. ఏదైనా న్యాయపరిధిలో వున్నంత వరకే తన్న అవధులు దాటిన మీద వత్తిడికి తలవొంచడం ప్రజా నాయకుని లక్షణం కాదని నా సిద్ధాంతం. అందుకోట ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించే నేను, అరు లక్షల మందికి నాకుగా నేను తలవొంచడం న్యాయం కాదని నా నమ్మకం. కనుక నాకు న్యాయ సమ్మతం కాదని తోచిన దానిని ప్రజల ముందుంచడం ప్రజా ప్రతినిధిగా, ప్రజా సేవకునిగా నా ధర్మం. అందువల్లనే ఈ సమస్యను మీ అందరి ముందుంచుతున్నాను. పరిష్కరించవలసింది ప్రజలు, తీర్పు యివ్వవలసింది ప్రజలు.

విరుపేదల నిర్ధనుల పాతాళాలు లేక, పుస్తకాలు దొరక్క అజ్ఞానంలో, విరక్తరాష్ట్రంలో, సంస్కారహీనమైన జీవితం గడుపుతూ వుంటే ఒక్కొక్క ఉద్యోగి నిరవధిక సెలవుకు నూట యాభై రూపాయలు కావాలని కోరడం ఎంత సమంజసమో ఆలోచించమని ప్రజలకు మనవి చేస్తున్నా.

ఆలస్య నిర్ణయం కోసం ఏడు 30 రోజులు శెలవుగా కోరి పుచ్చుకున్న కాలాన్ని "మేం అమ్ముకొంటాం దానికి ప్రభుత్వమే కొనాలని" ప్రభుత్వాన్ని కోరినంతలో ఎంతటి విజ్ఞత వుందో యోచించమని సమస్త ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నా.

కుటుంబనియంత్రణపాటించనిసామాన్య మానవుడికో, కార్మికుడికో, గ్రామికుడికో ఏ పేరానికో నూట ఐదు రూపాయలు మాత్రమే లభిస్తుండగా, అదే నియంత్రణ పాటించిన ప్రభుత్వ ఉద్యోగికి ఒకటి లేక రెండు ఇంక్రిమెంట్ల ద్వారా పదవీ విరమణ చేసేనాటి మొత్తం మీద 4 వేల నుండి 50 వేల రూపాయల వరకు లభించడంలోగల సమానత్వం ఏమిటో ఆలోచించవలసిందిగా పోరర ప్రజానీకాన్ని కోరుతున్నాను

తినడానికి తిండిలేక అర్ధాకలితో అలమటిస్తూ దొక్కలు మాడే కష్టజీవికి రెండు రూపాయల కిలో బియ్యం అందించాలని చేసిన ఏర్పాటులో ఈనాడు పాలిస్తా 6 వేల రూపాయలకన్నా అదనపు

6-వ పేజీ చూడండి

సమ్మె నెదుర్కోడానికి ప్రభుత్వ సంసిద్ధత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు జూలై 15:

సమ్మెను ఎదుర్కొనే దుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సన్నద్ధ మయింది పాలనా యంత్రాగమును సమాయత్తం చేసింది. విధేయులైన ఉద్యోగుల రక్షణకు ఏర్పాట్లు చేసింది. సమ్మెవల్ల ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూచేందుకు ఏర్పాట్లు చేసింది.

మంత్రివర్గ ఉపసంఘం ఎన్.జి.ఓ.ల ప్రతినిధులతో జరిపిన చర్చలను, ఎన్.జి.ఓ.ల సమ్మె నిర్ణయాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి రామారావు మంత్రివర్గ సహచరులకు తెలియజేశారు

శుక్రవారం సాయంత్రం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఉద్యోగులు సవ్యమైన పద్ధతిలో అలోచించడానికి ఇప్పటికీ సమయం మించిపోలేదని, ఇప్పుడైనా వారు ప్రభుత్వంతో సహకరించవచ్చునని తాము ఉద్యోగులకు విజ్ఞప్తి చేసినట్లుగా తెలిపాడు

సమ్మెవల్ల సామాన్య ప్రజానీకానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం తీసుకొన్న చర్యలను ముఖ్యమంత్రి వివరించారు పిల్లలకు హాజరుశాతం ఉద్యోగులకు పూర్తి రక్షణ కల్పించబడుతుందని, అరాచక చర్యలను, వేర్పాటు చర్యలను సహించబోమని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రభుత్వంతో జరిపిన చర్చలవల్ల ఉపాధ్యాయులు సమ్మె విరమణను విరమించుకొన్న విషయాన్ని గూడా ముఖ్యమంత్రి మంత్రి వర్గ సహచరులకు తెలియజేశారు.

ఎన్.జి.ఓ.ల సమ్మె సందర్భంగా వచ్చే ఎటువంటి పరిస్థితి నయినా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఆయన మంత్రివర్గ సమావేశంలో చెప్పారు.

సమ్మె జరిగినపుడు ఎదుర్కొనడానికి, శాంతిభద్రతల పరిరక్షణకు చేసిన ఏర్పాటును ప్రభుత్వ విధాన కార్యదర్శి శ్రీ కాసన్ కుమార్ వివరించారు. విద్యుత్ సరఫరాకు, ఇతర విద్యావసర వస్తువులు ప్రజలకు అందజేసేందుకు చేసిన ఏర్పాటును గూడా ఆయన తెలిపారు.

అత్యవసర సర్వీసుల జీవోపై రిట్ దాఖలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, 15:

కొన్ని ప్రభుత్వ సర్వీసులను అత్యవసర సర్వీసులుగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవాలుచేసూ పలు ఎన్.జి.ఓ.ల సంఘాలు దాఖలు చేసిన రిట్ పిటిషన్లను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీమతి కె. అమరేన్దర్రి విచారణకు స్వీకరించారు.

అయితే పిటిషన్ విచారణపూర్తి అయ్యేలోగా, ప్రభుత్వ ఉత్తర్వులు అమలు కాకుండా ఆదేశించాలని అర్జీ దాఖలు పెట్టుకున్న పిటిషన్లను న్యాయమూర్తి త్రోసిపేశారు.

కొన్ని ప్రభుత్వ సర్వీసులను అత్యవసర సర్వీసులుగా పరిగణించినట్లు జూలై 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఆర్థికాధికారులు సవాల్ చేశారు.

ఈ పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచి వారు జూలై 25వ విచారణ చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు

ఉద్యోగంఅంటే వెట్టిచాకిరీలని వాకు ముందే తెలుసుసార్!

కంటింజెన్సీ సిబ్బంది కూడా సమ్మె

హైదరాబాదు, జూలై 15:

ఆంధ్రప్రదేశ్, కంటింజెన్సీ ఉద్యోగులుకూడా శుక్రవారం అర్ధరాత్రినుండి నిరవధిక సమ్మెలో పాల్గొంటారని ఆ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఓబయ్య ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

ఉద్యోగుల కార్యాచరణసంఘం తీసుకున్న సమ్మె నిర్ణయాన్ని తమ సంఘం హర్షిస్తోందనీ చెప్పారు. ఎటు తిర్గి ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు కొన్ని వేరికావని అని బలాకాలంగా అనుకున్నారంగా ఉన్నవేనని ఆయన అన్నారు. లాస్ట్ గ్రేడ్, కంటింజెన్సీ ఉద్యోగుల కోర్కెలుకూడా వాటితోపాటు పరిష్కరించాలని కోరారు.

దేదీప్యమానమైన ఇబ్బందులతోను సమ్మెను ప్రభుత్వం స్వీకరించలేదని హెచ్చరించారు.

సమ్మెకు బాంకు సిబ్బంది మద్దతు

ఎన్. జి. ఓ. లు చేయి తలపెట్టిన సమ్మెకు తమ సంస్థ మద్దతును తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ బాంకు సిబ్బంది సంస్థ (బి. ఎం. ఎస్) ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. రాజన్ ఒక ప్రకటన చేశారు.

ఉద్యోగుల రిటైర్‌మెంటు వయస్సు తగ్గించాడం, ఆర్థికనిష్ట జారీ చేయడం వంటి చర్యలు ప్రభుత్వం యొక్క కార్మిక వ్యతిరేక ధోరణిని తెలియజేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

ప్రజల కోసం ప్రాకులాడకుండా ఆర్థికనిష్ట ఉపసంహరించి సమ్మెను విరమించి ప్రభుత్వం సహకరించాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఎన్.జి.ఓ.ల సమ్మెకు ప్రభుత్వ లెక్చరర్ల మద్దతు

ఎన్. జి. ఓ. ల సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వ లెక్చరర్ల సంఘం మద్దతు ప్రకటించింది.

తమ సంఘం సభ్యులు ఎన్ జి.ఓ.ల పట్ల సానుభూతి కలిగివున్నారని, వారి సమ్మెను బలపరుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ డి సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలియచేశారు. జూనియర్ లెక్చరర్లకు ఎన్. జి. ఓ. లకు బలమైన మద్దతు ఆయన విజ్ఞప్తి చేశారు.

"రేడియోలో మాకూ అవకాశం ఇవ్వండి"

న్యాయమైన కోర్కెల సాధనకు తమ తలపెట్టిన సమ్మెను విరమించుకోవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రజల మధ్యేమార్గ నిర్ణయం యివ్వాలికి అవకాశం లభిస్తుంది, తమ న్యాయమైన కోర్కెలు ప్రజలకు పరిచయం చేయడానికి తమకు ఈ అవకాశం యివ్వాలని, ఆంధ్ర ప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. కాళీశ్వరనాథం ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం డైరెక్టరుకు లేఖ వ్రాశారు.

అవకాశమయితే తమ వాదం చెప్పడానికి సొమ్ము చెల్లిస్తామని ఆయన ఆ లేఖలో తెలియజేశారు

సమ్మెకు వ్యతిరేకత

16వ తేదీనుండి ఎన్. జి. ఓ. లు జరపబోతున్న సమ్మె ఎంతో దురదృష్టకరమైనదనీ, వారి కోర్కెలు ఏమి అన్న సమ్మెకు కాదని విమర్శిస్తూ తెలుగు నాడు కేడ్ యూనియన్ కార్యదర్శి ఎస్వీ సత్యనారాయణ ఒక ప్రకటన చేశారు.

ఎన్. జి. ఓ. లు అడుగేసారు క్రితమే సమ్మెచేసి వెనకటి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి తమ కోర్కెలు సాధించుకున్నారని ఆయన తెల్పారు. ఈ సమ్మె రాజకీయ దురుద్దేశాలతో కూడుకున్నదనీ ఎన్నికలలో ఓడిపోయిన వారు కుట్ర పన్నినట్లు కనబడుతున్నదనీ. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు కాంగ్రెస్ (ద) ఎల్లప్పుడూ తెలుపుతుందని ఆయన అన్నారు.

సచివాలయంలో అప్పగింతలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 15:

ప్రభుత్వంలో పర్సనల్ పవర్లు బదలైనందున నిరవధిక సమ్మెకు దిగుతున్న ఎన్. జి. ఓ. లు శుక్రవారం సాయంత్రం తమ శాఖ కార్యాలయంలో వీడుపాల శాఖాధికారి పని బాటిని ప్రభుత్వ ఉపకార్యదర్శి (ప్రొటోకోల్)కు అందజేశారు.

ప్రయివేట్లు, చౌకీదారులు కూడా వారి వారి బాధ్యతల నుండి వైదొలగి, సర్వీసుల ఉపకార్యదర్శికి, శాఖాలు యిచ్చి వేశారు.

సమ్మెకు వ్యతిరేకత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 15:

ఎన్. జి. ఓ. లు చేయి తలపెట్టిన సమ్మెకు తమ సంస్థ మద్దతును తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ బాంకు సిబ్బంది సంస్థ (బి. ఎం. ఎస్) ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. రాజన్ ఒక ప్రకటన చేశారు.

ఉద్యోగుల రిటైర్‌మెంటు వయస్సు తగ్గించాడం, ఆర్థికనిష్ట జారీ చేయడం వంటి చర్యలు ప్రభుత్వం యొక్క కార్మిక వ్యతిరేక ధోరణిని తెలియజేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

ప్రజల కోసం ప్రాకులాడకుండా ఆర్థికనిష్ట ఉపసంహరించి సమ్మెను విరమించి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

టీచర్ల కోర్కెలపై ప్రభుత్వంతో ఒప్పందం : సమ్మె సంకల్పం విరమణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు జూలై 15:

ఆర్థికనిష్టను వి ప్రమోషన్ ప్రొబేషన్, సస్పెన్షన్, అప్పీలు రెవ్యూ, రిటిజన్ క్లాజులను తొలగించడానికి ప్రభుత్వం ప్రాతిమూలకంగా అంగీకరించినట్లు "పాప్టో" అధ్యక్షులు శ్రీ డి. రామిరెడ్డి, సెక్రటరీ జనరల్ శ్రీ ఎం. బాలకృష్ణమ్మ వెల్లడించారు.

ఉపాధ్యాయుల కోర్కెలపై ప్రభుత్వంతో శుక్రవారం ఒప్పందం కుదిరినందున ఈ నెల 16వ తేదీ నుండి జరుపతలపెట్టిన నిరవధిక సమ్మెను విరమించాలని నిర్ణయించినట్లు శ్రీ రామిరెడ్డి, శ్రీ బాల కృష్ణమ్మ ప్రకటించారు.

ఆర్థికనిష్టలని ఎఫ్. ఆర్. 2 విషయంలో ప్రభుత్వ ఇచ్చిన హామీతో తాము తృప్తి పడ్డామని తగుసమయంలో అది రద్దవుతుందన్న నమ్మకం తమకు వుందని వారన్నారు.

ఉద్యోగుల సమ్మెకు ఉపాధ్యాయులు వెన్నుపోటు పొడిచారనే విమర్శను వారు ఖండిస్తూ ఎట్టి పరిస్థితిలోను తాము ఎన్.జి.ఓల సమ్మెకు తాము వెన్నుపోటు పొడవ లేదని వారు స్పష్టం చేశారు.

ప్రభుత్వంతో ఎన్. జి. ఓ. ల చర్చలు విఫలం కావడంవల్ల వారు తమ విచారం వ్యక్త పరిచారు. ఎన్. జి. ఓ. ల సమ్మె విషయంలో తెలుగుదేశం పార్టీ ప్రమేయం కల్పించుకోవడం వల్ల, పాల

ప్రకటన

విజయవాడజిల్లా బాప్పులపాడలో ఎం. సాయన్నను ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతలపై విక్రయించుకొనుటకు 16-7-83 వ తేది నుండి మా న్యూస్ వెండరుగానియమించడమైనది.

బిజినెస్ మేనేజరు,
ఆంధ్రపత్రిక.

Admission to MBA & BBA Degrees of
THE INTERNATIONAL UNIVERSITY
Missouri, USA

Applications are invited for the above Degree Courses by the bonafide affilicate of the University:—

AP COLLEGE OF BUSINESS ADMINISTRATION
11-14-2, Srivatsa Nilayam, Velagaletivari St.,
Kothapeta, VIJAYAWADA-520 001 Ph: 75429

MASTER IN BUSINESS ADMINISTRATION
(Post-graduate Degree) — 2 Years.
For Fresh Graduates:
MASTER IN BUSINESS ADMINISTRATION
(Post-graduate Degree) — 2½ Years.
Evening Session (For working Graduates only)
BACHELOR OF BUSINESS ADMINISTRATION
(Bachelor Degree) — 2 Years.
for Intermediate passed.

This course leads to MBA of this University.

The above courses are residential programme conducted in India by the University through this affiliated College and Degrees are awarded by the University.

Apply to the above address with Bank Draft for Rs. 45/- in favour of AP COLLEGE OF BUSINESS ADMINISTRATION or in cash towards cost of Application Form, Prospectus and Test fee.

Last date for issue and Receipt of filled in Applications is 29—7—1983.

Andhra Pradesh State Electricity Board

సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయం,
ఆపరేషన్ సర్కిల్, అనంతపూరు.

తంతి: Operation టెలిఫోన్: 2941, 2942, 2943

టెండరు నోటీసు

No. T. Civil/2/83-84 of SE(O) Anantapur

ఈ దిగువ తెలిసిన పనులు చేయుటకు ఎ. పి. ఎస్. ఇ. బోర్డునకు చెందిన అనుభవం గల రజిస్టరైన కాంట్రాక్టర్లనుండి విడి విడిగా సీలు చేసిన టెండర్లు ఈ దిగువ సంతకందారునిచే కోరబడుచున్నవి.

వ. నెం.	స్పెసిఫికేషన్ నెంబరు	పని పేరు	పనియొక్క సుమారు విలువ	చెల్లించవలసిన ధరావతు సొమ్ము
			రూ.	రూ.
1)	2/83-84	అనంతపూరు జిల్లా, కల్లూరు పి. ఎస్. సి. పి. పోల్స్ సెంటర్ వద్ద 7.5 ఎం, 8.0 ఎం. 9.1 ఎం. పొడవు గల పి. ఎస్. సి. పి. స్థంభములు కాస్టింగు చేయుట. (ఇసుక, కంకర సరఫరాతో సహా)	3.00 లక్షలు	7500
2)	3/83-84	అనంతపురం జిల్లా, కదిరి లోని పి. ఎస్. సి. పి. పోల్స్ సెంటర్ వద్ద 7.5 ఎం & 8.0 ఎం పొడవు గల పి. ఎస్. సి. పి. స్థంభములు కాస్టింగు చేయుట. (ఇసుక మరియు కంకర సరఫరా చేయుటతో సహా)	3.00 లక్షలు	7500
3)	4/83-84	కర్నూలు జిల్లా, నంద్యాల లోని పి. ఎస్. సి. పి. పోల్స్ సెంటర్ వద్ద 7.5 ఎం, 8.0 ఎం, 9.1 ఎం పొడవు గల పి. ఎస్. సి. పి. స్థంభములు కాస్టింగు చేయుట.	3.00 లక్షలు	7500
4)	5/83-84	నంద్యాల పి. ఎస్. సి. పి. పోల్స్ సెంటర్ వద్ద 10 ఎంఎం నండ 12 ఎం ఎం స్పైజ్ గల యంత్రముతో వగుల గొట్టిన పెంచిలి కంకరను సరఫరా చేయుట.	1.3 లక్షలు	3250

పై టెండర్లు తేది 18-8-1983 నాడు మ. 3 గంటలకు ఈ దిగువ సంతకందారునిచే అందుకోబడి, సదరు టెండర్లు అదే రోజున సా. 4 గంటలకు పాల్గొనగోరు టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షము నందు తెరువబడును.

పని వివరములు, నియమ నిబంధనలు గల టెండరు షెడ్యూళ్లను ప్రతి షెడ్యూలునకు రూ. 35-50 లను అక్కౌంట్స్ ఆఫీసర్ / ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ / సూపరింటెండింగ్ ఇంజనీర్ / ఆపరేషన్ / అనంతపూర్ వారి కార్యాలయం వారి పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనంతపూరు వద్ద చెల్లించి బదులుగా క్రోసు చేసిన డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించి సూపరింటెండింగ్ ఇంజనీరు / ఆపరేషన్ / అనంతపూరు వారి కార్యాలయం నుండి తేది 26-7-1983 నుండి 17-8-83 వరకు ఏ పని రోజునైనా పొందవచ్చును.

టెండరు డాక్యుమెంట్లను పోస్ట్ ద్వారా పొందగోరే టెండరుదార్లు తపాలా ఖర్చుల నిమిత్తం ప్రతి షెడ్యూలునకు రూ. 5/- లను అదనంగా చెల్లించ వలెను. తపాలా ఆలస్యములకు ఈ బోర్డు ఎట్టి బాధ్యత వహించదు. టెండరు షెడ్యూళ్లు ఖరీదు ఎట్టి పరిస్థితులలోనూ తిరిగి యివ్వబడదు.

ప్రతి టెండరుదారుడు పైన చెప్పిన విధముగా ధరావత్తు సొమ్మును చెల్లించ వలెను. టెండర్లు గల కవరుపైన డి. డి. నెంబరు, స్పెసిఫికేషన్ నెంబరు స్పష్టముగా వ్రాయవలెను. ఇటువంటి వివరణలు మరియు ధరావత్తు సొమ్ము లేని టెండర్లు తిరస్కరించ బడును. గడువు తేది దాటి అందుకోబడిన టెండర్లు కూడా తిరస్కరించ బడును.

విజయం పొందిన టెండరుదారుడు ఒప్పందం కుదుర్చుకొను సమయములో ధరావత్తు సొమ్ము కాకుండా 2½% సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించ వలెను. మిగిలిన 5% బిల్లుల నుండి మినహాయించుకొన బడును.

ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లనూ తిరస్కరించు అధికారం ఈ దిగువ సంతకందారు కలిగి యున్నారు.

(సం) ఎన్. సి. వి. రామావతారం,
సూపరింటెండింగు ఇంజనీరు,
ఆపరేషన్, అనంతపూరు.

DIPR No. 406/C3/Advt.II/83



ఫొటోగ్రఫీ

* కలర్ స్లిప్స్ ఫోటోలు
"గంటలలో"
మార్టి అండ్ సన్స్, రామ మందిరం
ఎదుట, ఏలూరు రోడ్, విజయవాడ-2.

ఏజెంట్లు కావలెను

1984 క్యాలెండర్లు, ప్లాస్టిక్ నావల్టీస్ డైరీలు, కీచెయిన్లు, ఆర్డర్లు బుక్ చేయు ఏజెంట్లు కావలెను. 4 స్టైలులు, 450 కొత్త డిజైనులు, రెండు ఆల్బంలు. పెద్దు కమీషన్, బోనస్ అండ్ రిపోర్టు సౌకర్యము.

Sree Venkateswara Calendars
P. B. No. 282, Sivakasi.

ప్రకటన

9—7—1983వ తేదీన పేదూరులున్న కంకిపాడులో 2—45 గం. లకు గోధుమ రంగు జిప్ బ్యాగుతో ప్రయాణం చేస్తూండగా కపిలేశ్వరపురం నందు చూచుకొనగా బ్యాగ్ కనిపించలేదు. ఆ బ్యాగ్‌లో డిపార్టుమెంటుకు సంబంధించిన రసీదు పుస్తకం మొదలగు కాగితములు మరియు కర్ర అడ్డములు కలవు. ఈ వస్తువులతో పై బ్యాగ్ దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు తెలియపరచిన ఎడల తగిన బహుమతి ఇవ్వబడును.

అడ్రసు: వి. వరసింహారావు, ఇన్‌స్పెక్టర్, ఎండోమెంట్స్ డిపార్టుమెంటు, గన్నవరం, కృష్ణాజిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రకటన

ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహము, ఆదిలాబాదు నందు ప్రవేశము కై దరఖాస్తులు కోరబడుచున్నవి.

సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాదు నందు కళాశాల హరిజన బాలికల కొరకై ఒక వసతి గృహము గత సంవత్సరము తెరువబడినది. గత సంవత్సరము ప్రవేశము కోరి వచ్చినంత మంది సంఖ్య స్వల్పముగా నున్నది. కావున అధిక సంఖ్యలో కళాశాల యందు చదువుచున్న హరిజన బాలికలు చేరవలసిదిగా కోరడమైనది. జిల్లా యందు గల డిగ్రీ మరియు జూనియర్ కళాశాల (ప్రిన్సిపాల్) తగిన విధముగా పిల్లలను ప్రోత్సహించి జిల్లా కేంద్రమునకు పంపవలసినదిగా కోరడమైనది.

ఉప సంచాలకులు,
సాంఘిక సంక్షేమ శాఖ.
ఆదిలాబాదు.

DIPR No. 1308/Advt.1/C2/83

ఆంధ్రప్రదేశ్
అటవీ అభివృద్ధి సంస్థ
ప్రాజెక్టు డివిజన్, వరంగల్ నార్త్

వేలము ప్రకటన

ప్లాంటేషన్ కూపుల నుండి తీయబడిన సుమారు 1200 ఘ. మీ. టేకు & మారుజాతి కలప కార్పొరేషన్ కలప డిపో భూపాలపల్లిలో 27-7-1983 మరియు అవసరమైనచో తేది 28-7-1983 ఉదయం 9 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

కలప కార్పొరేషన్ డిపో, భూపాల్ పల్లిలో లాట్లు చేయబడి వున్నది. కొనదలచిన వారు సరుకు తనిఖీ చేసుకొనవచ్చును. వేలము వివరములను డిపో హెడ్ క్లర్క్, భూపాల్‌పల్లి నుండి లేదా ప్రాజెక్టు ఆఫీసర్, వరంగల్ (నార్త్) నుండి గమి పొందవచ్చును.

మహారాజ ప్రసాద్ మాథుర్
ప్రాజెక్టు ఆఫీసర్,
అటవీ అభివృద్ధి సంస్థ,
వరంగల్. (నార్త్)

DIPR No. 409/C3/Ad.II/83

పంజాబు సమస్య పరిష్కారానికి రాజీవ్ కృషి

అమృత్‌సర్, జూలై 15: పంజాబ్ ప్రతిష్టంభన తొలగించడంలో తమ చేతనంతది చేయడానికి వీలుగా పంజాబ్ పరిస్థితిపై కేంద్ర నాయకులతో ఢిల్లీలో చర్చింపవలసిందని కాంగ్రెస్ (ఐ) కార్యదర్శి శ్రీ రాజీవ్ గాంధీ చెప్పారు.

పంజాబ్ పర్యటన ముగించుకుని వచ్చి ఢిల్లీ చేరుతూ ఇక్కడి విమానాశ్రయం వద్ద ఆగిన సందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ, ఇక్కడి నాయకులతో అపార్థాలతో చర్చి ఒకనిర్ణయానికి వస్తే పరిస్థితి మెరుగుపడుతుందని తమకు తోచిందన్నారు. కేంద్రం, పంజాబ్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు, పోలీసు వ్యవస్థలో చేసిన మార్పులు వలితా నిచ్చాయన్నారు. అకాలీదళ్ అధ్యక్షుడు శ్రీ లాంగోవాల్‌ను కలుసుకోవాలని ఆశ కలిగించడం ఢిల్లీలో ఈ సమయం చర్చించడానికి మాత్రం తాము ఏమీ చెప్పలేమన్నారు.

ఇక్కడి కాంగ్రెసు నాయకులతో మరియు ఉన్నత పౌర, పోలీసు అధికారులతో మరియు శ్రీ రాజీవ్ చర్చలు జరిపారు. సమస్యకు సత్వర పరిష్కారం కనుగొనవలసి కాంగ్రెసు నాయకులు సూచించారు. పరిస్థితి కొంచెం మెరుగయినట్లు కనపడినా మామూలు స్థాయిలో వుంటుందన్న హామీ లేదని నిష్టూరం చేశారు. ఉగ్రవాద శక్తులు మళ్లీ బలం పుంజుకోవచ్చని హెచ్చరించారు.

ఆకాలీల కొన్ని కోర్కెలను ప్రధాన మంత్రి ఇప్పటికే అంగీకరించిట్లు శ్రీ రాజీవ్ తెలియజేశారు. వివాదాస్పదమయిన అంశాలను ట్రిబ్యునల్స్‌కు నివేదించాలన్న కేంద్రం సూచనను అకాలీలు అంగీకరించడమనేది ఎట్లా శ్రీ రాజీవ్ వివరాలు వెల్లడి చారు. చండీగఢ్ వంటి కొన్ని సమస్యలు ఇతర రాష్ట్రాలకు కూడా వర్తించి వివిధ పక్షాలకు జవాబుదారీగా చెప్పారు.

చండీగఢ్‌ను పంజాబ్‌కిస్తే హర్యానాకు బాధ కలుగుతుంది గదా అన్నారు. తమ రష్యా సందర్శన ప్రయోజనకరమయి నదిగా పేర్కొన్నారు. రష్యను యుద్ధాన్ని కోరడంలేదని, శాంతిసామరస్యాలతో జీవించాలని ఆశిస్తున్నారని చెప్పారు.

పుదుచ్చేరిలో ఎటు చూచినా పెళ్లిళ్ల సందడే

పుదుచ్చేరి, జూలై 15: కేంద్ర పాలిత ప్రాంతం అయిన పుదుచ్చేరి అంతటా పెళ్లిళ్ల సందడే కొనసాగుతున్నది. ఇక్కడి వారు పీటి కొరతలేని ఈ ప్రాంతానికి వచ్చి తమ కీడల వివాహాలు చేయడంతో ఎక్కడి చూచినా ఈ పెళ్లిళ్ల సందడే కనిపిస్తోంది. కూరలు, పాలు, తదితర వస్తువుల ధరలు ఎంత పెరిగినా ఇలా వచ్చి వివాహాలు చేసుకుని వెళ్లే వారి ఉత్సాహం తగ్గడం లేదు. ఎక్కడి చూచినా మంగళ వాయిద్యాల ఘోష వినిపిస్తోంది.

ఇది పెళ్లిళ్ల తరుణం. కల్యాణ మండపాలు, ఊరగింపులకు వసతివచ్చే కాలం సీజన్ అంగీకి సరిపడా బుక్కయి పోయాయి. అందువల్ల ముందు లగ్నం పెట్టుకొని కల్యాణ మండిరాలు వెతకడానికి పరులు, అని ఖాళీగా ఉన్న జేడీలు జూచి లగ్నాలు పెట్టుకుంటున్నారు.

మామూలుగా అంతరిద్దీ లేని ఈ పట్టణంలో బస్‌స్టాండు రద్దీగా ఉంటోంది. కిక్కిరిసిన బస్సు వేయడంలో మ్యూజియాలయి బస అన్నింటికీ చేతనిండా పనే.

నాలుగేళ్ల బాలికను మానభంగం చేసిన వ్యక్తికి జీవిత ఖైదు

న్యూఢిల్లీ, జూలై 15: కిందిటేడు నాలుగేళ్ల బాలికను మానభంగం చేసిన యువకునికి అడిషనల్ సెషన్స్ జడ్జి (శ్రీ) ఎస్. ఎం. అగర్వాలు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

గత సెప్టెంబరులో ఢిల్లీ బాలుగేళ్ల మహిళను ప్రేమి అని పిలువబడే ప్రేమ్ పాల్ మానభంగం చేసినట్లు బుజువైందని శ్రీ అగర్వాల్ పేర్కొన్నారు.

ఈ విధంగా శిశువులపై జరిపే అత్యాచారాలను ఉక్కుహస్తంతో అణచివేయకపోతే అది మన సమాజంలో ఒక క్రమ పద్ధతిలో నడ్యంగా సాగుతున్న పౌరజీవనానికి తీవ్రమైన బెదరా వణమింపగలదని న్యాయమూర్తి చెప్పారు.

పూర్తిగా ఎదిగిన ఒక అవివాహిత యువకుడు ఈ నేరం చేశాడని, నేరపరిశీలనలో దీనికి సాటి ఏదీ ఉన్నట్టు తన బుద్ధికు లేదని. నేరం తీవ్రతకు తగిన శిక్షను విధించవలసి ఉంటుందని న్యాయమూర్తి తెల్పారు.

టీవీలో ఈరోజు

ఉదయం 9 కి పాఠశాల. సాయంకాల 5.30 కి తెలుగు చలన చిత్రం, క్రీడలు, హిందీ వార్తలు. జాతీయ కార్యక్రమాలు, ఇంగ్లీషులో వార్తలు.

నాల్గుకోళ్లెలుతీర్చినచాలు

శ్రీకాకుళం, జూలై 16: ప్రభుత్వంతో ఘర్షణను దిగడం ప్రజలకు అసౌకర్యం కలుగ జేయడం ఉద్యోగుల అభిమతం కాదు. చర్చలు జరపడానికి సామాన్య పూర్వకమైన వస్తువులు కుదుర్చుకోడానికి మేము ఎప్పుడూ సిద్ధమే. అలాగే ఉద్యోగుల ఆత్మ గౌరవానికి ఏ మాత్రం భంగం వాటిల్ల కూడదు. మా నాలుగు డిమాండ్లను ప్రభుత్వం అంగీకరిస్తే పనిచేయడం విరమణకు మేము సిద్ధమే అని రాష్ట్ర ఉద్యోగుల కార్యనిర్వహణ సంఘం అధ్యక్షుడు తెలంగాణా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. స్వామినాథం ఈ 12 సాయంత్రం ఇక్కడ ఎన్.జి.వోహాలులో జరిగిన ఒక సమావేశంలో అన్నారు.

ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వం వక్రంగా చిత్రిస్తోందని, ఉద్యమాన్ని అణచేందుకు దమన నీతి ప్రయోగిస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రంలోఅభివృద్ధి నియంత్రణ పాలన అని, ముఖ్యమంత్రికి చిత్రత లేదని, పాలనా సమర్థత లేదని కవిగ ఇంగిత జ్ఞానం లేదని, కవిగం ఒక వినతిపత్రం చదివే యోగ్యత లేదని, ఉపన్యాసాలు మాటల గారడీలు ఎన్నికాలం సాగవని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ప్రతి విషయాన్ని ప్రజల ముందు పెట్టి వారి నిర్ణయాన్ని కోరుతామని అంటున్న ముఖ్యమంత్రి తాము తీసుకున్న నిర్ణయాలను ప్రజల అనుమతితోనే తీసుకున్నారా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వోద్యోగులు మాత్రం రాష్ట్ర ప్రజలు కారా? వారు పరాయి దేశం నుండివచ్చారా? తమ స్వంత నిర్ణయాలు మాపై రుద్దడానికి మేము ఎన్. టి. ఆర్. ప్రైవేటు ఎస్టేటు ఉద్యోగులం కాదు అని స్వామినాథం అన్నారు. ముఖ్యమంత్రి 5 వేల కాపెట్టుతయారు చేయిస్తే, తమకు అదుర్దా లక్షల కాపెట్టున్నాయని అన్నారు. ఆందోళన విషయంలో ఉద్యోగుల పవిత్రత ఒక అపూర్వమైన సంఘటన అన్నారాయన. ప్రాంతీయ విద్వేషాలను విస్మరించి ఆంధ్ర తెలంగాణా ఉద్యోగులు తమ ఆత్మ గౌరవ సాధనకు ఒకటిగా నిలిచారని, పనిచ్చే అనివార్యమయితేతప్ప ప్రజలు పూర్తి సహకారం ఇవ్వాలని ఆయన అన్నారు.

జిల్లా జె.సి.ఎ. యు. అధ్యక్షుడు శ్రీ టి. రామస్వామి స్వాగతం పలికారు. శ్రీ భాస్కరరావు ప్రభృతులు ప్రసంగించారు. అంతకు ముందు ఉద్యోగులు వూరేగింపు జరిపారు. వూళ్ళో 30 సెక్షన్ విధించి రాజ్యాంగ స్ఫూర్తికి పోలీసు అనుమతితో ఉద్యోగులు ఈ కార్యక్రమం నిర్వహించారు. (కం)

సాధువుల అరెస్టు

(ఆంధ్రపత్రిక అవతరిస్తే)

విజయవాడ, జూలై 16: విజయవాడ స్థానికంగా చేసుకొని పిల్లలను అపహరించే ఒక ముఠా తనకార్యకలాపాలు కొనసాగిస్తున్నదని పంజాబ్ పోలీసులకు అందచేసిన వర్తమానాన్ని అనుసరించి సి.బి.సి.ఐ.డి. లు ఇక్కడకు వచ్చి దర్యాప్తు ప్రారంభించారు. ఈ వర్తమానం దర్బారులో ప్రశ్నించడం కోసం కొందరు సాధువులను అదుపులోకి తీసుకున్నట్లు కూడా తెలియవచ్చింది. లూధియానాలో పంజాబు పోలీసులు ఒకసాధువుని అరెస్టుచేసిన విషయం పాఠకులకు విదితమే.

ఆంధ్రసచిత్ర వారపత్రిక
29-7-83 సంచిక

నటి మాధవి

కథలు:
★ కుంటికాలు
★ దొంగలు
★ ఓ సీత కథ
★ విముక్తి

సీరియల్స్:
★ తిరుచరణాలు
★ మానస మురళి
★ జీవన్ మృతులు
★ మూగ ముత్యాలు (ప్రారంభం)
రచన: యలమంచిలి యూన్సిలక్ష్మి

వ్యాసాలు, శీర్షికలు:
న్యూఢిల్లీ లేఖ, వ్యక్తిగతం, ఇ 'వేమన' పద్యాలు, ధర్మపథం, కొత్త గొంతులు, సినిమా, డాక్టరు సలహాలు మొ॥

పై వారమే ప్రారంభం!
జీవనమురళి (సీరియల్)
రచన: శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి

ఎన్.టి.వి.ల నమ్మకు వ్యతిరేకంగా బుధవారంనాడు విజయవాడలో శాసనసభ్యుడు శ్రీ ఎ. జయప్రకాష్ నాయకత్వంలో తెలుగుదేశం వారు సైకిల్ ప్రదర్శన జరిపినప్పటి ఫోటో

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ క్షణికం కామన్వెల్త్ కృషి

న్యూఢిల్లీ, జూలై 15:

కామన్వెల్త్ దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఢిల్లీలో జరిగిన సమావేశ ముగింపులో ఒక అభిప్రాయం ఆర్థిక వ్యవస్థ అంతా సహకారం జరుపుతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం జరుగుతుందని కామన్వెల్త్ ప్రధానులు [illegible] 40 ముఖ్యాంశాలతో విడుదల చేసిన సంయుక్త ప్రకటన పేర్కొంటోంది. ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న తమ దేశాలకు కామన్వెల్త్ రాజకీయ సహకారం జరుగుతున్నదని కామన్వెల్త్ కార్యదర్శి జనరల్ ఎస్. ఎస్. రాన్ పేర్కొన్నారు. సమావేశంలో మాట్లాడుతూ ఈ [illegible] పోలిస్తే ప్రధానమంత్రులకు ఆర్థిక సమావేశం నిర్ణయాలు అవసరం కలిగించాయన్నారు.

తీరిక లేని ఆర్థికాంశాలపై విభిన్న రాజ్యాల మధ్య జరుగుతున్న సంప్రదింపులు భారత ఈ కామన్వెల్త్ సమావేశాన్ని శ్రీ రాంఫాల్ వివరించారు. అయన ఇక్కడి వారం రోజులుంటారు. సదస్సు 23 న సమావేశాలు ప్రారంభమవుతాయి, అందుకు తగు ఏర్పాట్లు చేయడంకోసం వచ్చారు.

బ్రిటిష్ ఫెడరల్ వ్యవస్థను సంస్కరించే ప్రతిపాదనపై ఏ దేశ ప్రతినిధులు చేసిన సలహాలు కామన్వెల్త్ సమావేశంలో గట్టిపై తుందని చెప్పారు. ట్రినిడాడ్‌లో కామన్వెల్త్ ఆర్థిక మంత్రులు సెప్టెంబరులో సమావేశ మవుతారు. అదేసమయంలో సమావేశం అమోదం పొందిన తమ నివేదిక ఇవ్వడం జరుగుతుంది. కామన్వెల్త్‌లో పాకిస్తాన్ పునః ప్రవేశ సమస్య గురించి ప్రస్తావించగా అది అధికారులు తర్కించాల్సిన విషయమని పైగా అజెండాలో ఈ ప్రసక్తి లేదని జవాబిచ్చారు.

శాంతి, నిరాయుధీకరణ దనిక-పేద రాజ్యాల మధ్య కర్షణ గురించి కూడా అయన ప్రస్తావించారు.

'కృషి భవన్' నుంచి కిందకు దూకి ఆత్మహత్య

న్యూఢిల్లీ, జూలై 15:

వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యాలయాలున్న "కృషి భవన్" నాల్గవ అంతస్తు నుంచి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలిలో అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీమతి అర్చనా బిశ్వాస్ గురువారం వాడు కిందికి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. శ్రీమతి ఒక వయసు 45. ఆమె కు 13 ఏళ్ళ క్రితం వ్యవసాయ పరిశోధన మండలిలోనే అసిస్టెంట్‌గా పని చేసేవారు. అయితే ఇక్కడి వారం రోజులుంటారు. సదస్సు 23 న సమావేశాలు ప్రారంభమవుతాయి, అందుకు తగు ఏర్పాట్లు చేయడంకోసం వచ్చారు.

బ్రిటిష్ ఫెడరల్ వ్యవస్థను సంస్కరించే ప్రతిపాదనపై ఏ దేశ ప్రతినిధులు చేసిన సలహాలు కామన్వెల్త్ సమావేశంలో గట్టిపై తుందని చెప్పారు. ట్రినిడాడ్‌లో కామన్వెల్త్ ఆర్థిక మంత్రులు సెప్టెంబరులో సమావేశ మవుతారు. అదేసమయంలో సమావేశం అమోదం పొందిన నివేదిక తమ ఇవ్వడం జరుగుతుంది.

కామన్వెల్త్‌లో పాకిస్తాన్ పునః ప్రవేశ సమస్య గురించి ప్రస్తావించగా అది అధికారులు తర్కించాల్సిన విషయమని పైగా అజెండాలో ఈ ప్రసక్తి లేదని జవాబిచ్చారు.

శాంతి, నిరాయుధీకరణ దనిక-పేద రాజ్యాల మధ్య కర్షణ గురించి కూడా అయన ప్రస్తావించారు.

మద్రాసు నగరంలో జూలై 10 న తేదీన డాక్టర్ బాలమురళీకృష్ణ జన్మదిన సందర్భంలో మద్రాసు తెలుగు సంగీత అకాడమీవారు ఆయనను సన్మానించారు. డాక్టర్ బాలమురళీకృష్ణతోపాటు కేంద్ర నౌకాయానశాఖ మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, అకాడమీ అధ్యక్షుడు శ్రీ పి. ఓబులరెడ్డి, అకాడమీ స్థాపకుడు శ్రీ టి. వి. కె శాస్త్రి, నేపథ్య గాయకులు శ్రీ పి. బి. శ్రీనివాస్, శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, శ్రీమతి ఎస్ జానకి, కవి ఆరుద్ర తదితరులు ఈ ఫొటోలో వున్నారు.

బాలమురళీకృష్ణకు గండపెండేరం

మద్రాసు తెలుగు సంగీత అకాడమి ఆధ్వర్యంలో ఈ నెల నదో తేదీన ఇక్కడ శంకరదాసు ఆడిటోరియంలో డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణకు అఖండ సన్మానం జరిగింది.

ఏడుర్వారి పౌరాన్యంతో జరిగిన ఈ సభలో బాలమురళిపై పూల వాన కురుస్తుండగా బంగరు వర్షంవంటి ప్రజలకు ఎనలేని ఆనందాన్ని చేకూర్చింది.

విద్వాన్ పసల స్వామి నాదస్వరంతో సభ ప్రారంభమైంది. శ్రీ వేదాంతం సుబ్రహ్మణ్యం పలికిన వాక్యాలు పలుకగా ప్రముఖ నేపథ్య గాయకుడు శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం స్వాగత వాక్యాలు పలికారు. దయానా పట్టర్స్ చైర్మన్ శ్రీ యస్. వి. సరవిసంహన్ సభకు అధ్యక్షత వహించారు. కేంద్రమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీమతి యస్. పి. శైలజ బాలమురళిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎండోమెంటు శాఖ ఉద్యోగి శ్రీ వానుదేవన్ రాసినపాట పాడారు.

ఆంధ్ర సంగీత కళా పరిషత్ అధ్యక్షులు శ్రీ కళాధరం బాలకృష్ణ ప్రసాద్ అర్చకులు శ్రీ యస్. వి. జోగారావు, ఇంకంటాక్స్ కమిషనర్ శ్రీ యన్. ఆర్. శివస్వామి ప్రముఖ కవి శ్రీ ఆరుద్ర, సినీ నిర్మాత శ్రీ యం, ఎస్. రెడ్డి పలువురు ప్రముఖులు ప్రసంగించారు. నేపథ్య గాయని శ్రీమతి ఎస్. జానకి గౌరవపట్టాను తదు అకాడమీ జరిపిన గొప్పసభలను, వాటిని పాడే రాడీనామావల్ల రాజ్యసభకు ఈ ఉప ఎన్నిక జరుగుతున్నది.

నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి శ్రీ సింగ్ ముఖ్యమంత్రి శ్రీ శ్రీపతి మిశ్రా, పలువురు రాష్ట్ర మంత్రులతో కలిసి వెళ్ళారు. ఆయన తరపున నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయబడ్డాయి.

గుంతకల్లులో ముఖ్యమంత్రికి మహజరు

గుంతకల్లు, జూలై 15

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు నేడు రాత్రి హైదరాబాదు వెడుతున్న సమయంలో ఇక్కడి రైలు స్టేషనులో తెలుగుదేశం స్థానిక నాయకులు, అభిమానులు పలువురు సుమారు 3 వేల మంది స్వాగతం చెప్పారు. పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు శ్రీ జి. మోహన్ వినతి పత్రం సమర్పించారు. గుంతకల్లును జిల్లాకా కేంద్రంగా చేయాలని అందులో కోరారు. (కం)

రాజ్యసభకు వి. పి. సింగ్ నిన్నిక

ఢిల్లీ, జూలై 15:

ఉత్తర ప్రదేశ్ విధాన సభ వియోజక నియోజకవర్గం రాజ్యసభకు జరిగే ఉప ఎన్నికకు ఇంధిరా కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ నేడు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

ప్రతిపక్షాలు ఇంతవరకు ఈ ఉప ఎన్నికలో పోటీచేయడానికి ఎటువంటి అభ్యర్థిని నిర్ణయించలేదు. గమనిక అయిన ఎన్నిక ఖాయమైనట్లే.

శ్రీ సింగ్ 1982 జూన్‌లో యు.పి. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు. గత జనవరిలో ఆయనకు కేంద్రమంత్రి వర్గంలోకి తీసుకున్నారు. అయినప్పటికీ ఆయన యు. పి. విధాన సభ సభ్యునిగా కొనసాగుతున్నారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ రాడీనామావల్ల రాజ్యసభకు ఈ ఉప ఎన్నిక జరుగుతున్నది.

నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి శ్రీ సింగ్ ముఖ్యమంత్రి శ్రీ శ్రీపతి మిశ్రా, పలువురు రాష్ట్ర మంత్రులతో కలిసి వెళ్ళారు. ఆయన తరపున నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయబడ్డాయి.

సమ్మె చేసేవారికి అత్యవసర వస్తువుల బంద్

కొయ్యలగూడెం, జూలై 15: జూలై 15, 16 మధ్య అర్ధరాత్రి నుండి సమ్మె ప్రారంభించే ఎస్. జి. పి. లకు అత్యవసర వస్తువుల విద్యుచ్ఛక్తి సప్లయి నిలిపివేసేటట్లు చూడాలని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు వి. డి. పి. వి. గో. జి. శాఖ అధ్యక్షులు శ్రీ కోడూరిరామచంద్రరావు, ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు శ్రీ వత్తి క్షేత్రయ్య, ఉంగుటూరు లెజిస్లేటర్ శ్రీ కె. శ్రీనివాసరావు, పోలవరం లెజిస్లేటర్ శ్రీ ఎం. అప్పన్నరావు, గోపాలపురం లెజిస్లేటర్ శ్రీ కె. వివేకానంద పిలుపునిచ్చారు. సమ్మె చేసేవారిని సంఘీకంగా బహిష్కరించాలని కూడా వారు చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో తగంపైగా ఉద్యోగుల జీతాలకే ఖర్చవుతూంటే వారు అల్లం లేకుండా కోర్కెలు కోరుతున్నారని వారు కొయ్యలగూడెంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ విమర్శించారు.

సమ్మెను జయప్రదంచేయడానికి ఇం. కాం. కోట్ల రూపాయలు వ్యయం చేస్తున్నదని వారు విమర్శించారు.

ఏలూరు లెజిస్లేటర్ శ్రీ నిడాడ. రంగారావు అధ్యక్షత వహించారు. లెజిస్లేటర్లు శ్రీయుతులు పి. సత్యనారాయణ పీలకోల్లు భాస్కరరావు (అశ్వారావుపేట) శ్రీమతి మద్దెమ్మ (పెనుగొండ) శ్రీమతి ఇ. వరలక్ష్మి లెజిస్లేటర్, ప్రముఖులు ఎస్. జి. వో. లను విమర్శించారు. శ్రీ

కేపిటేషన్ ఫీజు వసూళ్లకు కర్ణాటక చూపిన దొడ్డిదారి

బెంగళూరు, జూలై 15:

కేపిటేషన్ ఫీజుల వసూలుకు కర్ణాటక ప్రభుత్వం వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలకు దొడ్డిదారి చూపింది.

ఈ ఫీజుల వసూలును నిషేధించే ఆర్డినెన్సును గవర్నరు శ్రీ ఎ. ఎన్. వెంకట్రాజారీచేశారు. దాదాపరకు, లేక పూర్తిగా ఈ కాపిటేషన్ ఫీజులపై ఆధారపడి నడిచే ప్రయివేటు వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు అయిదేండ్లపాటు ఈ ఫీజులు, లేక రొక్కడూపంలో డిపాజిట్లు తీసుకోడానికి అందులో వీటి కల్పించారు.

ఈ కళాశాలల్లో 50 శాతం సీట్లు కర్ణాటక విద్యార్థులకే కేటాయించాలి ఉంటుంది. ఇదివరకు ప్రారంభించే ఇలాంటి విద్యాసంస్థలకు కూడా ఇది వర్తిస్తుంది.

టర్కీ దౌత్యవేత్త కాల్చివేత

బ్రస్సెల్స్, జూలై 15:

టర్కీకి చెందిన దౌత్య హ్యతహర్త శ్రీ కార్సుస్ అస్సాయిఅని గురువారం ఉదయం గుర్తు తెలియని ఒక పాయుధ వ్యక్తి అయన ఇంటి సమీపంలో కాల్చి చంపాడు. స్వంత అర్మేనియా రాజ్యం కోసం పోరాటం సాగిస్తున్న రహస్య సంస్థ "అసలా" తరపున ఒక వ్యక్తి స్థానిక వార్తాసంస్థకు ఫోన్ చేసి ఈ హత్యకు బాధ్యతతమదేనని చెప్పుకున్నారు.

చిత్తూరుజిల్లాలో కమాండ్ ఏరియా అభివృద్ధి పథకం

చిత్తూరు, జూలై 15: చిత్తూరు జిల్లాలో రెండుకోట్ల రూపాయల వ్యయంతో కమాండు ఏరియా అభివృద్ధి పథకం ఇండియన్ బ్యాంకు పాలగు ప్రాంతాలలో అమలు పరుస్తారు. గంగాధర నెల్లూరులో కమాండ్ ఏరియా అభివృద్ధి పథకానికి ప్రారంభోత్సవం చేశారు శ్రీ టి. చటర్జీ. ఈ విషయం చెప్పారు. వివిధపథకాలకు గ్రామాలలో రెండు కోట్ల రూపాయల మేరకు ఋణాలను అర్హులగు ప్రాంతాల వారు ఉపయోగిస్తారు. ఈ పథకాలలో రాజకీయాలు జోప్రించవద్దని అయన విజ్ఞప్తి చేశారు. బ్యాంకుల నుండి తీసుకున్న ఋణాలను సకాలంలో చెల్లించవలసిందిగా కూడా కోరారు.

ఇళ్ళ స్థలాల కోసం భూమిసేకరణకు రూ. 1.32లక్షలు ఖర్చుపెట్టామని, 2895 ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చామని చెప్పారు.

సమితి అధ్యక్షుడు శ్రీ జ్ఞానేంద్రరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమితికి 27 జిల్లా పరిషత్ సభ్యులు ఉన్నారు. ఈ సమితి పరిధిలో 184 గ్రామాలు ఉన్నాయి. ఈ సమితి పరిధిలో 8.78 లక్షల మేరకు జిల్లా పరిషత్తు పంపిణీచేస్తోంది.

శ్రీ అనంత నారాయణ, శ్రీ పంచాక్షర మోహన రెడ్డి కూడా మాట్లాడారు.

గంగాధర నెల్లూరు ఇండియన్ బ్యాంకు ఏరియా మేనేజరు శ్రీ ఎస్. కె. రామారావు వందనసమర్పణ చేశారు. (కం)



UPSC Advt No. 29

Applications on prescribed form are invited by 16th August, 1983 (29th August, 1983 for applicants from abroad and for those in the Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North-Eastern region, Ladakh division of J & K State, Sikkim, Lahaul & Spiti Districts of Himachal Pradesh). Pay scale & upper age limits immediately follow the name of the post.

AGRICULTURE MINISTRY

1. One Sr Instructor, Tractor Trg Centre, Hissar. Rs. 650-1200. 35 yrs. EQ : (i) Deg in Agril or Mech Engg or eqv. (ii) About 2 yrs exp of Teaching in an Engg Instt & or exp in handling Tractors & Agril Machinery.

2. Two Res Officrs (Other than Engg & Statistical) Under the Scheme "Forest Soil-Cum-Vegetation Survey", FRI & C, Dehradun. (1 post resvd for ST falling unresvd). Rs. 650-1200. 30 yrs. EQ : (i) 2nd Cl M.Sc. Deg in Geology with specialisation in Slil Mineralogy/Petrology. (ii) About 3 yrs res exp in a Petrological/Mineralogical Lab.

3. Two Sr Soil Surveyors, All India Soil & Land Use Survey. (Resvd for SC). Rs. 550-900. 35 yrs. EQ : M.Sc. Deg in Soil Sc, Agril Chemistry or Agri with specialisation in Soil Sc or eqv.

MINISTRY OF COMMERCE

4. One Sr Lecturer in Textile Chemistry, O/o Dev Commissioner for Handlooms. Rs. 700-1300. 35 yrs. EQ : (i) Deg in Textile Chemistry or Chemical Tech or eqv. (ii) 3 yrs pract exp in a textile processing factory as a Dyer, Bleacher or Finisher in a reputed dye house/dye lab/Handloom Estt.

5. Four Export Promotion Officrs, O/o Dev Commissioner (Handicrafts). (1 post resvd for SC). Rs. 550-900. 30 yrs. EQ : (i) Master's Deg in Economics/Commerce (with Statistics) or eqv. (ii) 2 yrs exp in the field of exports/foreign trade or Marketing in a Govt./Semi-Govt. Orgn/Public Enterprise or Business concern of repute.

DEFENCE MINISTRY

6. One Sr Scientific Officr Grade I (Chemistry), O/o Def Production. Rs. 1100-1600. 35 yrs. EQ : (i) 2nd Cl Master's Deg in Chemistry or eqv. (ii) 4 yrs pract exp in production/dev/quality assurance in the relevant field.

7. One Asstt Dir of Music AEC Trg College & Centre, Pachmarhi (M.P). Rs. 840-1200. 45 yrs. EQ : (i) Matric or eqv. (ii) Dip in Military Music from the Military Music Wing of AEC Trg College & Centre. (iii) 5 yrs exp in trg & conducting military bands.

8. Three Barrack & Stores Officrs in the Military Engg Service, Army Hqrs. Rs. 650-1200. 35 yrs. EQ : (i) Deg or eqv. (ii) 3 yrs exp in respons capacity in estate work incl holding charge of stores, pref construction/engg stores in a Govt. Deptt. or a public body or a well established private concern.

9. Three Masters in Commerce in Military Schools. Rs. 650-960. 35 yrs. EQ : (i) 2nd Cl Master's Deg in Commerce or eqv. (ii) A Dep/Dip in teaching and education. (iii) 3 yrs teaching exp. Special Entitlements : (i) LTC, Medical reimbursement. (ii) Fee concession to staff in Military Schools admissible under the Rules. (iii) Following concessions admissible of Military School, Chail only : (a) Compensatory allowance Rs. 20 P.M. (b) Winter allowance for 5 months from Nov. to March Rs. 25 P.M. (iii) Rent free accommodation & free food with boys in their messes during the period when school is in session at Military Schools Chail & Dholpur.

10. One Master in Geography, Military Schools, M.T. D'te. Rs. 650-960. 35 yrs. EQ : (i) 2nd Cl Master's Deg in Geography or eqv. (ii) Deg/Dip in teaching & education. (iii) 3 yrs teaching exp. Other Entitlements : Same as in item 9 above.

11. One Res Asstt (Non-Scientific), Jt Intelligence Orgn. Rs. 550-900. 30 yrs. Relaxable for Govt. servants upto 5 yrs. EQ : (i) Master's Deg in Economics/History/Political Sc/International Relations/Defence studies or eqv. (ii) Exp of res work & writing on any subject mentioned in (i) above as evidenced by published work.

EDUCATION & CULTURE MINISTRY

12. One Dy Educational Adviser (General). Rs. 1500-2000. 45 yrs. EQ : (i) 2nd Cl Master's Deg or eqv. (ii) About 10 yrs exp of teaching & educational admin.

13. Thirteen Res Asstts (Hindi), Central Hindi D'te. (4 & 3 posts resvd for SC & ST respectively). Rs. 550-900. 30 yrs. EQ : (i) Master's Deg in Hindi or Master's Deg in Sanskrit with Hindi as elective subject at Deg stage or eqv with sound knowledge of English. (ii) Exp of translation work from English to Hindi & vice versa. OR Exp of terminological, lexicographical & literary journalistic work involving use of Hindi.

FOOD & CIVIL SUPPLIES MINISTRY

14. One Asstt Prof of Sugar Tech/Sr Tec Officr (Sugar Tech)/Sr Res Officr (Gur & Khandsari), NSI, Kanpur. Rs. 1100-1600. 45 yrs. EQ : (i) M.Sc. Deg in Chemistry or Chemical Tech or Bachelor's Deg in Chemical Engg or eqv or Associateship Dip in Sugar Tech awarded by National Sugar Instt, Kanpur. (ii) 5 yrs res or pract exp of sugar tech in a respons capacity in a sugar factory of repute or a Tech Instt.

HEALTH & F. W. MINISTRY

15. Two Dy Dirs (Rehab), Safdarjang Hospital, New Delhi & All India Instt of Physical Medicine & Rehab, Bombay. Rs. 1800-2250+NPA @ Rs. 600 P.M. 50 yrs. Relaxable for Govt. servants upto 5 yrs. EQ : (i) A recog Medical qual. (ii) Post-grad Deg/Dip in the concerned speciality, with Dip in Physical Medicine & Rehab or eqv. (iii) 12 yrs standing in the Profession. (iv) Extensive pract & admin exp.

16. One Surgical Specialist, A & N Islands. Rs. 1100-1600+NPA. 45 yrs. Relaxable for Govt. servants upto 5 yrs. EQ : (i) A recog Medical qual. (ii) Post-grad Deg/Dip in General Surgery. (iii) 3/5 yrs work in a respons position connected with the speciality in the case of Post-grad Deg/Dip holders respectively. Other Concessions : (a) @ Rs. 20% of pay subject to the maximum of Rs. 300 P.M. if posted in S. Andaman incl Port Blair. (b) @ 25% of pay subject to a maximum of Rs. 350 P.M. if posted in the Middle/S. Andaman. (c) @ 35% of pay subject to a maximum of Rs. 400 P.M. in Nicobar & Little Andaman. (d) Compensatory allowance @ 12.5% of pay subject to a maximum of Rs. 150 P.M. (e) Rent free accommodation in accordance with orders in force from time to time. (f) Free sea-passage for self to join the 1st apptt & self & family once in a yr while proceeding on & returning from leave in accordance with the orders in force from time to time. (g) LTC from the ports of Madras/Calcutta to Home Town & back (on mainland) in accordance with the orders in force from time to time. (h) Children education allowance as admissible to the Central Govt. servants.

17. One Surgeon, Central Hospital, Kariganur, Iron Ore Mines Labour Welfare Orgn. Rs. 1100-1600+NPA. 45 yrs. Relaxable for Govt. servants upto 5 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post-grad Deg/Dip in General Surgery. (iii) 3/5 yrs work connected with the speciality in case of Post-grad Deg/Dip holders respectively.

18. One Asstt Prof of Neurology, G.B. Pant Hospital, New Delhi. NOTE : Candidates who applied in response to Commission's earlier Advt. No. 20, Item No. 9, published on 14.5.83 need not apply again. Pay, NPA & Age : Same as in item 17 above. EQ : (i) A recog Medical qual. (ii) Post-grad Deg in Neurology. (iii) 3 yrs teaching exp as Lecturer/Registrar/Tutor/Demonstrator/Sr. Resident in the concerned speciality after the requisite Post-grad Deg quals.

19. One Medical Specialist, Lakshadweep. Pay, NPA & Age : Same as in item 17 above. EQ : (i) A recog Medical qual. (ii) Post-grad Deg/Dip in General Medicine. (iii) 3/5 yrs work in a respons position connected with the speciality in case of Post-grad Deg/Dip holders respectively. Other Allowances : (a) Island spl allowance @ 35% of the basic pay subject to a maximum of Rs. 450 P.M. for the period of duty in the Islands. (b) Compensatory allowance @ 10% of pay subject to a maximum of Rs. 150 P.M. (c) Rent free unfurnished accommodation or HRA in lieu of the rate fixed by the Govt. of India from time to time. (d) FTC for self and family once in a yr while proceeding on and returning from leave subject to the orders issued from time to time. (e) LTC once in 2 yrs to Home Town & back for the portion of the journey on the mainland as admissible under Central Govt. Rules subject to the orders issued from time to time. (f) Free education at pre-deg level. At present there is only one Jr College in this U.T. which is located in Kavaratti the Hqrs Islands.

20. One Obst & Gynae, Lakshadweep. (Resvd for SC falling unresvd). Pay, NPA & Age : Same as in item 17 above. EQ : (i) A recog Medical qual. (ii) Post-grad Deg/Dip in Obst & Gynae. (iii) 3/5 yrs work in a respons position connected with the speciality in the case of Post-grad Deg/Dip holders respectively. Other Concessions : Same as in item 19 above.

21. One Asstt Prof of Ophthalmology, Lok Nayak J.P. Narain Hospital, New Delhi. (Resvd for SC). Rs. 1100-1600+NPA. 50 yrs. Relaxable for Govt. servants upto 5 yrs. EQ : (i) A recog Medical qual. (ii) Post-grad Deg in Ophthalmology. (iii) 3 yrs teaching exp in the concerned speciality as Lecturer/Registrar/Tutor/Demonstrator/Sr Resident after the requisite Post-grad Deg qual.

22. One Asstt Dir (Medical), NICD, Delhi. (Resvd for SC). Pay, NPA & Age : Same as in item 21 above. EQ : (i) A recog Medical qual. (ii) Post-grad Deg/Dip in Public Health Admn. (iii) 3/5 yrs work in a respons position connected with the speciality in the case of Post-grad Deg/Dip holders respectively.

INFORMATION & BROADCASTING MINISTRY

23. Two Asstt Production Managers (Outdoor Publicity), DAVP. Rs. 650-1200. 35 yrs. EQ : (i) Deg or eqv. (ii) About 3 yrs exp of outdoor publicity in an advertising agency or a commercial firm of repute conducting national publicity campaigns or a Govt. publicity orgn incl exp of designing & production of outdoor publicity material like enamel boards, bus plates etc. (iii) Familiarity with different media like hoardings, advertising films, slides, neon-signs, display signs in transport vehicles etc.

STEEL & MINES MINISTRY

24. One Dy Mineral Economist (Intelligence), IBM. (Resvd for SC). Rs. 1100-1600. 45 yrs. EQ : A. (i) Master's Deg in Geology or Applied Geology or eqv. (ii) 6 years exp incl 3 yrs in a supervisory capacity in resource appraisal, market survey & investigation of economic aspects of mineral resources & production & utilisation of minerals. OR B. (i) Deg in Mining Engg or eqv. (ii) 5 yrs exp in resource appraisal, market survey & investigation of economic aspects of mineral resources & production & utilisation of minerals.

CENTRAL WATER COMMISSION

25. One Sr Professional Asstt (Publication). Rs. 550-900. 30 yrs. EQ : (i) 2nd Cl Deg or eqv. (ii) About 3 yrs pract exp in a printing press (incl Offset printing techniques) & proof reading.

DEPTT OF CULTURE

26. One Asstt Editor (Kannada), Central Reference Library, Calcutta. (Resvd for SC falling unresvd). Rs. 650-1200. 35 yrs. EQ : (i) Deg of a recog University. (ii) Deg or Dip in Librarianship. (iii) About 3 yrs pract exp in a respons capacity in a Library of standing. (iv) Proficiency in Kannada language.

GOVT. OF GOA, DAMAN & DIU GOA MEDICAL COLLEGE, PANAJI

27. One Prof of Preventive & Social Medicine. (Resvd for SC). Rs. 1800-2250+NPA of Rs. 600 P.M. 55 yrs. EQ : (i) A recog Medical qual. (ii) Post-grad Deg qual in the speciality concerned or eqv. (iii) 12 yrs standing in the profession out of which 6 yrs exp in the concerned speciality as Assoc. Prof./Asstt Prof. in a Medical College/Teaching Instn after the requisite Post-grad Deg qual. (iv) Extensive pract & admin exp.

28. One Asstt Prof of E.N.T. Rs. 1100-1600+NPA of Rs. 600 P.M. 45 yrs. EQ : (i) A recog Medical qual. (ii) Post-grad Deg quals in E.N.T. or eqv. (iii) 3 yrs teaching exp in the concerned speciality as a Lecturer or in an eqv teaching post in a Medical College/Teaching Instn after the requisite Post-grad Deg qual.

29. One Antigen Chemist (Allergy Unit). Rs. 650-1200. 30 yrs. Relaxable for Govt. servants upto 5 yrs. EQ : (i) Master's Deg in Organic Chemistry or eqv. (ii) 3 yrs exp as Antigen Chemist in an Allergy Unit.

E.S.I. CORPORATION, NEW DELHI

30. One Asstt Actuary. Rs. 1200-1600. 40 yrs. Relaxable for Govt. servants and employees of ESI Corporation. EQ : (i) An Associate of the Instt of Actuaries, London or the Faculty of Actuaries, Scotland. (ii) Exp of Actuarial work in a Govt. or Quasi-Govt. Deptt of Insurance Company.

Three Dy Superintending Archaeological Chemists, Archaeological Survey of India, New Delhi. (1 post unresvd and 1 post resvd for SC). Ref UPSC Advt No. 19, Item No. 7 published on 26.3.1983. It is notified for general information of the prospective candidates that Recttt. to the post reserved for SC candidates has been cancelled. The SC candidates who do not wish to be considered against unreserved posts may seek for their refund of fee. Other conditions remain unchanged.

• For application forms, write to Secretary, UPSC, New Delhi-110011 with unstamped self-addressed envelope (23×10 cms) indicating name of posts, Advt. & item No. or obtain it from UPSC counter on working days/University Employment Bureaux/State Public Service Commissions/Union Territories Admn at Port Blair, Aizawl, Pondicherry, Panaji, Itanagar & Asstt Employment Officer, Kavaratti/All India Radio Stations, Simla, Leh, Port Blair, Kohima, Imphal, Agartala, Aizawl, Pasighat, Tezu, Tawang, Silchar, Jeypore, Panaji, Gauhati & Calicut. CANDIDATES FROM ABROAD MAY APPLY ON PLAIN PAPER, IF FORMS ARE NOT AVAILABLE WITH THE EMBASSY/MISSION FOR THE POSTS OTHER THAN EXAMINATION.

• Candidates belonging to SC/ST may also ask for Caste Certificate forms along with application forms.

• Age relaxable at Commission's discretion.

• Age relaxable on 15.8.1983. Relaxable for displaced persons, SC/ST & Govt. servants, unless stated otherwise.

• Fee in crossed Indian Postal Orders for Rs. 8 (Rs. 2 for SC & ST) to accompany the application. Candidates abroad and enclose the fee receipt issued by the Indian Embassy/Mission.

For details see Employment News/Rozgar Samachar issue dated 16.7.1983 published by the Publications Division, Ministry of I & B, Government of India, East Block IV, Level 7, RK Puram, New Delhi-110066.

davp 560 (17)/83





ప్రతి బుధవారం మరియు శనివారం వెలువడే 'హైదరాబాద్ బజారు'లో మీ ప్రకటనలు ఇవ్వండి. రేటు తక్కువ - పలితం ఎక్కువ.

శీఘ్ర అభివృద్ధికి మనుజ సంపదను చక్కగా వాడాలి

హైదరాబాద్, జూలై 15: దేశంలోని మనుజ సంపదను అని రంగాలలో త్వరిత గతిని అభివృద్ధిని సాధించేందుకు ఉపయోగించాలనేకాంక్షనుఅవసరమనుకోవడం అత్యంత అవశ్యకమని కేంద్ర మంత్రివర్గ సైజ్ఞానిక సంబంధ సభ్యులు ప్రొ. సి. ఎన్.ఆర్.రావు పర్కొంటారు.

యువకులు స్వేచ్ఛగా పరిశోధనలు, పని ముట్లు ఉపయోగిస్తూ స్వేచ్ఛగా పని చేసే 2. 3 సైజ్ఞానిక కేంద్రాలను ఆరంభించాలనే అభిప్రాయంతోనే సూచన చేశారు.

తీవ్రమైన సమస్యలుండి అపరిష్కృతంగా కనిపిస్తూంటే అలాంటి పరిష్కారాలను ప్రొ. రావు అన్నారు. శ్రీ రావు బెంగుళూరులోని భారత సైజ్ఞానిక సంస్థలో సాలిడ్‌స్టేట్ అండ్ స్ట్రక్చరల్ కెమిస్ట్రీలో అధ్యక్షులుగా ఉన్నారు.

విజ్ఞాన బోధలో ప్రధానమైన లోపమేమ ఉంటే ప్రతిభావంతులైన సైజ్ఞానికులు కూడా అన్నట్లు పాఠశాలల్లోనే విద్యార్థులకు విజ్ఞానశాస్త్రం నేర్పు బడడం అంటారాయన.

విజ్ఞాన శాస్త్రాన్ని పాఠ్యాంశంలో అంతర్భాగం కాకపోవడం వలన ఇదేమీ ఇబ్బందులు కలుగుతున్నట్లు కనిపించదు. అనంతకోటి విషయాలతో భారంపెరగడం కాకుండా అవసరమైన మనుషుల సూత్రాలను వక్కాణించడం వరకు అవసరమని ఆయన వివరించారు.

విజ్ఞాన శాస్త్రాన్ని భవుతిక శాస్త్రం, రసాయనశాస్త్రం, జంతుశాస్త్రం తదితర శాస్త్రాంశాలుగా విడగొట్టి పద్ధతిని వదిలి వేయడంలేదు సరం. చిరుత్ప్రాయంలో పిల్లలకు ఆసక్తిగల్గిన ఏదో ఒక విషయాన్ని దిట్టంగా చెప్పాలి అంటారాయన.

కేరళ శాస్త్రీయ పరిషత్ చేపట్టిన ప్రయోగాన్ని ప్రొ. రావు ప్రశంసించారు. ఇది ఒక స్వచ్ఛంద సంస్థ విజ్ఞానశాస్త్రంపట్ల ప్రజలలో జాగృతి కల్గించేందుకు శాస్త్రాన్ని ప్రజల మధ్యకు తీసుకు వెళ్ళింది. సైజ్ఞానికులు కూడా సంస్థ ప్రజలకోసమేనని చెప్పారు.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు · 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారి నామ సం. ఆషాఢ శు. సప్తమి శనివారం

1983 సం. జూలై 16 శనివారం. శు. సప్తమి: రా. 8.55, హస్త: సా. 7.54, శేషవర్జ్యం: 6.27 నరకు, రా. 3.49 మొదలు 5.24 వరకు.

1983వ సం. జూలై 17 ఆదివారం. శు. అష్టమి: సా. 7.57, చిత్ర: సా. 7.39, వర్జ్యం: రా. 1.21 మొదలు 2.59 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
కొరులకు నవి పేయకునికి వరాయణము పరమ ధర్మపథములెల్లన్.
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారి నామ సం. ఆషాఢ శు. సప్తమి శనివారం

చమురు ఉత్పత్తి

1983-84లో చమురు లేదా పెట్రోలు దిగుమతుల మీద రు. 1100 కోట్లదాకా ఆదా చెయ్యటానికి వీలు ఉంటుందని ప్రభుత్వం వారు ప్రకటిస్తున్నారు. ఒక చెంప చమురు దిగుమతులు తగ్గుతుంటే కాకుండా మరొక చెంప చమురు వెలలు సయితం తగ్గటం చేతనే ఈ ఆదా వీలవుతోంది. ఈ ఏడాది భారతదేశంలో క్రూడ్ ఉత్పత్తి తేలికగా 260 లక్షల టన్నులు ఉండగలదని అంచనాలు వెయ్యబడ్డాయి. పోయిన సంవత్సరం ఉత్పత్తి సుమారు 210 లక్షల టన్నులు ఉంది. 1980-81లో క్రూడ్ ఉత్పత్తి 105 లక్షల టన్నులు మాత్రమే. ఉత్పత్తితోబాటు వాడకం కూడా పెరుగుతోంది కాని ఎదురు చూసినంతగా లేదు. 1982-83లో 350 లక్షల టన్నుల చమురు పదార్థాలు వాడబడితే 1983-84లో వాడకం 380 లక్షల టన్నులు ఉండవచ్చునని అంచనాలు వెయ్యబడినాయి. ఆరవ పంచవర్ష ప్రణాళిక అంతం అయ్యేసరికి దేశంలో 410 లక్షల టన్నుల చమురు పదార్థాలు కర్చుకావచ్చునని నిపుణులు లెక్క వేశారు. 460 లక్షల టన్నులు వినియోగించబడాలని ప్రణాళికా సంఘం వారు అన్నారు. ఈ లక్ష్యం నెరవేరేట్లు లేదు. 1990 నాటికి దేశంలో ఉత్పత్తి 600 లక్షల టన్నులు ఉంటే అప్పటికి భారతదేశం చమురు ఎగుమతులు కూడా మొదలు పెట్టగలదని ప్రణాళికా సంఘం వారు ఆశిస్తున్నారు. చమురు, సహజ వాయువు సంస్థ (అయిల్ ఎండ్ నాచురల్ గాస్ కమిషన్) వారు 1989-90 నాటికి తమకి రు. 6400 కోట్లు కేటాయించాలని కోరారు. ఈ మొత్తం అసాధ్యమయినది కాదని ఆర్థిక నిపుణులు అనుకుంటున్నారు. కు. స. సం[ఓ.ఎన్.జి.సి.] వారు ఈ సంవత్సరం సముద్ర తీరానికి అవతలగా 12 బల్లలు లేదా ప్లాట్‌ఫార్‌మలు వేస్తారుట. పయి ఏడాది ఆదనంగా 23 వెలుస్తాయిట. ఈ బల్లలమీద నుంచే చమురు కోసం దొలుస్తారన్నమాట. భూగర్భాన్ని దొలిచే 'డ్రిల్లింగ్' సామగ్రి ఎంత ఆధునికమయినదయితే అంతమంచిది. ఈ విషయమయి పిడివాదం పనికిరాదు. ఎక్కడ మంచి పరికరాలు దొరికితే అక్కడ వాటిని కొనాలి.

ఆయుధాల మీద వ్యయం

1982లో ప్రపంచం మొత్తంమీద ఆయుధాలమీద అయిన కర్చు 70,000 నుంచి 75,000 కోట్ల డాలరుల దాకా ఉంటుందని అంచనాలు వేస్తున్నారు నిపుణులు. ఒక డాలరు సుమారు 10 రూపాయలనుకుంటే ఈ మొత్తం పరిమాణాలు ఎటువంటివో ఊహించవచ్చు! 1978 నుంచి 1982 దాకా భూగోళం మీద ఆయుధాల మీద అయిన కర్చు 80 శాతం అభివృద్ధి చెందిందిట. అంటే పయిన చెప్పిన 75,000 కోట్ల డాలరులు త్వరలోనే మరింత పెద్ద మొత్తానికి పెరుగుతాయని ఎదురు చూడవచ్చునన్నమాట. 1982లో అమెరికాసంయుక్తరాష్ట్రాల వారు 17 అణుశక్తి పాటవ పరీక్షలు చేశారుట. సోవియెట్‌యూనియన్ 31 పరీక్షలు చేశారుట. ఇక బ్రిటన్, ఫ్రాన్సు దేశాలలో సోవియెట్‌యూనియన్ మీదికి ఎక్కుపెట్టి ఉంచిన చోదితాస్త్రాల సంఖ్య ప్రస్తుతం 380 ఉంటే 15 సంవత్సరాలలో ఇవి 2,000 దాటుగలవుట. 1981-82లో భారతదేశం యొక్క కేంద్ర బడ్జెట్ వ్యయం మొత్తం రు. 21,500 కోట్లకి కొంచెంతక్కువఉంది. ఆరవ పంచవర్ష ప్రణాళికమీద రు. 1,58,710 కోట్ల పెట్టుబడి జరుగుతుందని అంచనాలు వేశారు. ఆయుధాల వ్యాపారం ఎంత పెద్దదో ఈ అంకెలని బట్టి తెలుసుకోవచ్చు.

పి.సి.సి.(ఐ)వ్యవహారాలు ప్రధానిపట్టించుకోవాలి: ద్రోణంరాజు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, జూలై 15: దురదృష్టవశాత్తూ తెలుగు రాష్ట్ర ఇందిరాకాంగ్రెసు క్రమశిక్షణా రాహిత్యానికి పేరు వహించింది. దీనివలన కాంగ్రెసుకార్యకర్తలలో పార్టీపట్ల విశ్వాసం సన్నగిల్లుతోంది. ఎన్నికలలో కాంగ్రెసు, అభ్యర్థుల పరాజయానికి కారకులయిన కాంగ్రెసు వ్యక్తులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి బదులు, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు పదవులు, మంత్రి పదవులూ వారికి ఇచ్చి అధిష్ఠానవర్గం వారిని సత్కరించడం జరిగింది. ఇవే పరిస్థితులు ఇంకాకొనసాగితే పార్టీలో విదేయులయిన వున్న వారంతా పార్టీని విడిచి పెట్టి పోయే ప్రమాదం వుంది" అని విశాఖజిల్లాపరిషత్ చైర్మన్, జిల్లాకాంగ్రెసు నాయకుడూ అయిన శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామికి ఒక లేఖ వ్రాస్తూ విజ్ఞప్తి చేశారు. "పైన సూచించిన పరిస్థితులే రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ పతనానికి కారణం అని చేటికలయినా అధిష్ఠానవర్గం తెలుసుకోవడం అవసరం" అని కూడా శ్రీ ద్రోణంరాజు తన లేఖలో సూచించారు.

కొత్త బాణీలో లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్

వచ్చే సంవత్సరం చివరిలో లాస్ ఏంజెలెస్ (కాలిఫోర్నియా) నగరంలో జరుగనున్న 23 వ ఒలింపిక్ క్రీడలు ఒలింపిక్ చరిత్రలోనే బ్రహ్మాండమైనవిగా పరిగణించబడవచ్చు. ఆటలపోటీలలో సైతం ఎన్నో కొత్త అంశాలు చోటు చేసుకోనున్నాయి.

1984 వ సంవత్సరం జూలై 28 నుంచి ఆగస్టు 12 వరకు లాస్ ఏంజెలెస్‌లో ఒలింపిక్ క్రీడలు జరుగుతాయి. ఈ ఆటలలో ఇంతవరకు కనీ వినీ ఎరుగనంత మంది క్రీడాకారులు పాల్గొనగలరు కొంటున్నారు. ఈ సారి పాల్గొనేదేశాల సంఖ్య కూడా రికార్డు స్థాయిలోనే ఉండవచ్చు.

"ఈ పోటీలలో దాదాపు 1200 మంది క్రీడాకారులు పాల్గొనగలరు కొంటున్నారు. ఇంకా వివిధ దేశాల మంచి టీములు వెంట వచ్చే అధికారులు 4000 మంది దాకా ఉండవచ్చు. మరియూ 145 దేశాల క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొంటారు అని శ్రీ క్రిస్టిన్ చెప్పారు.

ఇంతకు పూర్వం 1932లో లాస్ ఏంజెలెస్‌లో ఒలింపిక్ క్రీడలు జరిగాయి. అప్పటికంటె, పూర్వమాలాలు మరొకసారి ఒలింపియాడ్ నిర్వహణకు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు. 1979 లో లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్ అర్గనైజింగ్ కమిటీ ఏర్పాటయినది. ఈ కమిటీలోని 61 మంది డైరెక్టర్లలో పారిశ్రామిక వేత్త జస్టిన్ డార్డ్, కమెడియన్ బాబ్‌హోప్, ఒలింపిక్ డెకెత్లాన్ స్వర్ణ పతక విజేత రేఫర్ జాన్సన్, అమెరికా మాజీ కోశాంగశాఖ మంత్రి ప్రస్తుతం అమెరికా ఒలింపిక్ కమిటీ ప్రెసిడెంటు అగు విలియమ్ సైమన్ [illegible] ప్రముఖులు ఉన్నారు.

లాస్ ఏంజెలెస్‌లో ఒలింపిక్‌క్రీడల నిర్వహణకు 48 కోట్ల 70 లక్షల డాలర్లు ఖర్చు కాగలదని ఒలింపిక్స్ అర్గనైజింగ్ కమిటీ అంచనా వేసింది. ఈ మొత్తంలో 28 కోట్ల 22 లక్షల డాలర్లు టి.వి. బ్రాడ్‌కాస్ట్ హక్కులు అమ్మకం ద్వారా గడించ వచ్చునని కొంటున్నారు. ఒలింపిక్ చిహ్నాన్ని, వాణిజ్య ప్రకటనల పై వాడుకొనటానికి అనుమతి ఇచ్చినందుకు మరొక 21కోట్ల 58 లక్షల డాలర్లు లభించ గలదని కూడా ఈ కమిటి అధికారులు అంచనా వేస్తున్నారు. ఇలా లభించే మొత్తం రాబడి 49 కోట్ల 80 లక్షల డాలర్లతో, 48 కోట్ల 70 లక్షల డాలర్ల ఖర్చులు పోగా ఒక కోటి 10 లక్షల డాలర్లు లాభం వస్తుంది. ఈ లాభాన్ని అమెరికా ఒలింపిక్ కమిటికి భవిష్యత్తులో ఒలింపిక్ క్రీడాకారులకు శిక్షణ గరిపే అవుతాహక బృందాలకు ఇస్తారు.

భద్రతా సిబ్బంది విషయాలలో సైతం నగర, రాష్ట్ర, ఫెడరల్ విధాల పై వేము ఆధార పడటాము లని శ్రీ క్రిస్టిన్ అన్నారు. గతంలో ఒలింపిక్ ఆటలకు ప్రభుత్వేతర సంస్థలు పది శాతం మాత్రమే ఖర్చుచేశాయి.

లాస్ ఏంజెలెస్‌లో ఖర్చు తగ్గించే మరొక అంశం, కొత్త నిర్మాణాలు తలపెట్టక పోటలం, ఈ నగరం ఒక క్రీడా కేంద్రం. భారీయెత్తున జరిగే ఆటల పోటీలకు ఈ నగరంలో ఎన్నో సదుపాయాలున్నాయి.

ఇప్పుడున్న సదుపాయాలకు ఒలింపిక్ ఆటల కోసం యింకా మెరుగు పరుస్తున్న వాటిలో ఏడు స్థానిక యూనివర్సిటీలు, డాడ్జర్ స్టేడియం (ఇది బేస్‌బాల్ ఫీల్డు, దీనిలో ఒలింపిక్ క్రీడాకారులు బేస్‌బాల్ ఆడతారు.) రోజెబవుల్ (అదొక రకమ్ తరహా ఫుట్‌బాల్ ఆట ఆడే క్షేత్రం. దీనిలో ఒలింపిక్ సాకర్ ఆటల పోటీలు జరుగుతాయి.) శాంటాఅనీటా రేస్‌ట్రాక్ (ఇందులో ఈక్వెస్ట్రియన్— అశ్విక క్రీడలు— జరుగుతాయి. ఉన్నాయి. లాస్‌ఏంజెలెస్ నగరంలోనూ, దాని పరిసరాల లోను మొత్తం 20 చోట్ల ఒలింపిక్ ఆటల పోటీలు జరుగుతాయి.

లాస్ ఏంజెలెస్ మెమోరియల్ కలోసియమ్‌లో తిరిగి ట్రాక్ అండ్‌ఫీల్డ్ ఇవెంట్స్ జరుగుతాయి. 1932 ఒలింపియాడ్ జరిగింది. ఇక్కడనే. ఒలింపిక్ క్రీడం చరిత్రలో రెండు సార్లు ప్రారంభం, ముగింపు ఉత్సవాలు ఒకే చోట జరుగనున్నది ఈ స్థలంలోనే.

క్రీడాకారుల కోసం గాని, వారితో వచ్చే అధికారుల కోసం గాని ప్రత్యేకంగా హోస్టళ్ళు నిర్మించటం లేదు. లాస్ ఏంజెలెస్‌లోని రెండు పెద్దయూనివర్సిటీ తాలూకు విద్యార్థి వసతి గృహాలను ఒలింపిక్ గ్రామాలుగా పరివర్తు చేస్తున్నారు.

లాస్ ఏంజెలెస్ ఒలింపిక్ పందర్భములో అత్యంత ఆధునికమైన కమ్యూనికేషన్స్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు.

ఓలెక్స్ సిస్టమ్‌ని ఎలెక్ట్రానిక్ మెయిల్‌తో మమ్వయం పరుస్తారు. ఎలెక్ట్రానిక్ మెయిల్ పోయింట్లో, ఒక సందేశాన్ని కంప్యూటర్ టెర్మినల్‌లో పెడతారు. అవతలి టెర్మినల్‌లతో సంబంధం వున్నవారెవరైనా పర్సనల్ కోడ్‌ని టైప్ చేయటం ద్వారా ఆ సందేశాన్ని అందుకొన వచ్చు.

ఒలింపిక్స్ జరిగే చోట, క్రీడలకు సంబంధించిన వారి కోసంగాని, విశేషరుల కోసం గాని 2000 టెర్మినల్స్ ఏర్పాటు చేస్తున్నారు. లాటిన్ లిపిగల ఏ భాషలోనైనా ఎలెక్ట్రానిక్ మెయిల్ సిస్టమ్‌ని ఉపయోగించుకోవచ్చు.

ఈ ఆధునిక కమ్యూనికేషన్ పద్ధతులు ఒలింపిక్స్‌కి పోజరయ్యే 10,000 మంది జర్నలిస్టులకు ఉపయోగ పడ గలవు. ఒక ఇవెంట్ పూర్తయింది. ఒక్క నిమిషంలోనే వార్త ప్రసారం కావటం ఈ ఆధునిక వ్యవస్థ లక్ష్యం.

ఈసారి ఒలింపిక్స్‌లో పలుకొత్త ఈవెంట్స్ కూడా చోటు చేసుకోబోతున్నాయి. వీటిలో కొన్ని స్త్రీల కోసం ప్రత్యేకించబడినట్టివి. వీటిలో 3000 మీటర్ల పరుగు పందెం, 400—మీటర్ల హర్డిల్స్, వ్యక్తిగత సైక్లింగ్ రోడ్‌రేస్, స్ప్రింటర్స్ రైఫిల్, ఎయిర్ రైఫిల్ పిస్టల్‌తో షూటింగు వంటివి ఉన్నాయి. యాచింగ్ క్లాసిఫికేషన్‌లో హార్డ్ సెయిలింగ్‌ని చేర్చారు. ఇక బాక్సింగులో, 'సూపర్ హెవీవెయిట్' కేటగిరినికూడా చేర్చారు. సూపర్ హెవీవెయిట్ అంటే 201 పౌండ్లు.

—ఎలన్ కూన్స్

డైనోసారస్ - పుష్పించే మొక్కలు

డైనోసారస్ ఆహారపు అలవాట్లు, పుష్పించే మొక్కల పరిణామమునకు దారితీసినవా? డైనోసారస్‌లు ఎలా అంతరించి పోయాయి? మొదలగు విషయముల గూర్చి పరిశోధించగా అనేక ఆసక్తికరమైన విషయములు తెలిసినవి. పుష్పించే మొక్కల పరిణామం గూర్చి చార్లెస్ డార్విన్. "ఒక విసిగెత్తించు వరము రహస్యమని" చెప్పాడు. రాబర్ట్ టి. బాక్కర్ ప్రకారంగా చెప్పని రక్తంగల డైనోసారస్‌ల మేత అలవాట్లు, ఆప్రత్యక్షంగా కొంతవరకు పుష్పించే మొక్కల పరిణామమునకు దారితీసినవి. జంతువు ఎత్తుపు బట్టి అది ఆహారంగా తినుకునే మొక్కంపై ఒత్తిడి పడుతుంది. బీరాలు తమ ఆహారంగా ఎత్తైన చెట్ల మొగ్గలు, ఆకులు వల్ల ఉపయోగిస్తాయి. వీటి ఆహారపు అలవాట్లు మొక్కంపు నాశనం చేయవు. పొట్టి జంతువులు ముఖ్యంగా ఏకవార్షికములు మరియు ఇతర గుల్మములపై ఆధారపడతాయి.

డైనోసారస్ పరిణామ సమయంలో వాని ఆహార అలవాట్లలో రెండు ముఖ్యమైన మార్పులు వచ్చాయి. క్రైయోసిక్ ఆకారపు పొడవైన మెడ కలిగిన డైనోసార్‌లు, పొట్టి మెడగల డైనోసార్‌ల కన్నా అధికంగా ఉండేవి. క్రింది వరుసలలో మేసేవి క్రమంగా ఎత్తు పెరిగే మొక్కంపై ఆధారపడటం ఒక ముఖ్యమైన మార్పు. క్రిటేషియస్ పిరియన్ మొదట్లో క్రింది వరుసలలో మేసే కొత్త గుంపులు ఏర్పడటట్లు శిలాజ నిదర్శనములవలన తెలియుచున్నది. అదేదనిగా క్రింది వరుస మొక్కలపై ఆహారం కోసం ఆధారపడి యుండుట వలన త్వరితంగా తిరిగి పెరిగే మొక్కలు అనగా పుష్పించే మొక్కల పెరుగుదలకు అవకాశం లభించినది.

డి. జె. ఎం. మెకలీన్. ప్రకారంగా సముద్ర శైవలముల సంఖ్య తగ్గడం వలన, డైనోసారస్‌లు అంతరించిపోయి యుండవచ్చు. మెజోజాయిక్ పిరియన్‌లో లోతులేని సముద్రప్రాంతములు తగ్గిపోవడంతో శైవలముల సంఖ్య తగ్గినది. వాతావరణంలోని కార్బన్‌డై ఆక్సైడ్ స్వీకరించే ఈ శైవలములు అంతరించి పోవడం వలన, ఆ వాయువు అలాగే నిలిచి. వాతావరణం వెచ్చనైనది. దీని వలన ఆవరణచక్రంలో మార్పులు సంభవించాయి. సముద్ర ఉష్ణోగ్రత హెచ్చి, నీటిలో కలిసే కార్బన్‌డై ఆక్సైడ్ శాతం తగ్గినది. వెకోలిన్ తన వాదనను సమర్థించుటకు అనేక ఇతర ఉదాహరణలను కూడా పేర్కొనినాడు. వాతావరణంలో వచ్చిన మార్పుల వలన పురుష సంయోగ బీజముల ఉత్పత్తి క్రమం తప్పినది. ఫలితంగా డైనోసార్ వత్యుత్పత్తికి తగిన అవకాశములు లేక అంతరించిపోయినవి. శిలాజ ఇంధనములు అధికంగా వాడటం వలన, ఉష్ణోగ్రత హెచ్చి, వెచ్చదనము అధికమై, ఇది వరకు చెప్పిన విధంగా జంతు సంతతి అంతరించి పోయే అవకాశం ఉన్నట్లు చెప్పాడు.

— సమ్మెట గోవర్ధన్

బస్ స్టాండ్ కోసం ....

అర్యా, మన ముఖ్య మంత్రిగారు గత ఫిబ్రవరి నెలలో పామర్రును సందర్శించినపుడు వెంటనే బస్‌స్టాండ్ ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేశారు. కాని ఇంతవరకు ఏ విధమైన పని మొదలు అవలేదు. ప్రజలు చాలా యిబ్బందులకు గురి అవుతున్నారు. నెల రోజులలో బస్ స్టాండ్ పని ప్రారంభించక పోతే పామర్రు స్థానిక యువజన సంఘం అయినటువంటి "ఫ్రెండ్స్ సర్కిల్" వారు నిరాహార దీక్షకు కూర్చో గలరని తెలియ చేస్తున్నాను.

పి. సింహాద్రిరాజు, కార్యదర్శి, పి. యం. యస్. ప్రసాద్, ఉపకార్యదర్శి, పామర్రు 521 157.

అమాయకులు

అర్యా, 5.1.83 న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలుగు ప్రజలు శ్రీ యన్. టి. రామారావుకు పట్టంగట్టి తమకీర్తి ప్రతిష్ఠలను ప్రపంచం నలుమూలల ఎగుర వేసినారు. ఇది ఒకరిద్రాత్మకసంఘటన.

ఉప ఎన్నికలలో తాడేపల్లిగూడెం నియోజక వర్గం ప్రజలు శ్రీమతి ఈశ్వరమల్లిక్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి శ్రీ నందమూరి తారకరామారావు గారిది తుగ్లక్ పాలన కాదు అని నిరూపించారు.

తెలుగు ప్రజలు కూడా వారంత అమాయకంగా ఉంటారని నమ్మి శ్రీ యన్. టి. రామారావు గారు ఉద్రేకపూరితమైన ప్రసంగాల ద్వారా ప్రజలని రెచ్చగొట్టి అధికారం హస్తగతం చేసుకున్నారని ఒక నింద మోపి 19-6-1983 పెద్దపల్లి నియోజక వర్గ పార్లమెంటరీ ఉప ఎన్నికలలో తాను కూడా అదే పక్కీలో ఉద్రేక పూరితమైన ప్రసంగాలు చేసి "పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు" అన్న సామెతను అక్షరాలా నిజం చేసిన అంధ్రా అమాయకుడు కె. రోశయ్య గారు.

రేపు శ్రీమతి జయమాలిని కూడా ప్రచారం చేసి ముఖ్య మంత్రి అవ్వవచ్చునని ఒక పాఠకులు అన్నారు. జయమాలిని ప్రస్తుతం సినిమా ప్రేక్షకుల ఆదరణకు నోచుకోలేకపోవుచున్నది. ఒక వేళ ఆమె ధైర్యం చేసి ప్రచారం చేసినా ఇమెకి కె. రోశయ్య గారికి వట్టిన గతే పడుతుంది.

వి. వి. రత్నాకర రావు, యస్. కె. గౌసుద్దీన్, నత్తుపల్లి.

మూడు కోర్కెలు

అర్యా, మా ఊరు కర్నూలు జిల్లాలోని ద్రోణాచలం. సికింద్రాబాద్-బెంగుళూరు, మరియుహుబ్లీ గుంటూరు రైల్వే కూడలి స్థానం. మా ఊరి నడి బొడ్డు మీదుగా హైదరాబాదు-బెంగుళూరు ఆర్. టి. సి. బస్సులు ప్రయాణం రోడ్డుంది. మా ఊరి ఖనిజ సంపద పెరిగిన కొలది లారీలు తిరుగుటకు తల తిరిగి పోతూంది. ప్రయాణికుల, కార్మికుల రద్దీ పెరిగిపోతూంది. విపరీతమైన బస్సులూ, లారీలు, ఒకే రోడ్డుపై ప్రయాణించుట వల్ల ఎన్నో రోడ్డుప్రమాదములు యెదురౌతున్నవి. వీటిని అరికట్టుటకు ఊరి వెలుపల సరియైన బస్సు స్టాండు, రోడ్డు వాహనాల రద్దీ అణచుటకు ఒక బైపాస్ రోడ్డు, వాటితో బాటు మూడవదిగా మాఊరిఉన్నతపాఠశాలకళాశాలవిద్యార్థినీ విద్యార్థులతో బాటు మా ఊరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఆహ్లాద కరమైన ఒక పార్కును శీఘ్ర గతిని నిర్మించ శ్రద్ధ వహించవలసినదిగా అభ్యుదయ కరమైన మన ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను

వల్లాటి జోసెఫ్, ట్రెయిన్ ఎక్సామినర్ ద్రోణాచలం.

మనవి

అర్యా గ్రేస్ మార్కులు కలపమని విద్యార్థులు కోరుతూఉంటారు. వారికి విద్యావిధానంలోని లోపాలవలన ఈ ఇబ్బందులు కలుగుతున్న మాట నిజమే కాని విద్యార్థులు కూడా కేవలం మార్కుల మీద దృష్టి ఉంచక బాగా చదవటానికి ప్రయత్నించాలని నా మనవి. ప్రభుత్వం వారు కూడా విద్యా విధానంలోని లోపాలని సరిదిద్దుకోవాలి,

చుండి వెంకట సుబ్బారావు, మైలవరం (కృష్ణా)

మట్కా

అర్యా, అనంతపురం మహా పట్టణంలో మాట్కా జూదం పెరిగి పోయింది. వీటిని బీడి బంక్ లలో నిర్వహిస్తుంటారు.

యర్రగుడి రసూల్, 4-266, 10 వ క్రాస్ రోడ్, అనంతపురం.

మనవి

అర్యా, అలిండియారేడియోవిజయవాడ కేంద్రంలో 12-40 ని.కు ప్రసారమయ్యే కార్మికుల కార్యక్రమంలో "కార్మిక కలం" శీర్షిక (కార్మిక కవితలు) సు రద్దు చేయడం చాలా శోచనీయం. 1982 జనవరి నెలలో పుడయించిన ఈ కార్యక్రమం నెలలో మొదటి శుక్రవారం పగలు 12-40 ని.కు ప్రసారమవుతూ .... కార్మికుల సమస్యలను .... వారికి జరిగే అన్యాయాలనూ .... సమాజంలో వారను భవిస్తున్న బాధలనూ .... వారి కష్టనష్టాలను ఎప్పటికప్పుడు వివరిస్తూ .... కార్మికులకు అండగా నిలిచే ఈ శీర్షికను రద్దు చేసి కార్మికుల హృదయాలలో నిరుత్సాహాన్ని నింపవద్దనిమనవి చేస్తూ .... మరలా యీ కార్మిక కలం శీర్షికను ప్రసారం చేయమని అకాశవాణి వారిని కోరుచున్నాను.

కలిమి శ్రీ, శ్రీ వెంకటేశ్వర హాండ్‌లూమ్ హౌస్ కాకుమాను వారి కోట. 1 వ లైను, గుంటూరు 2

హెచ్చరిక

అర్యా ప్రజాస్వామ్య పంథాలో ఎన్నికల ద్వారా ప్రజలెన్నుకున్న ప్రభుత్వం నేటి తెలుగుదేశం ప్రభుత్వం.

నిజానికి ఈ అయిదు మాసాల అతి స్వల్పవ్యవధిలో కొన్ని మంచిపనులే చేసింది. చేస్తోంది కూడా!

కానీ - 'కాంగీ' (ఐ) నాయకులు దుర్బుద్ధితో అప్పుడే విలయతాండవం మొదలెట్టారు ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు చెల్లించలేదని ప్రజలంతా కష్టాల పాలవుతున్నారని వారి బ్రతుకులు చూడలేక గుండె చెరువై పోతోందని గ్రూపుగ్రూపులుగా, వాడవాడలా ఒకే పథకం ప్రకారం ధోరణ కన్నీరు కారుస్తున్న "ఈ కపట 'కాంగీ' (ఐ) నాయకులకు యావదాంధ్రప్రదేశ్ ప్రజల తరపున హెచ్చరిస్తున్నాను.

మీరేమీ మా గురించి ప్రజల గురించి, కన్నీరు కార్చనవసరంలేదు.

మీరు చేసింది యిక చాలు దాబూ, చాలు. నోరు మూసుకూర్చుంటే మంచిది.

ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రజలంతా అన్ని విధాలా బాగానే వున్నాము. ఇకముందు కూడా యింకా బావుంటుందనే నమ్మకం మా ప్రజలకుంది. అయినా 5 మాసాల స్వల్ప వ్యవధిలో ప్రభుత్వపాలనను సమీక్షించడం మూర్ఖత్వం. గర్భందాల్చి శిశువు జనియించటానికే కనీసం 9 మాసాలు పట్టుంది కదా! అందుకే భారత మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు సూచించినట్టుగా కనీసం '2' సంవత్సరాలైనా కొత్త ప్రభుత్వానికి అవకాశమియాలి. ఆ తరువాత లోటు పాట్లు సమీక్షించవచ్చు. అది న్యాయం.

కానీ ప్రజాజీవితంలో కల్లోలం సృష్టించటానికై అంతవరకు ఆగకుండా యిప్పటినుంచే గొడవ చేస్తే ప్రజలు సహించేదిలేదు. ముఠాలు సృష్టించి ప్రభుత్వాన్ని కూలద్రోయాలను కోవడం, పన్నాగాలు పన్నడం చేస్తే యిక ప్రజలే బుద్ధి చెప్పవలసి వస్తుంది.

ప్రజలెన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి ఈ 'కాంగీ (ఐ)నాయకులకు ఏవడిచ్చాడి అధికారం? అసలు వీళ్ళకేం హక్కుంది?

గతంలో ఎన్నికలు నాలుగురోజులున్నాయనగా ఒక పత్రికాప్రకటనలో జి. వెంకటస్వామి ఎన్టీఆర్‌కు పెద్ద ఎత్తున విదేశ నిధులు అందుతున్నాయని జనవరి 6వ తేదీన ఆరహస్యం బైటపెడ్తానని ఘోరమయిన అసత్యపు ఆరోపణ చేశాడు. యింతవరకు నిరూపించలేదు.

అలాగేయిప్పుడురాజశేఖరరెడ్డిప్రయోజేటు యింజనీరింగు కాలేజీ యాజమాన్యాల నుంచి ముఖ్యమంత్రి 80 లక్షల రూపాయలు రహస్య ఒప్పందంతో తీసుకున్నాడని మరో ఘోరమయిన అసత్యపు ఆరోపణ చేశాడు. కానీ ముఖ్యమంత్రి ఖండించి ఎదురు సవాల్ చేసేసరికి ఖంగుతిని అసలు ఆరోపణను ప్రక్కకునెట్టి కొత్త ఆరోపణలు జతచేసి తప్పుకోవాలని చూస్తున్నాడితను.

ఈ రెండు ఆరోపణలు అసత్యపు ఆరోపణలేనని ప్రజలకు తెలిసిపోతోంది.

కాంగ్రేసుల సూర్యేశ్వరరావు, నిదానం దొడ్డి, సుంకరమెట్టు, దాసరి గెడ్డ రోడ్డు అనకాపల్లి.

కులం భోజనం

అర్యా దరఖాస్తు ఫారాలలో సహితం కులాల పేరు తొలగించినతెలుగు దేశం ప్రభుత్వం కులాల పేరిట భోజనాలు ఎడ్డించుట చాలా విడ్డూరముగా వుంది. అంతే గాక అవినీతి తొలగించుటకు దీక్షా కంకణము కట్టుకొన్న "తెలుగు దేశం" ప్రభుత్వము కుల ప్రాతిపదిక మీదనే కాక అదాయ ప్రాతిపదికపై భోజన పథకము అమలు చేయుట అవసరమని తావిచ్చును. ప్రభుత్వం ఈ విషయాన్ని పునరాలోచన చేసి మధ్యాహ్న భోజన పథకము ఇది వరకు లాగా అన్ని వర్గాల వారికి అమలు చేయాలి. పాఠశాలలో క్రమ శిక్షణ అమలు పరచుటకు విద్యార్థులలో దనిక పేద అనే భావము నిమిషిపోవుటకు ప్రతి విద్యార్థికి ప్రతి విద్యా సంవత్సరం ఆరంభములో యూనిఫారమ్ క్రింద రెండు జతలు బట్టలు కుట్టించి వారికి ప్రోత్సాహపరిచి పాఠశాలలో దనిక పేద అనే భావము తొలగించుటకు కృషి చేయాలని కోరుచున్నాను

తుమ్మలపల్లి వెంకటరత్నం, కేర్ ఎ. వి. కే. రామయ్య, పెదగొన్నూరు (కృష్ణా.)

సైకిలు పన్ను

అర్యా మా బందారులంక పంచాయితీ లోని రూల్సు .... చేస్తున్న పనులుచూస్తుంటే కొన్ని అవకతవకలు కనిపిస్తున్నాయి. సామాన్యుల ఇళ్ళపై పన్నులు అధికంగా వసూలు చేస్తున్నారు. బిల్డింగ్స్ రూల్సు పెట్టి బిల్డింగ్సు మీద గూడ పన్నులధికంగా వసూలు చేస్తే పంచాయితీ అదాయం పెరుగుతుంది.

సామాన్య మానవు లెక్కువగా ఉపయోగించే సైకిళ్ళ పన్ను మున్సిపాలిటీల్లోనూ కొన్ని గ్రామాల్లోనూ రద్దు చేశారు. గతంలో రూ. 4.25 పైసలు వసూలు చేసే సైకిలు పన్ను కొన్ని చోట్ల రూ 2.25 పైసలు వసూలు చేస్తున్నారు. మా గ్రామంలో తొలగించడం గానీ, తగ్గించడం గానీ జరుగలేదు. రూ 4.25 పైసలు పన్ను చెల్లించక తప్పడంలేదు సైకిలిస్టులకు.

అంకం సత్యప్రసాద్, బందారులంక -533221, అమలాపురం తా

రేఖలు



—మధు

దినపలం

16-7-1983 శనివారం
శక సం. 1905 - ఆషాఢం - 25

★ మేషం : సూతనాంశాలుగ్రహిస్తారు. చాంతాలంగా చేతికి అందని ద్రవ్యం ఈ దినం అందగలదు. గ్రహించండి.

★ వృషభం : పేరుప్రతిష్ఠలకై ప్రాకులాట అనవసరం. ఆరోగ్యంలో లోపంరాకుండా చూచుకోండి, సూతనాంశాలు తెలిసికొంటారు.

★ మిధునం : ఇతరులవలన ఇబ్బందులు ఏర్పడగలవు. వృత్తిలో ముందుకుపోయే మార్గమున్నది. అమూల్య వస్తు సేకరణకు అవకాశమున్నది.

★ కర్కాటకం : నాలుగు విధాల మేలు చేకూరుతుంది. మీ సటనాసామర్థ్యం లాభదాయకం. అన్నివిధాల మేలే జరిగిందను కుంటారు.

★ సింహం : చేతినుండిపోయినడబ్బు రాలేదని వ్యధపడతారు, ప్రయోజనం ఆలోచించిగాని యితరులకు డబ్బు యివ్వటం తగనిపని.

★ కన్య : వ్యాపారం లోపంలేకుండా జరుగుతుంది. అందునిమిత్తం చాల మంది ప్రయాణాలు చేయుచున్నారు. అవకాశవాదులను దరిచేర్పకండి.

★ తుల : అనవసరంగా న్యాయానికి పోయి యిబ్బందులు కొనితెచ్చుకుంటారు. విలువగల వస్తుసేకరణకు అవకాశమున్నది.

★ వృశ్చికం : దూర ప్రాంతాలు ప్రయాణించటం కొందరవిషయంలో చెప్పదగినఅంశం. అవకాశవాదులను దరి చేర

శ్రీ శ్రీ ఉవాచ

ఆధునికాంధ్ర కవిత్వానికి మూలపురుషుడు గురజాడ

[శ్రీ రోణంకి అప్పలస్వామి ఈ క్రింది వాక్యావళిని పేకరించి పంపారు. ఆధునిక తెలుగు కవిత్వానికి ఆద్యులు ఎవరన్న ప్రశ్నకి శ్రీ శ్రీ మాటలే సమాధానం ఇవ్వగలవని శ్రీ అప్పల స్వామి అంటున్నారు ఆయన కోరికని అనుసరించి ఈ వాక్యావళిని ప్రచురిస్తున్నాము. సం.]

విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన ఖ్యాతమూపకవి గురజాడఅప్పారావుది. ఆంధ్ర కవిని పుట్టించుటకు తర్వాత సన్యాసుల్కాం వంటి నాటకం ఇంకొకటి వెలువడ లేదు. సమకాలిక జీవిత వాస్తవికతను ఇంత సమగ్రంగా ప్రతిబింబించిన రచన ఏ భారతీయ భాషలోనూ మరొకటి లేదు. జాతి సంపద అయిన జానపద గేయాలలోనే లభించెని కవితాశక్తిని ప్రదర్శించే లక్షణం ముందని మొట్టమొదటిసారిగా నిరూపించాడు. గురజాడ. కవితాశక్తిని ప్రజలందరూ పాడుకొనే జీవితావసర వస్తువుగా రూపొందించాడు.

(శ్రీ శ్రీ సాహిత్యం, ఇ. వచన విభాగం 20 వ శతాబ్దపు తెలుగు సాహిత్యం)

గణబద్ధ పద్యాల స్థానాన్ని పూరించింది, మాత్రాబద్ధ పద్యాల ప్రజాస్వామ్యయుగానికి ఆంధ్ర సాహిత్య చరిత్ర గమనాన్ని పరివర్తన చేసినవాడు గురజాడ. తెలుగు భాషకు అంతర్జాతీయ విశ్వాతి దీనికు లభించు సృజనాత్మకత్వం ప్రదర్శించే మహాకవిగా గురజాడకి నా నమోవాకాలు.(ముత్యాల సరాలు పరిచయం (శ్రీశ్రీ)

1910 వ సంవత్సరములో శ్రీ గురజాడ అప్పారావు నవీన కవిత్వానికి ఆరంభ గీతి మ్రోగించాడు. ఆధునిక కవిత్వానికి గురుపీఠం శ్రీ గురజాడ అప్పారావుగారని అందరి సమ్మతి మీద తేలిన విషయం. గురజాడ అప్పారావుగారుమొట్టమొదటి నవ్య కవితను ఆంధ్రదేశంలో ప్రచేత పెట్టారు.

(ముత్యాలసరం : ఒక కృషి : శ్రీశ్రీ సాహిత్యం రెండు వచన విభాగం)

నేటి కాలపు ప్రత్యేక అవసరాలను పురస్కరించుకొని ప్రత్యేక పంథాలో సాగే వచన రచనలనే ఆధునికం అనే విశేషం అంగీకరించడం యుక్తం. అటువంటి గద్య రచనకి ప్రారంభకుడూ ప్రవక్తా గురజాడ అప్పారావు. (ఆధునిక గద్య వాఙ్మయ ప్రవర్తకుడు శ్రీశ్రీ సాహిత్యం రెండు వచన విభాగం)

సామాజిక పరిణామానికి విప్లవ పంథాలో దోహం సాధించిన మహాకవిగా గురజాడ అప్పారావుకి నేను నమస్కరిస్తున్నాను. నవ్యాంధ్ర సాహిత్యానికి దీక్షకి నాయకునిగా గురజాడ అప్పారావునినేనంగీకరించడానికి మూడో కారణం భాషకి సంబంధించింది. కొత్త ప్రవంచంలో గురజాడ అప్పారావు నూతన దృష్టికి ఉపక్రమించి, నూతన విజయాలు సాధించాడు. గురజాడ,సాహిత్యంలో జీవితాన్ని పోట్రేట్ మాత్రమే కాదు. యక్కురే పోట్రేట్ కూడా చేసాడు. గురజాడ అధిక్యానికి నాలుగవ కారణం అతని పద్యజనితత. ఒక్క గురజాడ మాత్రమే ప్రవంచంలో ఎప్పటికీ ప్రామాణ్యంకైనా నిలువగల పద్యజనితతను సాధించిన వాడు. ఆధునిక సాహిత్య ప్రవంచములో తెలుగుదేశపు సరిహద్దుల కవతల, అంతర్జాతీయ కవి సమ్మేళనములో తెలుగువారి తరపున ప్రతినిధిగా నిలువగలిగిన వాడు గురజాడ అప్పారావు ఒక్కడే. కవిగా మాత్రమే కాదు. కథారచయితగా గురజాడ ధృవతార.

(గురజాడ అధిక్యానికి కారణాలు : శ్రీశ్రీ సాహిత్యం రెండు వచన విభాగం)

వాడుక భాషను బోధించిన గిడుగు రామమూర్తి పండితుని కంటే గాంధీకాంధ్రాన్ని చులుకితం చేసుకున్నవారులేరు. ఆ మార్గము నుండి గురజాడ అప్పారావు ప్రవేశించి వాడుక భాషకు కావ్య గౌరవము అపాదించాడు. ఆధునికోద్యమానికిమూల విరాట్టుగా ఇతనికి నవీన కవులు నివాళి ఇస్తారు.

(నేటి తెనుగు కవిత : కొత్త పోకడలు శ్రీశ్రీ సాహిత్యం రెండు వచన విభాగం)

గురజాడ మహోకవి నా ఉద్దేశములో రవీంద్రుని కన్నా గొప్పవాడు. ఇది నేను ఆంధ్రదేశంతో అంటున్నమాటకాదు. నేను ఏ దేశానికన్నా అయి ఈదేశంలోని సాహిత్యాలను విమర్శక దృష్టితో చూస్తున్నానని కొని అంటున్న మాటలు మాటలివి.

(తిరుగుగాలిబ్బాయి : శ్రీశ్రీ సాహిత్యం రెండు వచన విభాగం)

ఫలానవోట అని చెప్పడానికి వీలులేకుండా మొత్తము నా కవితా వ్యాపంగం అంతటిమీద ఎడ్గార్ అల్లన్‌పో, గురజాడ అప్పారావులప్రభావము పని చేస్తుంది.

(అరంభం పెద్ద అవస్థ : శ్రీశ్రీ సాహిత్యం రెండు వచన విభాగం)

ఆధునిక కవిత్వానికి గురజాడ అప్పారావు గారినే చెప్పాలి. అది న్యాయంగా, క్రమ లాజికల్‌గా, చారిత్రకంగా అనవలసి వచ్చినది. (అగ్ని పర్వతంతో అరగంట : శ్రీశ్రీ తో ఇంటర్వ్యూ — ఆంధ్రపత్రిక దినపత్రిక!)

ఒకండుకు విచారం వస్తుంది. తెలుగులో మాత్రం తను జాతీయ కవి విషయంపై తెలుగు వారు ఏకాభిప్రాయానికి రాలేకపోతున్నారు. ఎవరిని గొప్పవారంటేఇంకెవరికి కోపం వస్తుందో అనో, లేక ఎవరి గొప్ప వారిది మనం ఎవరము నిర్ణయించడానికి అనో రాజకీయాలలో వలెనే సాహిత్యంలో కూడా మనకి బహు నాయకత్వం తప్పలేదు. (గురజాడ అధిక్యానికి కారణాలు : శ్రీశ్రీ సాహిత్యం రెండు వచన విభాగం) *

మూడు గ్రేస్‌మార్కులివ్వటం భావ్యమా?

"పరీక్షల ఫలితాల ప్రకటనలో గ్రేస్ మార్కులు కలపటంవల్ల స్టాండర్డ్స్ పడిపోతున్నాయి" అని చాలా మంది అంటుంటారు. ఇది కేవలం అపోహ మాత్రమేనని, ఈ క్రింది అంశాలు పరిశీలిస్తే వాస్తవం అర్థమవుతుంది.

ఉదాహరణకు పదవతరగతి తీసుకుంటే బాళ్ళకు ఆరు పేపర్లుంటాయి. ఇందులో హిందీ తప్ప తక్కిన పేపర్లలో మాటికి ముప్పయి అయిదు మార్కులు రావాలి. హిందీ పాసవటానికి ఎనభై మార్కులు రావాలి. అంటే ఆరు పేపర్లు అర్హులు పరీక్షాధికారులు వాల్యూ చేస్తారు. అలాగే ఇంటర్ మీడియట్ తీసుకుంటే మొదటి సంవత్సరంలోరు పేపర్లు, రెండవసంవత్సరం ఆరు పేపర్లుంటాయి. రెండవ సంవత్సరం ప్రాక్టికల్స్‌లో బై పీ గ్రూపు విద్యార్థులకు వాలుగు ప్రాక్టికల్స్ వుంటే ఎంపీ గ్రూపు విద్యార్థులకు రెండుసంవత్సరంలో రెండు ప్రాక్టికల్స్ వుంటాయి. అర్ట్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ వుండవు. రెండుసంవత్సరాలు ఇంటర్ చదివి బై పీ. గ్రూపు పరీక్ష పాసయిన విద్యార్థి పదహారుగురు పరీక్షాధికారులచేత, ఎం. పీ. గ్రూపు విద్యార్థి పద్నాలుగుమంది పరీక్షాధికారులచేత, అదే ఇంటర్ ఆర్ట్స్(గ్రూప్ విద్యార్థి పన్నెండు మంది పరీక్షాధికారుల చేత పరీక్షింప బడతాడు.

ఇక మార్కులు చేయటంలో సైన్సు విద్యార్థికి ముఖ్యంగా ప్రాక్టికల్స్ ఉన్న విద్యార్థికి ఎక్కువ ప్రాక్టికలీ మార్క్స్ రావటానికి అవకాశం వుంటే అదేఆర్ట్స్ ఇంటర్‌విద్యార్థికి అవకాశం లేదు. ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు ఒక్కయేడే ఆరు పేపర్లున్న పదవ తరగతి విద్యార్థికి, రెండేళ్లలో పన్నెండు పేపర్లు వ్రాసిన ఇంటర్ ఆర్ట్స్ విద్యార్థికి, పదహారు (నాలుగు ప్రాక్టికల్స్) పేపర్లు వ్రాసిన బై పీ. ఇంటర్ విద్యార్థికి మూడు మార్కులు యూనిఫాంగా కలిపారు. ఇది న్యాయమేనా?

1969లో ఎస్. ఎస్. ఎల్. సీ. వెళ్ళి దానిస్థానే ఎస్. ఎస్. సీ. వచ్చింది. అప్పటి నుండి ఇప్పటివరకు ఏది గ్రేస్ మార్కులు ప్రతిఏడూ టెన్త్ వారికి కలిపారు. 1975లో పదకొండు మార్కులు కలిపారు. అలాగే ఇంటర్ మీడియట్ వాళ్ళకూ పది మార్కులు ప్రతి ఏడూ కలిపారు. ఇలా గ్రేస్ మార్కులు కలపటం ఆయా పరీక్షాధికారులు పరీక్ష పేపర్లు దిద్దేప్పుడు అనివార్యమైన "హ్యూమన్ ఎర్రర్" (మానవసహజమైన పొరపాటు)ను నివారించటానికే! పదికాని, ఇంటర్‌లోకాని : విద్యార్థులు పదివేది వివిధ పబ్జెక్టులకు సంబంధించిన మనుపలి కాంశాల అధ్యయనమే. ఒక పబ్జెక్ట్‌లో దేనిలో కొంచెం తక్కువ మార్కులు వచ్చినా తక్కిన పబ్జెక్టుల్లో పాసయితే, టోటలు ఒక పరిమితి మించి (ఉదాహరణకు ఫస్ట్ క్లాస్‌మార్కులకు మించి వుంటే) అలాటి విద్యార్థికి విలువైన ఒక విద్యాసంవత్సరం వృథాకారాదనే వదాశయంతో మేధావులు, విద్యాధికులు ఈ గ్రేస్ మార్కులు అనుమతించారు.

పైమార్కులు స్థాయి మంచి ప్రతి సంవత్సరం పరీక్షల లేక పాసటం, అటెండెన్స్ ప్రతిపదికతో పైక్లాసులకు ప్రమోషన్ చేయటం, తరగతి విద్యార్థుల సంఖ్య అమితంగా పెంచటం,పాట్యపుస్తకాలు వకాలంలో రాక పోవటం, సిలబస్ పూర్తి కాకుండా పరీక్షలో విర్ణయించిన తేదీకినిర్వహించటం, ఆసియా క్రీడల సెలవలు, ఈయేడు జనవరిలో ఎలక్ట్రన్ వాతావరణం, యాభయి అయిదేళ్ళ రూలీ క్రింద అనుభవజ్ఞులైన అధ్యాపకులు పరీక్షలముందు రిటయిరయి పోవటం, పరీక్షల ముందు అర్థాంతరంగా ట్యూషన్లు రద్దు చేయటం లాంటి కారణాలు ఈ యేటి తక్కువశాతం విద్యార్థుల ఉత్తీర్ణతకు ముఖ్య కారణాలు.

పై కారణాల్లో చాలా వాటిని ముఖ్యమంత్రి శ్రీ రామారావు గారే అంగీకరిస్తూ మూడు మార్కులు గ్రేస్‌మార్కులుగా ప్రకటించటంలో అవుచిత్యం ఏమిటో అధ్యాపకులకు, విద్యారంగంతో సంబంధమున్న తదితర మేధావులకు అంతు చిక్కకుండా ఉంది. మూడుకంటే ఎక్కువ మార్కులు గ్రేస్‌గా ఇస్తే స్టాండర్డ్స్ పడిపోతాయని, అవలివ్యకుండా ఉంటే స్టాండర్డ్స్ బాగుంటాయనే వాదనలో ఎంత అవుచిత్యం ఉందో పై వివరణలు బట్టి ఎవరైనా అర్థం చేసుకోవచ్చు.

— మిత్ర శ్రీ



బంగారు రథం

దాని మీద వెండి, బంగారు పూత పూశారు. బంగారం రంగుతో ధగ ధగ మెరుస్తుంది అది. స్విట్జర్లాండ్ నుంచి ఆ రథానికి రు. 1,33,000 విదేశీ మారక ద్రవ్యం లభించింది. పురావస్తు నిపుణులు ఇందుకు ఆగ్రహించనవసరం లేదు. ఎందుచేతనంటే దేశం నుంచి అక్రమంగా తరలించిన ప్రాచీన కాలపు వస్తువు కాదది. సలుగురు కొయ్యశిల్పులు అరు నెలలు అవిరళ కృషి చేసి ఆ రథాన్ని తయారు చేశారు.

తమిళనాడులోని పళని తిరుచెందూర్, తిరుత్తణి, స్వామి మలయ్, దేవాలయాలలో యీ చిన్న రథాలుంటాయి. అవన్నీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయాలే. ఒక చిన్న రేకు మీద సుబ్రహ్మణ్య స్వామి బొమ్మనే చిత్రించారు.

ఆ రథం కరయికల్‌లో తయారయింది. దాని ఎత్తు 5 అడుగులు. వెడల్పు 2.5 అడుగులు. కొయ్యతో తయారు చేసిన 86 విగ్రహాలున్నాయి అక్కడ.

ఈ దారు శిల్పం నూటికి 100 శాతం ఎగుమతులను చేసే కళ. కరైకల్‌లోని వెరిచికుడిలో ఆ కేంద్రం వున్నది. ★

పాలకొల్లు పరిసరాలలో 'మాఇంటికిరండి' షూటింగ్

పాలకొల్లు, జూలై 15: యువదర్శకుడు శ్రీ కడి రామకృష్ణ దర్శకత్వంలో లలిత కళాంజలివారు నిర్మిస్తున్న "మా ఇంటికి రండి" చిత్రం షూటింగ్ పాలకొల్లు పరిసర ప్రాంతాలలో తీస్తున్నారు. ఈ సందర్భంగా పాలకొల్లులో పత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దర్శకుడు శ్రీ కడి రామకృష్ణ మాట్లాడుతూ ఈ చిత్రానికి కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వంతో పాటు ఈ చిత్రంలో ముఖ్యపాత్ర కూడా ధరిస్తున్నానని తెలియ జేశారు.

సమాజంలో ప్రతి కుటుంబంలోను చిన్న చిన్న సమస్య లుంటాయని, సామాన్య కుటుంబాల వారు ఈ చిన్న సమస్యలను భూతద్దంలో చూసుకొని కుటుంబాలు పాడు చేసుకొంటున్నారని, ఇటువంటి వారికి ఇచ్చే సందేశమే ఈ చిత్రంలోని ఇతివృత్తం అని ప్రచారమంగా ఉపద్రష్ట సాయి ఈ చిత్రానికి మాటలు వ్రాస్తున్నారని, ఈ నెల 15వ తేదీతో ఒక షెడ్యూలులో షూటింగ్ పూర్తి అవుతుందని చెప్పారు.

ఈ చిత్రంలకి కడి రామకృష్ణ, సుహాసిని, భానుచందర్, ముచ్చర్ల అరుణ, పి యల్. నారాయణ,గొల్లపూడి మారుతీరావు. గాదిరాజు సుబ్బారావు మొదలగువారు నటిస్తున్నారు. సాంకేతిక వర్గం:మాటలు ఉపద్రష్ట సాయి. పాటలు : డా. సి. నారాయణ రెడ్డి, సంగీతం : జె. వి. రాఘవులు, కెమెరా పి.లక్ష్మణ్,ఎడిట్ : కె. యల్. ధర్. కి డైరెక్టర్ : గమిడి కనకేశ్వరరావు. ఈ చిత్రనిర్మాతలు శ్రీమతి వాకాడ సూర్యకాంతమ్మ,శ్రీమతి జె. శ్రీవిద్య.

పెళ్ళి చేసి చూపిస్తాం'లో విజయశాంతి, చంద్రమోహన్

కొత్తగా సినిమారంగానికి ఎవరైనా అమ్మాయి వచ్చిందంటే చాలు.... ఆ పక్కనే పెటప్ అయిపోతాడు హీరో చంద్రమోహన్!

విజయశాంతి హీరోయిన్‌గా కనిపించిన 'పెళ్ళిచూపులు' చిత్రంలో ఆ పక్కన చంద్రమోహన్ నటించి.. జనంచేత 'పక్కనిజంట' అనిపించుకున్నాడు! ఆ చిత్రం కూడా వంద రోజులు నడిచింది.

అలాగే....తిరిగి ఆ యిద్దరూ జంటగా నటించిన చిత్రం 'పెళ్ళి చేసి చూపిస్తాం'....

ఈ రోజుల్లో ఆడపిల్లకి పెళ్ళి చెయ్యాలంటే ఎంత కష్టపడవలసి వస్తోందో....మగాడికి నచ్చిన సంబంధం వెతకడానికి కూడా అన్ని అవస్థలు పడవలసి వస్తోంది.

ఈ చిత్రంలో చంద్రమోహన్.... తన పెళ్ళికి....ఎనిమిది షరతులు పెడతాడు.ఆ ఎనిమిది షర్తులకు సరిపడిన అమ్మాయి దొరకక నానాయిబ్బంది పడిపోతాడు....అతని బాధ చలం! ఈ పరిస్థితిలో ఆకాశం నుంచి ఊడి పడిననారదునిలా....నారదనాయుడు.... సత్యనారాయణ రంగంలోకి దూకుతాడు—

వెయ్యి అబద్ధాలయినా ఆడి....ఓ పెళ్ళి చెయ్యాలన్నారు మన పెద్దలు! అందుకని, ఎనిమిది అబద్ధాలు ఆడి.... విజయశాంతికి .... చంద్రమోహన్‌కి పెళ్ళి చేయిస్తాడు సత్యనారాయణ!—

తర్వాత అకొత్తకాపురంలో జరిగిన నవ్వులపువ్వుల కథే యీ చిత్ర కథ....తమిళంలో బాలచందర్ చిత్రం కథ.

చాలాకాలం తర్వాత....సమర్థుడు చలం అందించిన చిత్రం ఇది — ఈ చిత్రంలో సత్యనారాయణ పాత్ర చాలా పెద్దది — అల్లు రామలింగయ్య వేషం చాలా చిన్నది.కానీ....ఇద్దరూ ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేస్తారు.బహుశా, అల్లురామలింగయ్య మంచి చిత్రాల్లో ఇదొకటి అని చెప్పవచ్చు—

మరొక విశేషం - ఈ చిత్రానికి రామకృష్ణరాజు అనే నూతన సంగీత దర్శకుడు సంగీతం అందించారు- తమిళ ప్రేక్షకులకు బాగా పరిచయం వున్న రామకృష్ణరాజు తెలుగువారికి కూడా చిరపరిచితుడే! సంగీత దర్శకునిగా కాదు....రచయితగా! అతనిపేరే "రాజశ్రీ".

చలం రచనా ప్రభావంతో జంటగా....నటించిన యీ చిత్రంలో నారాయణరావు ద్విపాత్రాభినయం చేశాడు. స్వర్గీయ పెండ్యాల నాగాంజనేయులు దర్శకత్వం వహించిన యీ చిత్రం శ్రీ ఫిలింప్ ద్వారా ఈ నెల 22న విడుదల అవుతోంది.

[సుధ]

జూలై 11వ బందరు దుర్గామహాల్‌లో సన్మానం చేయబడిన 'సాగర సంగమం' చిత్ర దర్శకులు శ్రీ కె. విశ్వనాథ్, నటుడు శ్రీ కమలహాసన్, ధీటోలరు యజమాని శ్రీ దింటకుర్తి అచ్యుతరావులను ఈ చిత్రంలో చూడవచ్చు.

నాగార్జునలో 22 నెలలుగా పరిశీలింపని పరిశోధనావ్యాసం

గుంటూరు, జూలై 15 : పరిశోధనా వ్యాసం సమర్పించి 22 నెలయినా సాంకేతిక వివాదంతో పరిశీలింపక కాలయాపన చేస్తున్న ఉదంతం ఒకటి తెలియవచ్చింది. నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రముఖ పరిశోధకులు పురాతత్వ పరిశోధనాశాఖ అధ్యక్షులు ఆచార్య రాయప్రోలు సుబ్రహ్మణ్యం వద్ద 1977 లో శ్రీ కడియాల జగన్నాథశర్మ పి. హెచ్. డి.కి పేరు నమోదు చేసుకున్నారు. "ప్రాచీన భారతదేశంలో వివాహచారాలు" అను అంశంపై పరిశోధనా వ్యాసం వ్రాసి ఎం. ఫిల్. డిగ్రీకి సమర్పించారు.

అయితే తను సమాజ శాస్త్రంలో ఎం. ఎ. పొందానని, తన పరిశోధనా వ్యాసం గూడా సమాజ శాస్త్ర స్వభావాన్ని కలిగియున్నదని, అందుచేత ఎం. ఫిల్‌ను సమాజ శాస్త్రంలో ఇవ్వాలని శ్రీ జగన్నాథశర్మ విశ్వవిద్యాలయ అధికారులన కోరారు.ఆమేరకు సమాజ శాస్త్రంలో ఎం. ఫిల్ ఇస్తున్నట్లు జూలై 1981 లో తెలిపారు. పి. హెచ్.డి.కి గూడా కొనసాగించడానికి సమాజ శాస్త్ర కోవిదులయిన ఆచార్య వి. ఈశ్వరరెడ్డిని సహాయ పర్యవేక్షకునిగా నియమించారు.

ఆచార్య రాయప్రోలు సుబ్రహ్మణ్యం, ఆచార్య ఈశ్వరరెడ్డిల సంయుక్త పర్యవేక్షణలో సమాజ శాస్త్రం ప్రధానాంశంగా "మహాభారతంలో వివాహాలు — సమాజ వ్యవస్థ" అనే అంశంపై శ్రీ శర్మ ఆగస్టు 1981 లో పి. హెచ్. డి.కి పరిశోధనా వ్యాసాన్ని సమర్పించారు.

అయితే విశ్వవిద్యాలయంలో సమాజ శాస్త్రం శాఖ లేనందున, సమాజశాస్త్రంలో పరిశోధనా వ్యాసాన్ని స్వీకరించడానికి ఎకాడమిక్ కమిటీలో కొందరు సభ్యుల అభ్యంతరం తెలిపారు. అప్పటి నుండి ఈవిషయం వివిధ కమిటీల చుట్టూ తిరుగుతూ, పరిశోధనా వ్యాసాన్ని పట్టించుకోవడం లేదు.

22 నెలలుగా ఎట్టి పరిశీలన లేకుండా విశ్వవిద్యాలయం తన పరిశోధనా వ్యాసాన్ని ఆపివేస్తే అందులో పొందుపరచిన విషయాలకు కాలదోషం పట్టగలదని శ్రీ జగన్నాథశర్మ ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం ఈ వివాదం ప్లానింగ్ కమిటీ ముందున్నట్లు తెలుస్తున్నది. సమాజ శాస్త్రంలో పరిశోధనకు ఒకసారి విశ్వవిద్యాలయం అనుమతించిన తరువాత, వ్యాసావళి గూడా ఆ శాస్త్రానికి సంబంధించి యుంటుందని, అందులోనే పి హెచ్. డి. ఇవ్వడం సమంజసమని శ్రీ శర్మ భావిస్తున్నారు. (వి)

ఆర్. టి. సి. వర్క్‌షాప్ కార్మికుల వినతి

విజయవాడ, జూలై 15 :ఆర్. టి. సి. బస్సులను పూర్తిగా వోవర్‌హాల్ చేసే పద్ధతి స్థానే తాత్కాలిక మరామత్తు పద్ధతిని ప్రవేశ పెట్టుటవలన బస్సులు అధ్వాన్నంగా తయారవడమేగాక కార్మికులపై అదనపు పని భారం పడుతున్నదని ఇక్కడ జరిగిన కడప, హైదరాబాదు, కరీంనగర్, విజయనగరం, విజయవాడ వర్క్‌షాపుల, బెల్ షాపుల కార్మికుల సదస్సు అభిప్రాయపడింది.

సర్వశ్రీ ఆర్. కోటీశ్వరరావు, కె. సీతారామయ్య, కె. రాజయ్య, కె. శేషయ్య అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. స్టాప్‌అండ్‌వర్కర్స్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. మదార్ ప్రధానోపన్యాసం చేస్తూ, కార్మికుల సమస్యలను వివరించారు.

క్రొత్తగా ప్రవేశపెట్టిన కేబినేరీ ఇన్ పోర్స్‌మెంట్ పద్ధతి అదనపు పని భారాన్ని కలిగిస్తుంది. కనుక 200 పని గంటలు అదనంగా నిర్ణయించాలని, అన్ని చోట్ల సబ్సిడైజ్డ్ క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని, వర్క్‌షాప్‌ల సమీపంలో కార్మికులకు నిర్గృహ పథకాన్ని వెంటనే చేపట్టాలని, లోగడ నిర్ణయించిన ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని, కాలంచెల్లిన మెషినరీని మార్చాలని సమావేశం కోరింది.

విజయవాడలో గీతాజ్ఞాన యజ్ఞం

విజయవాడ, జూలై 15 : సత్యనారాయణ పురం శివరామ కృష్ణ క్షేత్రంలో శ్రీ చిన్మయానంద శిష్యురాలు శ్రీ స్వాతిని శారద ప్రయానంద ఈ నెల 15 వ తేదీ నుంచి 24 వ తేదీవరకు గీతాజ్ఞాన యజ్ఞం చేస్తారు. కర్మయోగంపై ప్రవచనం ఉంటుంది. 16వ తేదీనుంచి ఉదయం 6గం.ల నుంచి 7.30 గం. ల వరకు తైత్తరీయోపనిషత్ శిక్షావల్లి తెలుగులో ఉపన్యసిస్తారు.

గీతాజ్ఞాన యజ్ఞానికి 15 వ తేదీ పోలీసు డిప్యూటీఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఐ. పుల్లన్న ప్రారంభోపన్యాసం చేస్తారని, శ్రీ తేంపాటి బాపనయ్య జ్యోతిని వెలిగిస్తారని స్థానిక చిన్మయామిషన్ వారు తెలియజేస్తున్నారు.

19 నుంచి వికలాంగుల రిలే నిరాహారదీక్ష

విజయవాడ, జూలై 15: తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ, ఈ నెల 19 నుంచి రిలే నిరాహార దీక్షలు జరపాలని కృష్ణాజిల్లా అంగవికలుర యువజన సంక్షేమ సంఘం నిర్ణయించింది.

సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి మంగళవారంనాడు ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, ట్రాఫిక్ అవరోధం పేరుతో ఇటీవల తమ సంఘ సభ్యుల బడ్డీ దుకాణాలు కొన్ని తొలగించారని, వత్యాన్నాయ స్థలం చూపలేదని చెప్పారు. విద్యుత్ కనెక్షన్లు, మీటర్లు వగైరా తొలగించడంతో తాము ఎంతో నష్టపడ్డామని ఆయన అన్నారు.

విజయవాడలో వికలాంగుల కోసం ఉత్పత్తి శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయాలని, సంఘ కార్యాలయం కోసం తగిన స్థలం కేటాయించాలని ఆయన కోరారు. ఎన్నో సార్లు శ్రీ అంజయ్య ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఇక్కడ పంక్షేమ కేంద్ర భవనం నిర్మాణంకోసం శంకుస్థాపన చేసినా ఇంతవరకు నిర్మాణాన్ని చేపట్టలేదని శ్రీ రెడ్డి చెప్పారు.

వికలాంగుల కోసం జిల్లాకు 400 గృహాలు చొప్పున నిర్మాణాన్ని చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని, దాని ప్రకారం ఇక్కడ ఒక కాలనీ వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ఇక్కడి శిక్షణా కేంద్రం స్థాయి పెంచి పోస్టులు వతి ఏర్పాటు చేయాలని, విద్యార్థులతో ప్రమేయం లేకుండా చేతివృత్తులు ఎగైరా నిర్వహించుకొనేందుకు ఒక కేంద్రాన్ని ప్రారంభించాలని ఆయన కోరారు. వైద్య సర్టిఫికేట్‌లతో ప్రమేయం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలని తమ సంఘం కోరుతున్నట్లు శ్రీ రెడ్డి వివరించారు.

నిడదవోలు స్త్రీల కళాశాలకు భూరి విరాళం

నిడదవోలు జూలై 15: నిడదవోలు లయన్సు క్లబ్బు , కాలేజికమిటీల సంయుక్త సమావేశము శ్రీ న్సు అధ్యక్షులు శ్రీవి.కె.వి. రెడ్డి అధ్యక్షతను జరిగింది.

జంబుపూర్ షుగర్సు అధినేత శ్రీమతి రాజేశ్వరీ రామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి మహిళా కళాశాలకు 2 న్నర లక్షలు విరాళం ప్రకటించారు. శ్రీ కొత్తపల్లి రామారావు దాతను కొనియాడారు.శ్రీయుతులు బూర్గుపల్లి లక్ష్మీపతి , సి. బి. కె. దేవర కృతజ్ఞతలు తెలిపారు.

కార్యదర్శి సందప సమర్పణ చేశారు.

జూలై 10వ బందరు లోటరీక్లబ్‌కు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎం. వి. సీతాపతిరావుకు అధికార చిహ్నాలను అలంకరిస్తున్న మాజీ అధ్యక్షులు శ్రీ పిర్విశెట్టి కృష్ణమాచార్యులను ఈ చిత్రంలో చూడవచ్చు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వజ్రోత్సవం
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
75
1908-1983
ANDHRA SACHITRA VARAPATRIKA
PLATINUM JUBILEE

వజ్రోత్సవ సంచిక
[16-9-1983]
వినాయక చవితి సంచిక

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 1908లో స్థాపించినప్పటి నుంచి నేటి వరకు ప్రవర్ధమాన మవుతూ 75 సంవత్సరాలు పూర్తిచేసుకొని వజ్రోత్సవ సంవత్సరంలో అడుగు పెడుతోంది.

ఈ సందర్భములో ఆంధ్ర సచిత్ర వారపత్రిక వినాయక చవితి సంచిక జన్మదిన సంచికగా ప్రముఖుల రచనలు, చిత్రాలు, వ్యాసాలు, కార్టూన్లు, మరియు అనేక విశేషాలతో సర్వాంగ సుందరంగా,పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణతో యెక్కువ పుటలతో వెలువడనున్నది.



సమ్మె రాజకీయ కుట్ర తప్ప మరేమీకాదు: తె.దే. ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 15:

"రాష్ట్ర ఉద్యోగుల సమ్మె వారి కోర్కెల సాధన కోసం ఉద్దేశించినదే కాదు. ఇది స్వార్థపరులైన కొందరు నాయకుల రాజకీయ కుట్ర" అని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు.

ఉద్యోగుల సమ్మెకు వ్యతిరేకంగా "తెలుగుదేశం"పార్టీ, "తెలుగుయువత" రాజధాని నగరంలో నిర్వహించిన ప్రజా ప్రదర్శనలో భాగంగా సచివాలయంవద్ద జరిగిన బహిరంగ సభలో వారు ప్రసంగించారు.

శుక్రవారం ఉదయం పబ్లిక్ గార్డెన్ నుంచి ఊరేగింపుగా ప్రారంభమైన ఈ ప్రదర్శన కఠిర్‌బాగ్, లిబర్టీల మీదుగా సెక్రటేరియట్‌లోని దర్బార్ బహిరంగ సభగా ముగిసింది. రాజధాని నగరంలో కీలక అసెంబ్లీ, టెలీఫోన్ వర్షాలనుండి నెల్లూరు వరకు వేలాది మంది లారీలలో వచ్చిన వేలాది మంది జనం, తెలుగు దేశం కార్యకర్తలు ప్రదర్శనలో పాల్గొన్నారు.

"ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె ప్రజా వ్యతిరేక చర్య. ఎన్.జి.వోలు సమ్మె విరమించాలి" అనే ప్రధాన నినాదంతో ఊరేగింపు జరిగింది. తెలుగుదేశం పార్టీ, తెలుగుయువత రాష్ట్రస్థాయి నాయకులు, స్థానిక నాయకులు, తెలుగు దేశానికి చెందిన స్థానిక శాసన సభ్యులు ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

"నిర్దాక్షిణ్యమైన సూటిగల మాటలు విని పెడర్థాలు పట్టకుండా ఉద్యోగులు ఇప్పటికైనా సమ్మె విరమించాలి" అని తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి శ్రీ ఉపేంద్ర బహిరంగ సభలో మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు.

"ఇది సాధారణ సమ్మె కాదు. ఇది తెలుగుదేశం ప్రభుత్వ కార్యక్రమాలను స్తంభింపజేయడానికి రాజకీయ శక్తులు పన్నిన కుట్ర. కాంగ్రెస్ (ఐ) నాయకులు ఈ సమ్మెకోసం రు. 75 లక్షలు వెంపారు. ఈ డబ్బు బాంకులలో డిపాజిట్ చేశారు" అని ఆయన ఆరోపిస్తూ బాంక్ అకౌంట్ నంబర్లు కూడా ప్రకటించారు.

"మరో మూడు రోజులలో సుప్రీం కోర్టులో ఉద్యోగుల రిట్ పిటిషన్‌పై వివరణ ప్రారంభం కానున్న తరుణంలో సమ్మె ఎందుకు ప్రారంభిస్తున్నారు? తీర్పు ఎలా వచ్చినా సమ్మె చేసి తీరాలనుకొంటున్నారా? లేదా డబ్బు తీసుకొన్నందుకు విధిలేక ఉద్యోగుల నాయకులు సమ్మెకు దిగుతున్నారా?" అని శ్రీ ఉపేంద్ర ప్రశ్నించారు.

"ప్రభుత్వం పారదర్శకంతో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి ముందుకు వచ్చింది. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రజా సంక్షేమ పథకాలకు నిధులు అవసరమవుతున్నప్పటికీ ఉద్యోగులకు అనేక రాయితీలు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. అయినా ఉద్యోగుల నాయకులు మొండిపట్టుపట్టారు. అమాయకులైన ఉద్యోగులను సమ్మెకు రెచ్చగొట్టి వారి ఉద్యోగాలు ఊడే పరిస్థితి కల్పిస్తున్నారు." అని శ్రీ ఉపేంద్ర అన్నారు.

"ప్రభుత్వాన్ని రక్షించుకోవే హక్కు ప్రతిపక్షానికి ఉంది. ప్రజలకు సత్య జెప్పుకొనే హక్కు ఉంది. ప్రజలు ముందుకు వచ్చి ప్రభుత్వాన్ని నిలా ఉంచడంగా నడవడానికి తోడ్పడగలరని ఆశిస్తున్నాను అని ఆయన అన్నారు.

"తెలుగు యువత" కన్వీనర్ దాసరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పనులు కోల్పోయిన కాంగ్రెస్ నాయకులు ఈ సమ్మెను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. యువకులు అన్ని జిల్లాలూ కేంద్రాలలోనూ ప్రజలకు వాస్తవ పరిస్థితి వివరించాలని ఆయన కోరారు.

ప్రభుత్వ విప్, శాసన సభ్యుడు శ్రీ ఎం. కనకారావు మాట్లాడుతూ "రాజకీయ నేతల చేతుల్లో కీలు బొమ్మలుగా మారి డబ్బుకు అమ్ముడుపోయిన కొందరు ఉద్యోగుల నాయకులు మాత్రమే సమ్మెను కోరుకుంటున్నారు. ఎన్.జీ.వోలు అందరూ సమ్మెను కోరడం లేదు" అని ఆరోపించారు.

"ఉద్యోగుల కోర్కెలు అసమంజసమైనవి. ప్రభుత్వాన్ని పడగొడితానని వారి నాయకులు బెదిరిస్తున్నారు. ఇది ప్రజా వ్యతిరేక చర్య" అని ఆయన అన్నారు.

"ఉద్యోగుల మద్దతు కోల్పోతామనే భయంతో 35 ఏళ్లుగా గత ప్రభుత్వాలు వారి గొంతెమ్మ కోర్కెలు తీర్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేశాయి. ఇప్పుడు నోరులేని పేద ప్రజల తరపున మా పార్టీ ప్రభుత్వం నిలబడింది." అని ఆయన అన్నారు.

"ఉద్యోగుల కోర్కెలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా ఉండాలి. గుడిసెలలో, పేదలతో కలసి జీవిస్తే ఉద్యోగులకు వాస్తవ పరిస్థితి తెలుస్తుంది" అన్నారు.

"మేము ఉద్యోగులతో యుద్ధానికి సిద్ధం కావడంలేదు, ప్రజల తీర్పును అంగీకరిస్తాం. ఇప్పటికైనా ఉద్యోగులు ప్రజా శ్రేయస్సును గురించి సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని శ్రీ కనకారావు అన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి దెబ్బ తీయడానికి సంపు వ్యతిరేకశక్తులు పన్నిన కుట్రలో చిక్కి సమ్మెకు దిగవద్దని, రాష్ట్రంలో వర్గం మందికి మైగా తిండిలేక అలమటిస్తున్న దుస్థితినైనా గుర్తించి ఎన్.జి.వోలు ప్రజాహితంగా తమ విధులకు హాజరవాలని శాసన సభ్యురాలు కొణిగిడ్డి ప్రసూన విజ్ఞప్తి చేశారు. శాసన సభ్యులు శ్రీ ఎస్. రాజేశ్వర్, డాక్టర్ ఎన్. ఎ. కృష్ణ, కొత్త రాజిరెడ్డి ప్రభృతులు కూడా సమ్మె విరమించవలసిందిగా ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. శ్రీ శివలింగం అధ్యక్షత వహించారు. గురువారం ఉద్యోగుల ధర్నా, బహిరంగ సభ జరిగిన చోటే ఈ సభకూడా జరిగింది.

"ఎవరి హస్తం"

"ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె వెనక ఉన్న హస్తం ఎవరిది?" "సమ్మెలో చేరే ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలలో చేరే హక్కులేదు."

"ఉద్యోగుల కోరికల చిట్టా రు. 60 కోట్లు. ఈ భారం ప్రజలపై తద్దడం భావ్యమా?" మొదలైన నినాదాలు రాసిన బ్యానర్లతో ఊరేగింపు సాగింది.

"ఉద్యోగులకు వేతనాల పెంపు రు. 614 కోట్లు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకిస్తే రు. 165 కోట్లు."

"ఇది ప్రజా ప్రభుత్వం, దీనిని ప్రజలే నడిపిస్తారు."

"ఉద్యోగుల సమ్మెపై ప్రజలే తీర్పు ఇవ్వాలి" మొదలయిన నినాదాలు రాసిన పోస్టర్లు లారీలపై అతికించారు.

"ఎన్.జి.వోల సమ్మె రాజకీయ కుట్ర" అరుకోట ప్రజల సంక్షేమం ముఖ్యమా, అరులక్షల మంది ఉద్యోగుల స్వార్థం ముఖ్యమా మొదలైన బ్యానర్లు "సమ్మెనకిం దాలో వంటి నినాదాలతో తెలుగుదేశం జెండాలతో కార్యకర్తలు ఊరేగింపులో పాల్గొన్నారు. స్త్రీలుకూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆటోలూ-ఈరోజు

'ఆత్మీయులు'

సాయంత్రం. 5-30 గంటలకు తెలుగు చలనచిత్రం. నటీనటులు నాగేశ్వర రావు, వాణిశ్రీ తదితరులు.

అవసరాన్ని బట్టి రిక్రూట్‌మెంట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 15:

శుక్రవారం అర్థరాత్రముండి ఎన్.జి.వో.ల ప్రారంభించే నిరవధిక సమ్మె వల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితి గురించి, రాష్ట్రప్రభుత్వ శాంతిభద్రతల ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీనివాస్‌కుమార్ ఈ ఉదయం సచివాలయంలో సీనియర్ ఐ.ఏ.ఎస్. పోలీసు అధికారులతో చర్చలు జరిపారు.

అనంతరం శ్రీ శ్రీనివాస్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ విదేయులైన ప్రభుత్వ సిబ్బందికి, సమ్మె దృష్ట్యా తలుగజేయవలసిన రక్షణ గురించివివరించి పట్లు తెల్పారు.

సమ్మెలో పాల్గొనని వి ధే యు లైన సిబ్బందికి జంటనగరాల్లో అయాకాలనీల మంది పోలీసు రక్షణతో రవాణా సదుపాయం కల్పించ బడుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ డెయిరీలు కూడా సమ్మెలో చేరు తున్నందున, ఆర్.టి.సి. నుండి తగినంత మంది డ్రైవర్లను రప్పించ నున్నట్లు. ప్రధాన కార్యదర్శి తెల్పారు. శాంతి భద్రతలకు పరిరక్షణకు అదనపు పోలీసు బలగాన్ని రప్పించగలనని ఆయన అన్నారు.

శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వానికి తోడ్పడతామని తెలుగు దేశం పార్టీ కార్య కర్తలు ముందుకు వస్తున్నందున వారి సహకారాన్ని స్వీకరిస్తారా అని ప్రశ్నించగా, ప్రభుత్వానికి ఎవరి సహాయం అవసరం లేదని ప్రభుత్వమే సకల చర్యలు గైకొనగలదని శ్రీ శ్రీనివాస్ కుమార్ బదులు చెప్పారు.

సచివాలయంలోని ఐ.ఏ.ఎస్. యేతర గెజిటెడ్ అధికారులు కూడా సమ్మెలో పాల్గొనవున్న దృష్ట్యా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయగలమని ప్రధాన కార్యదర్శి ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

ఎన్.జి.వో.ల సమ్మె దృష్ట్యా జిల్లాల్లో సిబ్బంది రిక్రూట్‌మెంట్ ప్రారంభించారా అని ప్రశ్నించగా ఇంకా ప్రారంభించలేదని, అవసరాన్ని బట్టి రిక్రూట్ మెంటు జరుగుతుందని శ్రీ శ్రీనివాస్ కుమార్ చెప్పారు.

ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి మధ్య ఒప్పందం కుదిరిందని ఆయన చెప్పారు.

ఎన్.జి.వో. లతో కూడా చివరి క్షణంలో అంగీకారం ఏర్పడగలదని ఆశిస్తున్నారా అని అడిగిన ప్రశ్నకు శ్రీ శ్రీనివాస్ కుమార్ బదులు చెబుతూ తాము ఏమీ చెప్పజాలమని, ఎన్.జి.వో.లు ఎప్పుడైనా వచ్చి చర్చలు జరపవచ్చని ఆ విషయం వారు నిర్ణయించుకోవాలని అన్నారు.

మలేసియా భారతీయ కార్మికుల దుస్థితి

కులాలాంపూర్, జూలై 15:

పామాయిల్ తోటలో పనిచేసే భారతీయ కార్మికులకు కూలీ ఇవ్వకుండా, వారిని హింసించినందుకు ఆ తోట యజమాన్యంపై కోర్టుకు వెళ్ళాలని మలేసియాలోని భారతీయ సంతతి ప్రజల పూనింది. ఆ పామాయిల్ తోటను స్థానిక వ్యక్తికలు "హెల్స్ ఎస్టేట్"అని వ్యవహరిస్తున్నారు.

చెప్పిన మాట వినని కార్మికులనుకొట్టి కోళ్ళ హౌలాలో వేసి బంధిస్తున్నారని ఆ ఎస్టేటు (తోట) నుంచి పారిపోయి వచ్చిన ఎన్. సరస్వతి అమ్మాళ్ (23) చెప్పింది. కూలీలకు కూలీ ఇవ్వకుండా స్థానికంగా తయారయ్యే మద్యపానీయాలు ఇస్తున్నారని కూడా ఆమె అన్నది.

తమను క్రూరంగా హింసించి వేధిస్తున్నారని ఆమె ఉచిత న్యాయ సహాయం చేసే ప్రభుత్వ బ్యూరోకు ఫిర్యాదు చేసింది.

కార్మికులను ఈ విధంగా అమానుషంగా హింసించిన వారిపై చట్టపరంగా తగు చర్య తీసుకోవలసిందిగా కార్మిక మంత్రి దాటుక్ మన్ హామ్‌కామ్ అన్నారు. పోలీసులు ఆ ఎస్టేట్ సూపర్‌వైజరును నిర్బంధంలోకి తీసుకున్నారు. కార్మికుల వాజ్మూలాలు నమోదు చేయడానికి ఒక బృందాన్ని పంపించారు అని పీనియర్ పోలీసు అధికారి చెప్పారు. ఎస్టేట్ మేనేజర్లు ఏమీ మాట్లాడటం లేదు. ఈ లోగా కార్మికులకు విపక్ష పార్టీలవారు ఆహారం, డబ్బు సహాయంగా ఇస్తున్నారు.

దత్తాత్రేయ విమర్శలకు ఉపేంద్ర జవాబు

హైదరాబాద్, జూలై 15:

ప్రభుత్వ ఉద్యోగులు తలపెట్టిన సమ్మె అర్థాలను ప్రజలకు వివరిస్తూ వారి తోడ్పాటును పొందేలా తెలుగు దేశం పార్టీ చేస్తున్న ప్రయత్నాలను పార్టీ కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్ర గట్టిగా సమర్థించారు.

ప్రజాస్వామ్య అధికార పార్టీ తమ ప్రభుత్వానికి చే యూ త వివ్వడంలో అసమంజసమేమీ లేదని శ్రీ ఉపేంద్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ చేసిన విమర్శలకు జవాబుగా అన్నారు. జనతా ప్రభుత్వ హయాములో మాజీ జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో ప్రభుత్వ కార్య కలాపాలకు దాహాటంగా యిచ్చిన తోడ్పాటును శ్రీ ఉపేంద్ర ఈ సందర్భంలో గుర్తు చేశారు.

ఉద్యోగుల సమ్మె కాలంలో తెలుగు దేశం పార్టీ నాయకుల అదేశాలను తీసుకోవలసిందిగాను, పార్టీ నిర్వహించే బంద్‌లను, ప్రదర్శనలను జయప్రదం చేయడంలో తోడ్పడవలసిందిగాను కలెక్టరను ప్రభుత్వం అదే కించించిన్న అవత్య ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

సమ్మెకు మద్దతు

హైదరాబాద్, జూలై 15:

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులసమ్మెకు కేంద్ర ప్రభుత్వోద్యోగుల, కార్మికుల సమాఖ్య రాష్ట్ర విభాగం పూర్తి మద్దతును ప్రకటించింది. ప్రజాస్వామ్య యుతమైన కార్మిక హక్కుల పునరుద్ధరణ కోసం ఉద్యోగులు జరుపుతున్న వీరోచితమయిన పోరాటం న్యాయమైన పోరాటమని ఈ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాకర్ నాయర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రిటైర్మెంట్ వయసును తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిరంకుశ నిర్ణయాన్ని తమ సమాఖ్య ఇంతకుముందే వ్యతిరేకించిందని, ఉద్యోగుల నిరవధిక వెట్టుచలా పొంగిన భావను చేయకుండా ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతి రేకంగా భూస్వామ్య వ్యవస్థలో లాగా అభివృద్ధి నిరోధకమైన వైఖరిని ప్రదర్శిస్తోందని అయిన విమర్శించారు. ఉద్యోగుల సమస్యల విషయంలో ఈ విధంగా వ్యవహరించడం పాశవికం. నియంతృత్వం, ఫాసిజం తప్ప మరేమీ కాదని అయిన అన్నారు. ఏ సంస్థా కష్టపడి సంపాదించుకున్న ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందా? అయిన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల తమ పోరాటంలో విజయం సాధించగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, ఉద్యోగుల కోర్కెలను వెంటనే పరిష్కరించవలసిందిగా ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, జూలై 15:

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు తదితరం వున్నాయి:

బియ్యం:	
మసూరి పొట్టి	రు. 346.00
బాంబ పొట్టి	రు. 250.00
తొన్నలు తెల్లని	రు. 200.00
పచ్చని	రు. 138.00
ముక్క తొన్న రోజర్	రు. 200.00
రాగులు	రు. 135.00
జజ్జలు	రు. 138.00
గోధుమ బిచ్చి	రు. 315.00
పప్పులు	రు. 245.00
శనగలు	రు. 280.00
ఉలవలు	రు. 190.00
ఎనుపు కొయ్యలు బొట్టివి	రు. 910.00
బొడుగులు	రు. 825.00
మిర్చి మెలంకం	రు. 550.00
ఉల్లిపాయలు	రు. 110.00
ధనియాలు	రు. 500.00
దంతసంపు	రు. 450.00
బెల్లం	
అనకాపల్లి రకం	రు. 425.00
విజయవాడ రకం	రు. 300.00
అమదాలు	రు. 462.00
నువ్వులు	రు. 745.00
10 కిలోల కూరగాయల ధరలు:	
హిప్పాంగంతో:	
బంగాళాదుంపలు	రు. 21.00
టమాటాలు	రు. 52.00
బెండకాయలు	రు. 15.00
వంకాయలు	రు. 12.00
పచ్చిమిర్చి	రు. 15.00
పచ్చిమండి:	
బంగాళా దుంపలు	రు. 22.00
టమాటాలు	రు. 70.00
బెండకాయలు	రు. 17.00
వంకాయలు	రు. 11.00
పచ్చిమిర్చి	రు. 14.00
పచ్చ అరటిపళ్ళు గెల	రు. 23.00
మొనగాడి పండు	రు. 50.00
యాపిల్స్:	
కశ్మీరా	రు. 150.00
రాయల్ డెలిషియస్	రు. 260.00
సర్ల్ ప్రాట్	రు. 4.00

ఉద్యోగుల సమ్మెకు వ్యతిరేకంగా నగరంలో శుక్రవారం నాడు తెలుగు దేశం జరిపిన ఊరేగింపు.

తప్పుల తడక ప్రభుత్వం వివరణ: ఎన్. జి. ఓ.ల వాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 15:

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణసంఘం ప్రతినిధులతో చర్చలు విఫలమయ్యాక, గురువారం రాత్రి ప్రభుత్వం జారీచేసిన వివరణ ప్రజలను పెడదారి పట్టించేదిగా వుందని వాస్తవాలను కప్పిపుచ్చి సమస్యల వక్రీకరణకు ఆ ప్రకటనలో దోహదం చేస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ ఎన్.జి.ఓ.ల సంఘం ఛైర్మన్ శ్రీ కాకి విశ్వనాథం విమర్శించారు.

ప్రభుత్వం గత ఏప్రిల్‌లో జారీచేసిన ఆర్డినెన్సులో ఆర్టికల్ 10 (1) మినహా మిగిలిన వాటినన్నిటిని మార్చిలోపలి ప్రభుత్వం అమల్లో స్వచ్ఛం చేసేందని ఉద్యోగుల కోర్కెల పోరాట సమితి నాయకుడు అంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు.

సు పీ కోర్టు తీర్పు వచ్చిన పిదప ప్రాథమిక హక్కు (2) రద్దుచేస్తామని ప్రభుత్వం లిఖిత పూర్వకంగా ప్రజాసి ఇవ్వాలని కోర్కెను ప్రభుత్వం తిరస్కరించిందని అయిన చెప్పారు. కనీసం అ వ్యవహారం మూడవ వ్యక్తికి వదలి పెట్టడానికి కూడా ప్రభుత్వం అంగీకరించలేదని ఆయన తెల్పారు.

ఎన్.జి.వో.ల కోర్కెలు తిర్చడానికి రు. 60 కోట్లు అర్థు అవుతుందని ప్రభుత్వం యిచ్చిన వివరణ ప్రజలను పెడదారి పట్టించేదిగా వుందని, అందుకు రు. 6 కోట్లయినా అర్థుకాదని శ్రీ కాకి విశ్వనాథం అన్నారు. రు. 6 కోట్లలో కూడా మూడు కోట్ల రూపాయలు రుణాలు, అడ్వాన్సుల కింద వుంటుందని, అది ప్రభుత్వానికి తిరిగి వచ్చేదేనని ఆయన వివరించారు.

కనుక ఆర్థిక నియంత్రణ ప్రోత్సాహకాలు ప్రభుత్వ సిబ్బంది 1976 నుండి అమలులో వున్నాయని, వాటివల్ల ఉద్యోగికి అందు ఆరు రూపాయల ప్రయోజనం వుంటు దిగాని, ప్రభుత్వం చెప్పినట్లు 5 వేల రూపాయల నుండి 50వేల రూపాయవరకు అవుతుందని ఆయన వివరించారు.

ఉద్యోగులు కాదని, ఉద్యోగాలకిచ్చే ప్రోత్సాహాలు వెనక్కి తీసుకుంటే కేంద్ర ప్రభుత్వం తరి చేస్తుందని శ్రీ కాకి విశ్వనాథం చెప్పారు.

ఎన్.జి.వో.ల పైవి ప్రజలను రెచ్చగొట్టడమే ప్రభుత్వ వివరణ ఉద్దేశమని ఆయన విమర్శించారు.

ఉద్యోగులు కోరిన గృహనిర్మాణ సమాఖ్య ఏర్పాటు వేతనాల వ్యత్యాసాల పరిశీలన సంఘం ఏర్పాటు, సచివాలయం, సచివాలయేతర సిబ్బంది మధ్య వ్యత్యాసాల పరిశీలన సంఘం ఏర్పాటు కాయిదెన్సియల్ నివేదిక రద్దు మొదలైనవి అంగీకరించి ప్రభుత్వానికి లెఖ్ఖలేదని ఆయన తెల్పారు.

విధానాల నిర్ణయానికి ముందు ఉద్యోగ సంఘాలతో చర్చించాలనే కోర్కెను ప్రభుత్వం తిరస్కరించిందని ఆయన చెప్పారు. కొత్త ప్రభుత్వం సిబ్బందికి చేసింది ఏమిలేదని శ్రీ కాకి విశ్వనాథం వివరించారు.

మద్రాసులో కృత్రిమ వర్షం

మద్రాసు జూలై 15:

నగరంపై అమెరికన్ వాతావరణ శాస్త్ర వేత్త లు కృత్రిమ వర్షం కురిపించారు. వారు ఒక సిల్వర్ అయోడైడ్ క్యాండిల్‌ను కాల్చగా మబ్బులు క్రమ్మాయి. ఈ కార్యక్రమం 45 ని. సేపు జరిగింది.

మీనంబాకం విమానాశ్రయం వద్ద అమ్మబడిన ప్రత్యేక రాడార్‌పై ఈ కృత్రిమ వర్షం కాస్త తిలకించామని ప్రభుత్వ కార్యదర్శి శ్రీ కె. చొక్కలింగం చెప్పారు. అంతకు ముందుగానే ఈ ప్రక్రియ అమలు సమయంలో గాని సహజవర్షం కురువలేదని అన్నారు. వర్షపాతం వివరాలు వెంటనే తెలియరాలేదన్నారు.

ఎంతో కాలంగా వేచి వున్న ఈ క్యాండిల్స్ గురువారం మధ్యాహ్నమే ఇక్కడకు చేరుకున్నాయని అధికార ప్రతినిధి తెలిపారు. పోలవరం, రెడ్ హిల్స్ రిజర్వాయరు ప్రాంతాలపై వర్షం కురిపించింది.

ఇకముందు ఈ విధంగా కృత్రిమ వర్షం కురిపించే బాధ్యత ఈ అమెరికా బృందం వహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నది. సెప్టెంబరు వరకు సరిపడేంత నీళ్ళు అయోడైడ్ వున్నది. జులై 1న ప్రక్రియ ప్రారంభం కావలసి వున్నది. కాని సామాగ్రి రావడం ఆలస్యమయింది.

లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నరు డా॥ ఆర్. జయచంద్రారెడ్డి

రామారావు రేడియో ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

యం ఎక్కువవున్న ఉద్యోగులు కూడా అందులో భాగం కావాలని కోరడం ఎంత సమంజసమో, న్యాయమో ప్రజలే ఆలోచించాలి.

ప్రభుత్వ కార్యకలాపాలను, కార్యాలయాల నిర్వహణను క్రమబద్ధంచేసి ప్రభుత్వోద్యోగులకు విస్తృతమైన రక్షణ కలిగించడానికి నిర్దేశించిన అర్హతనిస్సును అనారోగ్యకరమైనదిగా ఉద్యోగులహక్కులను హరించే నిరంకుశ శాసనంగా చిత్రించే విధానం ఎంత సబబో మీరే నిర్ణయించండి.

అడుకోట్ల ప్రజా సంక్షేమం మాకు ధ్యేయం. కాని అరులక్షల ఉద్యోగుల సంక్షేమం మాత్రమే మా లక్ష్యం కాగూడదని, ఈ నాటి అరుకోట్ల ఆశేష తెలుగు ప్రజాబాహినిలో జనసమందరం భాగమేనని, అందరి క్షేమాన్నీ గురించి వర్తించడమే ప్రతిపక్షాల కర్తవ్యమని నా పరిపూర్ణ విశ్వాసం.

ఈ గడుతర బాధ్యతను గుర్తించ వలసిన సమయంలో సోదర ఉద్యోగులు సొమ్మూటాలతో, సహకారంతో వ్యవహరించకపోవడం నా దురదృష్టం.

కాని వర్క ప్రజాహితం ఎంతో విశాలమైనదో నా మీద వుంచిన భారాన్ని, బాధ్యతనూ సక్రమంగా నిర్వహించడమే నాధర్మమని గుండె రాయి చేసుకొన్నాను.

అనుక్షణం ఆదేశాలను అందించే మహాశక్తిమైన శక్తిగా, నా మనుగడకు ఊపిరిపోసే జీవశక్తిగా నా పురోగమనకు వెలుగుబాటలు తీర్చిదిద్దే నిర్దేశకులుగా, మీ వాడిగా మీ సేవకన్ సర్వం త్యాగం చేసిన తెలుగువాడిగా, మీ అజ్ఞలకు ఎదురు చూస్తుంటాను. వాటిని బట్టి దాల్చడమే నా ప్రథమ కర్తవ్యమని భావిస్తున్నాను. అందులో ఈ సమస్యను మీ ముందు వుంచుతున్నాను. ధర్మ నిర్ణేతలు న్యాయనిర్ణేతలు ప్రజలే. సోదర ఉద్యోగుల సమ్మె మీద తీర్పు ప్రజలే ఇవ్వాలి."

ఇ.ఎస్.ఐ. సిబ్బంది సమ్మె

హైదరాబాద్, జూలై 15:

రాష్ట్రంలోని ఇ.ఎస్.ఐ.డి. ఆస్పత్రులలోనూ, డిస్పెన్సరీలలోనూ పనిచేస్తున్న ఉద్యోగులుకూడా సమ్మె చేస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ఇన్సూరెన్స్ వైద్య సిబ్బంది, సంఘం (ఐ.ఎన్.టి.యు.సి) ప్రధాన కార్యదర్శి శ్రీ ఉస్మాన్ పాష్మా తెలియజేశారు.

కర్నాటక మంత్రుల కార్లకు స్వల్ప ప్రమాదం

బెంగుళూరు, జూలై 15:

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి విమానాశ్రయంలో స్వాగతం ఇచ్చాక తిరిగి వెళ్ళిపోతున్న కొందరు రాష్ట్ర మంత్రులు ప్రయాణం చేస్తున్న కార్లతో సహా ఐదుకార్లు విమానాశ్రయం సమీపంలో కదలడానికి సందులేక ఒకదాని నొకటి గుద్దుకున్నాయి. ఈ సంఘటనలో ఎవరూ గాయపడలేదు.

ముందు వెళ్తున్న కారు డ్రైవరు ఉన్నట్లుండి బ్రేకులు వేయడంతో ఈ సంఘటన జరిగింది. కొన్ని కార్లు హెడ్ లైట్లు పాడైనట్లు తెలుస్తున్నది.

ఎం. ఏ, ఎం. ఎస్. సి. ప్రవేశ పరీక్షల గడువు పొడిగింపు

హైదరాబాదు, జూలై 15:

ఉస్మానియా విశ్వ విద్యాలయం ఎం. ఏ, ఎం. ఎస్ సి, ఎం. కాం, ఎం. బి. ఏ (దే), బి. ఎల్ ఐ. ఎస్. సి. కోర్సులకు ప్రవేశాలు జరిగే ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోడానికి గడువును ఈనెల 16 నుంచి 25 వ తేదీ వరకూ పొడిగించారు. ప్రవేశపరీక్షలు ఆగస్టు 6, 7 తేదీలకు వాయిదా వేశారు. తేదీలు తరువాత ప్రకటిస్తారు.

కాశ్మీరు అసెంబ్లీ ఉపసభాపతి

శ్రీనగర్, జూలై 15:

జమ్మూకాశ్మీరు శాసన సభ డెప్యూటీ స్పీకరుగా నేషనల్ కాన్ఫరెన్సుకు చెందిన శ్రీ మహమ్మద్ దిలావర్‌మీర్ ఎన్నికయ్యారు.

టీచర్ల సమ్మె సంకల్పం విరమణ

(1-వ పేజీ తరువాయి)

సంవత్సరాల సర్వీసుగల వారికి స్పెషల్ ప్రమోషన్ గ్రేడ్ ఇవ్వడానికి ఒప్పందం కుదిరినట్లు చెప్పారు.

1వ గ్రేడ్ అర్హత గలిగి రెండవ గ్రేడ్ వేతనంతో పనిచేస్తున్న అన్ని రకాల భాషా పండితులకు గ్రేడ్-1 స్కేలు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది.

ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ట్రెజరీ కంట్రోలు లేకుండా జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది.

ప్రైవేటు విద్యాసంస్థల నిమిత్తమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నతమ కోర్కెపై, దశలవారిగా వాటిని ప్రభుత్వం తీసుకోవడానికి ఒప్పుకున్నట్లు వారు తెలిపారు.

రాష్ట్రంలోగల సుమారు 700 అన్ఎయిడెడ్ పాఠశాలలను రద్దుచేసి, వాటిని పాఠశాలలకు ఐటీ చేసేందుకు గూడా ప్రభుత్వం అంగీకరించిందని వారు అన్నారు.

ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు అక్రమంగా తొలగించిన ఉపాధ్యాయులను ప్రత్యామ్నాయంగా ఉద్యోగులు తీసుకున్నవారికి వేరుగా జీతాలు చెల్లించుటకు ప్రభుత్వం అంగీకరించింది.

ఎలక్షనీ రాక్, పురపాలక సంఘాలు కేంద్రగల విద్యా సంస్థలలో పనిచేసే వారికి 1968 ఏప్రిల్ 1వ తేదీకి పూర్వం చెల్లించవలసిన రు. 85 లక్షల బకాయిలను వెంటనే కిడుదల చేసేందుకు ప్రభుత్వం ఒప్పుకున్నట్లు వారు వివరించారు.

ప్రభుత్వం అంగీకరించిన కోర్కెలన్నింటికీ సంబంధించి పది రోజులో ఉత్తర్వులు జారీ చేసేందుకు అంగీకరించినట్లు వారు చెప్పారు.

పోస్ట్ గ్రాడ్యుయేట్ అర్హతలు పొందినవారికి అదనపు ఇంక్రిమెంట్లు ఇచ్చుటకు ప్రభుత్వం అంగీకరించిందని వారు తెల్పారు.

లెక్చరేరియన్లు, పి. జి. అసిస్టెంట్లు, రీగ్రూపింగ్‌లో మిగిలిపోయిన కేడర్ స్కేళ్లతో సహా అన్ని సమస్యలు త్వరలో చర్చించి పరిష్కరించడానికి ప్రభుత్వం ఒప్పుకున్నదని వారు అన్నారు.

ప్రొవిసనల్ ఉత్తర్వులపట్ల ఆ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉపాధ్యాయులు పొందుతున్న టీ, టా వెరీ కన్సెషన్, వివా

జగన్నగరాలలో సినిమాలు

తెలుగు :

అగ్నిపుత్రుడు - సుదర్శన్-70, అమరావతి-70, శేషమహల్, శ్రీకృష్ణ-70, రాజ్యలక్ష్మి, ప్రభాత్, రాధిక.
మగధీరోపాఖ్యానము-సుభాష్, మీరా డీలక్స్, అంజలి, పద్మం 70, కోణార్క, శ్రీదేవి, కోణార్క్ జ్యోతి
గ్రహణం విడిచింది- తిరుమల 70, మీరా
పరదేశీకుడు - దీపక్
అయిదుగురు - స్వామిటాకీస్
నా గుంపులో - కాదని, అప్సర
పేదరాసి - చిత్రజ
నిరపరాధి మొనగాడు- శ్రీ లక్ష్మీటాకీస్
అడవి సింహం-బాలాజీ చిత్రమందిర్
తరంగిణి - సోజుల్
రెండు జెళ్ళసీత - మేనక
కిరాయి రంగడు - జయంత్
శివుడు శివుడు శివుడు - సుధా 35
దుర్గాదేవి - సుదర్శన్ 35, అలంకార్, శోభన, కన్యాకుమారి - నాగర్
అమాయకుడు కాదు అసాధ్యుడు - ప్రసాద్ 35, ప్రశాంత్
మాయగాడు - శాంతి,
గూఢచారి నెం. 1. సంగం, పారడైజ్
పులిబెబ్బులి - వెంకటేశ్ 70
బాగర సంగమం - దేవి,
తండ్రిపాపడు - జానకిరామా
జమీందారుపు బాటపాలి -సంధ్య 35, మిథునభిడుగు - సంధ్య 10,

హిందీ :

మిస్టర్ నటరాజ్ - సంతోష్ 70, నటరాజ్, సూర్య్,
బోర్-బోలీస్-కృష్ణ 35. మంజు.
అల్లా, అంబ, రాజదీపక్, విమల్, కమల్, శ్యామ్.
పత్తేపత్తా - జమ్మూద్
కిరణ - రామ్ దివేకర్.
గీత్ - మనోహర్
కామ్‌బోర్ - సత్య
మహాగ్ - సైక్లైస్
షోలే - వెంకటరమణ-70, శ్రీదేవి
షోర్ మా బాయే షోర్ - అశోక్
కౌతక్ - రాయల్ సుభాష్, దీపక్, గోకుల్, అనంత్
మేరే హుజూర్ - జత
మామూమ్ - మిథి పాలెస్
మాన్ అపిన - కల్పన
దిస్తా కాగజ్ కా - తరంగ్, కమ, తోడ్ కిశాయే - రామకృష్ణ 70.
అనా ప్యార్ కరే - సన్ని, రంగ్ తిరంగి - పరీహీన్, మహావీర్ - మహేశ్వరి, అంధా కానూన్ - పరమేశ్వరి
ఆదమీ - దిలీప్ షాహ్
హిమ్మత్‌వాలా - విక్రాంతి.
నులాన్-ఎహ్మద్ - ఆశా
ఏక్ హీ భూల్ - జయాసినిమా
లవ్ స్టోరీ - రీగల్
నేత్ దోహి - పర్వతి
టియూనక్ - ట్రిలాండ్

ఇంగ్లీషు :

బ్రిటిష్ నెస్ టు వర్డర్ - పద్మావతి
సాఫెస్ హార్వెస్ట్ - ప్రభాత్ 70
ది గ్రేట్ డిక్టేటర్ - సంగీత్ 70
కాన్సెర్ అండ్ వి. డి. - లిబర్టీ.
కానన్‌ది జార్వారిన్ - కిశోర్
ఎక్స్‌కాలిబర్ - శ్రీనివాస్
జట్ జజ్ టీవ్ ఫీ - సైక్లింగ్
హెర్ టీ గోస్ బనావస్ - టివోలి

మలయాళం;

కామరాత్రులు - ప్లాజా
సీక్రెట్ అప్ వైస్ - లైట్‌హవుస్
"10" - మహేష్

ఉదయం సినిమాలు

తెలుగు :

ప్రాణం విడిచింది- సుదర్శన్ 35. రాజేశ్వర్
సహస్రశిరచ్ఛేద అపూర్వ
చింతామణి - గోకుల్
ప్రేమ ఏమోక్లు - వసంత్
మనమహాజు - విక్రాంత
అగ్నిపిడుగు - ఏకే
కన్నె దొంగ -శ్రీకృష్ణ చిత్రమందిర్
మౌనగీతం - శాంతి
అందిపోటు - శ్రీనివాస
కిరాయి రంగడు - సంగం
బహదూరపు బాటసారి - అలంకార్
కన్యాకుమారి - సరళి
అమాయకుడు కాదు అసాధ్యుడు - దివి 70
గూఢచారి నెం. 1. - లత వెంకటరమణ
ప్రేమనగర్ - వెంకటేశ
డార్లింగ్ డార్లింగ్ - సంధ్య-35

హిందీ :

జెహరీలా ఇన్సాన్ - ప్రభాత్ 35
ఏక్ బార్ కహో - లిబర్టీ
దిస్తా కాగజ్ కా - సంగీత్
లూట్ మార్ - జమ్మూద్
అనా ప్యార్ కరే - ప్రభాత్-70
బాత్‌లయ్ కా మహారాజా - విద్యావతి
రంగ్ తిరంగి - ప్రశాంత్
జీవాహై ప్యార్ మైన్ - పరీహీన్
మన్ మేరీ లైలా - దిలీప్
విజేత - వసంత
డిస్కో డాన్సర్ - పరమేశ్వరి
సమక్ హాలాలి - మహేశ్వరి 11
దహనిక్ - నవరంగ్

ఇంగ్లీషు :

జాగ్వార్ లివర్స్ - వంకిత్ 11 45
ఏ లాంగ్ రైడర్స్ - ప్రభాత్ 11 (1-45)

మలయాళం :

కామరాత్రులు - కిశోర్
నెక్కి హ్యాపీమూన్ - అశోక్

తమిళం :

గోపురంగళ్ సాయివతిల్లై - టివోలి సైక్లింగ్

ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాలు

అనంతపురం జూలై 15

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ యూనివర్సిటీ ఈ నెలఖరు లోపల అన్ని జిల్లాలలో నూ అధ్యయన కేంద్రాలను ఏర్పాటు చేయగలదని వైస్ చాన్సెలర్ ప్రొఫెసర్ జి. రామిరెడ్డి పత్రికా విలేకరులతో అన్నారు.

ఈ అధ్యయన కేంద్రాలు జిల్లా ముఖ్య పట్టణాలలో గల ఒక ప్రముఖ కళాశాలలో ఏర్పాటు చేయటం జరుగుతుందనీ ఈ కేంద్రాలు వారానికి మూడు రోజులు సాయంత్రం 5 గం. నుండి 9 గం. వరకూ పని చేస్తాయని ఆయన అన్నారు.

ఒక్కొక్క కేంద్రంలో తరగతులకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య 200 మంది 250 వరకూ వుంటుందనీ, ఈ కేంద్రాల్లో పార్టుటైమ్ ట్యూటర్లు పని చేయగలరనీ ఆయన వివరించారు.

ఈ కొత్త విద్యావిధానంలో రేడియోలు, టెలివిజన్‌లు, కాసెట్లు వీడియో టేపులు, ఫిల్మ్‌లు మున్నగు ఆధునిక పద్ధతులు అమలు జరుపబడగలవని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం ఓపెన్ యూనివర్సిటీలో ఎథిక్స్ అకౌంటెన్సీలో ఒకడిప్లొమా కోర్సు ప్రారంభింపబడగలదన్నారు.

మాస్కోకు అరాఫత్ ప్రయాణం రద్దు

మాస్కో, జూలై 15

పాలస్తీనా విమోచనానంతర్ యాసర్ అరాఫత్ తన మాస్కో ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్లు ఇక్కడి పి. ఎల్. ఓ. దౌత్య కార్యాలయంలోని అధికారులు తెల్పారు.

పి. ఎల్. ఓ., పటాన్యస్థలో వచ్చిన చీలిక గురించి, రష్యాకు వచ్చిన హితమిత్రులైన సిరియాతో తనకు వచ్చిన తగాదా గురించి చర్చించడానికి శ్రీ అరాఫత్ ఉక్రజారాజధాని మాస్కో వెళ్ళవలసి ఉంది.

మళ్ళీ మాస్కో ఎప్పుడు వెళ్లేదీ శ్రీ అరాఫత్ కొత్తగా తేదీని నిర్ణయించు కోబడినది పి. ఎల్. ఓ. అధికారులు తెల్పారు.

శ్రీ అరాఫత్ మాస్కో ప్రయాణాన్ని రద్దు చేసుకున్న కారణాలపై వ్యాఖ్యానించడానికి వారు నిరాకరించారు. అయితే ఈ నిర్ణయాన్ని తిమబుకున్నది శ్రీ అరాఫత్ కాని సిరియాకాదని వారు స్పష్టం చేశారు.

చిత్ర జగత్

- గీతా



పైనెల కాంగ్రెస్ (ఐ) కార్యకర్తల శిక్షణకు నాలుగు శిబిరాలు

న్యూఢిల్లీ, జూలై 15

కాంగ్రెస్ (ఐ) ఏ.ఐ.సి.సి. కార్యకర్తలు, డి.సి.సి.ల అధ్యక్షులు సుమారు 800 మందికి ఢిల్లీలో శిక్షణ శిబిరాలను ఏ.ఐ.సి.సి (ఐ) అనుబంధ విద్యా విభాగం నిర్వహిస్తుంది.

ఈ 800 మందిని 200 మంది చొప్పున నాలుగు శిబిరాలుగా విభజించి ఒక్కొక్క శిబిరాన్ని వారం రోజులు నిర్వహిస్తామని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఎం సీ సెన్ విలేకరులకు చెప్పారు. కాంగ్రెస్ (ఐ) ప్రాతిపదిక సిద్ధాంతాల గురించి, దేశీయ అంతర్జాతీయ పరిస్థితులగురించి, కీలకాంశాలగురించి ఈ శిబిరాలలో పాల్గొనే వారికి వివరిస్తారు.

ఈ శిక్షణ శిబిరాలను ఒకటి తరువాత ఒకటిగా నిర్వహిస్తారు. ప్రతి శిబిరాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రారంభిస్తారు. దేశీయాంగిక, విదేశీ వ్యవహారాలు, ఆర్థిక శాఖలవంటి ప్రధాన శాఖల మంత్రులు ఈ శిబిరాలలో ప్రసంగిస్తారు. ఈ శిబిరాలకు పార్టీ కార్యనిర్వాహణాధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి అధ్యక్షత వహిస్తారు. మొదటి శిబిరం ఆగస్టు 1న ప్రారంభం అవుతుంది.

పైనెల కాంగ్రెస్ (ఐ) ఆలూరు సమితిలో అధిక దిగుబడి వంగడాలు రైతులకు సరఫరా

ఆలూరు జూలై 15

ఆలూరు సమితిలో 1983-84 ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వ్యవసాయ కార్యక్రమాల క్రింద అధిక దిగుబడినిచ్చే వరి విత్తనాలు, జొన్న, వెరశనగ విత్తనాలను రైతులకు సరఫరా చేయడం లక్ష్యంగా నిర్ణయించబడినట్లు తాలూకా వ్యవసాయ శాఖ అధికారి శ్రీ టి. మల్లారెడ్డి తెలియజేశారు. కనీస దిగుబడి సరళం కింద ఆలూరు తాలూకాలో వెరుశనగ పంట వేయడానికి పద్నాలుగు మండల ఎంపిక చేశామని, ఒక్కొక్క గ్రామానికి నూట యాభయి హెక్టార్ల భూమి ఎంపిక చేశామని, అందుకుగాను ప్రతి గ్రామానికి ఇరవై పేలరూపాయలు ఉణ సౌకర్యం కల్పించడానికి నిర్ణయించబడినట్లు తెలిపారు.

పొద్దుతిరుగుడు పువ్వు అభివృద్ధి పథకం క్రింద బుదువండల హెక్టారులో సాంద్ర వ్యవసాయ పద్ధతులు నిర్వహించడానికి పది గ్రామాలు ఎంపిక చేశామని ఒక హెక్టారుకు పైజు ప్రదర్శన క్షేత్రాన్ని నెలకొల్పు గ్రామాలు ఎంపిక చేశామని అయన చెప్పారు. ఈ గ్రామాల రైతులందరికీ పొద్దుతిరుగు పువ్వు, సామూహిక నారుమళ్ళను ఇవ్వడం నీటిరక్షణ పథకం క్రింద, నీటి పథకం క్రింద కాలువలు తుంబడాలు చేశామని తెలిపారు.

వేరుశనగ పంటకు సబ్సిడీ ధరకు సూపర్ ఫాస్ఫేటును చిన్న, సన్నకారు రైతులకు సరఫరా చేయడానికి 10 టన్నులు కేటాయించామని తెలిపారు. వెనుకబడిన ప్రాంతం దృష్ట్యా చిన్న రైతులకు ఉచితంగా జొన్న విత్తనాలు కలిపి పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు.

అధికారులబదిలీలపై రోశయ్య విమర్శకు రాజేశ్వర్ జవాబు

హైదరాబాదు, జూలై 15:

ప్రభుత్వ ఉన్నతాధికారులను నిర్దాక్షిణ్యంగా బదిలీ చేసింది తీ లగించింది కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వంలో నేనుగదా అని విమర్శించారు. సీనియర్ అధికారులను తొలగించడం ప్రభుత్వమే కంపల్సరీ పదవీవిరమణలో అర్థం లేదని అయన అన్నారు. శ్రీ పొన్నాల్ల లాంటి సీనియర్ అధికారి శ్రీ రోశయ్య హోం మంత్రిగా ఉండగానే "ఆరోగ్య కారణాలపై శలవు పెట్టి వెళ్ళిపోయారన్నది శ్రీ రోశయ్యకు శ్రీ రాజేశ్వర్ గుర్తు చేశారు.

లాంగోవాల్‌కు హోంమంత్రి సూచన

న్యూఢిల్లీ, జూలై 15:

ప్రభుత్వానికి, అకాలీదళ్ ప్రతినిధులకు ఉమ్మడి జరగబోయే చర్చల్లో నీళ్ళు, రాజధానులయిన్లో సరళ వ్యక్తి రేఖలు తలదాచుకోవడం, అయిదాలను దాటడం వంటి అంశాలను కూడ చర్చించాలని కేంద్ర హోంమంత్రి శ్రీ పి. సి. సేథి అకాలీదల్ అధ్యక్షులు శ్రీ సంత్ హరిచంద్ సింగ్ లాంగోవాల్‌కు సూచించారు.

శ్రీ లాంగోవాల్ రాసిన లేఖకు ఈ నెల ఎడవ తేదీన శ్రీ సేథి ఇచ్చిన సమాధానంలో ఈ సూచన చేశారు. అన్ని వర్గాలవారు సంతోషి సమస్యకు పరిష్కారము కుదరాలని ఆశ్రుంతో ఎన్నారని, పంజాబ్‌లో పరిస్థితి క్షీణించకుండా సకల చర్యలు గైకొనవలసివుందనే అభిప్రాయంతో శ్రీ లాంగోవాల్ ఏకీభవిస్తారని ఆశిస్తున్నమని శ్రీ సేథి రాశారు.

కావలెను

బి.ఇడి. లెక్కలు, ఇంగ్లీషు, సైన్సు పోస్టులు, తెలుగు, హిందీ, టీచర్సు కావలయును. వెంటనే ఈ క్రింది అడ్రసుకు సంప్రదించండి.కరస్పాండెంట్,శ్రీయోగేంద్ర బాల విద్యాలయము. వీరవల్లి, కృష్ణాజిల్లా.

బహిరంగ వేలము

కాలపరిమితి గడిచినప్పటికి విడిపించనివడ్డులు

(1) శేట్ దలిచంద్ సుందర్‌మల్, పాన్ బ్రోకర్, 13/168, అవారివీధి, నెల్లూరు వారితాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని వడ్డులు. 29.12.80 నుండి 12.6.81 దీ వరకు గల వడ్డులుమూలు 19 అంబుటములు పేలు కేటలాగులో వివరించినప్రకారం 27,7.83తేది వుదయం గం. 10ం నుండి 13/168 అవారివీధి, నెల్లూరులోబహిరంగంగా వేలంజరుపబడును.

(2) ధనలక్ష్మి పాన్ బ్రోకర్స్ పి. బి. ఎల్. నెం. 199/73—74 లు 10/559, పంతపేట, నెల్లూరు వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని వడ్డులు ది. 8.11.80 నుండి 16.3.82వరకుగల వడ్డులు 28.7.83తేది వుదయం గం. 10ల నుండి 10 559 పంతపేట, నెల్లూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

(3) శేట్ జంపాలాల్ అండ్ సన్స్, పి. బి. యుల్. నెం. 7/80—81 లు. 13/332 అవారివీధి. నెల్లూరు వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని వడ్డులు 16.1.78 నుండి 21.6 82 దీ వరకు గల మూలూరు 43 వడ్డులు 28 7 83 దీ మధ్యాహ్నం గం. 2 ల నుండి 13/332 అవారి వీధి, నెల్లూరులోబహిరంగముగావేలంజరుపబడును.

(4) రతన్‌లాల్ జైన్, పాన్ బ్రోకర్, 8—2—52 జండామాను వీధి,చిత్తూరు పి. బి. ఎల్. నెం. 3/73—74 లు వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని వడ్డులు , 13.11.79నుండి 25.9.81 తేది వరకు గల వడ్డులు 31.7.83 దీ వుదయం గం. 10 లనుండి 8.2.52 జండామాను వీధి, చిత్తూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

(5) కె. రామరత్నమ్మ, పాన్‌బ్రోకర్స్ 8.8.15 గాంధి రోడ్డు, చిత్తూరు వారి తాలూకు కాలపరిమితి గడిచి నప్పటికివిడిపించని వడ్డులు 10.8.81 నుండి 13.3.82 దీ వరకు గల వడ్డులు 1.8.83తేది వుదయం గం. 10 ల నుండి 8.8.15. గాంధీరోడ్డు. చిత్తూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

కె. వి. రామకృష్ణారావు,
ప్రభుత్వము నియమించిన వేలముదారు,
11 /268, పంతపేట, నెల్లూరు.

లక్కవరం గ్రామపంచాయితీ

తొండరు నోటీసు

ఆర్. ఒ. సి. నెం. 54/83
తేది 11—7—83

పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురం తాలూకా లక్కవరం గ్రామ పంచాయితీకి రూ. 35,200 లు విలువగల గ్రావెల్ రోడ్డు వేయుటకు పంచాయితీ రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి నూటికి రూ.2.50 చొప్పున ధరపాట్లు కట్టిన రసీదులతోపాటు సీలు చేయబడిన తొండర్లు తేది.19.7.83 సం.ము సాయంత్రము గం.2.00వరకూ పట్టరు గ్రామ పంచాయితీ పర్సంటీ మరియు లయన్‌ఛార్జి కార్యనిర్వహణాధికారి వారికి చేరులాగున దాఖలు చేసుకో గోరడమైనది. అదే రోజున చేరిన తొండర్లు సాయంత్రం గం. 2.30 కు హాజరైన తొండరుదారుల సమక్షములో తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలు చేసి అందు తెలుసుకొనవచ్చును.

(సం) మట్టా వెంకటేశ్వరరావు,
పర్సంటి మరియు ఇన్‌చార్జి
కార్యనిర్వహణాధికారి

శ్రీకాళహస్తి పంచాయితి సమితి కార్యాలయం

R. O. C. No. 630/83-A
Dt. 8—7—83

తొండరు నోటీసు

చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తి పంచాయితి సమితికి వివిధ రకములైన టేకు కలపను తేదీలు 31—3—1984వరకే వరకు అనగా 1983—84వ సంవత్సరమునకు దఫవారీగానవరకూ చేయుటకు వీలు చేసినతొండర్లు సరళ తొండరు షెడ్యూలులో తెలిపిన షరతులమనుసరించి 2.8.83 వ తేది సాయంత్రం 3 గంటల వరకు సరళ పంచాయితీసమితి కార్యాలయములో స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం 4 గంటలకు హాజరైన తొండరుదారుల సమక్షములో తొండర్లు తెరువబడును. ప్రతి తొండరుదారు రు.100లు ధరావత్తు శ్రీకాళహస్తి పంచాయితి సమితి సాధారణ నిధికు శ్రీకాళహస్తి ఉప ఖజానాలో చెల్లించి సరళ చలాను ప్రతి తొండరుకు జతపరచవలెను.

తొండరు షెడ్యూలుకొరకు 1.8.83వ తేది దరఖాస్తులు ఈ కార్యాలయమునకు పంపుకొనవలెను. సరళ తొండరు ఫారం ఖరీదు రు. 10 లు ఈ పంచాయితి సమితి సాధారణనిధికు మరియు అమ్మకము పన్ను రు.0—40 లు, '040—సేల్సు టాక్సు" నిధికు చెల్లించిన తొండరు షెడ్యూలు ఇవ్వబడును.

పి. మునిసురదరం పిళ్ళై,
మండల వికాశాధికారి—ఇన్‌చార్జి
శ్రీకాళహస్తి.

చర్మవ్యాధులు

చర్మవ్యాధులు, ఆస్త్మా, బలహీనత, సిద్ధవైద్యములో నయమవుతుంది. మా ప్రధాన సిద్ధవైద్యులు Dr. R.V. రాజన్RMP[Ind] SMP క్రింది తేదీలకు ప్రతి నెలా వస్తున్నారు. తామర, నల్ల మచ్చలు, రంగుమచ్చలు, తిమిరి, చాప పొట్టు మాదిరిగా వుండేవి, దగ్గు, ఆస్త్మా, రొమ్ము, ఉబ్బసము, బలహీనత, జీవితి సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించండి. సంప్రదించే ఫీజు రూ. 10/— లు.

సంప్రదించే వేళలు :
ఉ. 9 నుండి సా. 4 వరకు

ప్రతి నెలా తేదీలు :
18 & 19 హైదరాబాదు—
తాజ్‌మహల్ హోటల్, అబిడ్స్‌రోడ్.
20 నైజాగ్—
హోటల్ ఊటీ, దాబా గార్డెన్స్.
21 రాజమండ్రి—
శాంతి నివాస్ లాడ్జి, మెయిన్ రోడ్,
22 భీమవరం—
శంకర్ కేఫ్, తాలూకాఆఫీసు ఎదురుగా
23 విజయవాడ—
మోడరన్ కేఫ్, సామారంగం చౌక్.
24 గుంటూరు—
ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25 ఒంగోలు —
హోటల్ అభిలాష్, ట్రంక్ రోడ్.
26 నెల్లూరు—
శ్రీకోమలా లాడ్జి, జి. జి. స్ట్రీట్.
27 తిరుపతి—
హోటల్ భీమాస్,రైల్వేస్టేషన్ సమీపం

Karthikeya Vaidyasalai
PALANI-624601 Tamilnadu.



ప్రభుత్వోద్యోగుల సమ్మెపై ప్రజలే తీర్పు యివ్వాలి

నేము ప్రజా ప్రతినిధులం. మా బాధ్యత ప్రజా సంక్షేమాన్ని కరివక్షించడం. మీ వరిధి కోరిన, నీది ప్రభుత్వం ఇచ్చి ప్రజల సొమ్మేనని గమనించాలి. ప్రజా ధనానికి కేవలం మేము ధర్మకర్తలం మాత్రమే. ఇదీ చెప్పడం జరిగింది. మమ జనమైన సంతోషపరచు సోదర ఉద్యోగుల కోరికలు అంగీకరించడం జరిగింది. కాని వాటిని మా ముందు వుంచుతున్నాము. ఆలోచించి నిర్దేశించవలసినదిగా అఖిలాంధ్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాము. నిర్ణయం మీది.

ప్రజా నిర్ణయమే ప్రభుత్వ నిర్ణయం

సోదర ప్రభుత్వోద్యోగుల సమ్మె చేయాలనే తుది నిర్ణయం మనస్సుకు బాధ కలిగిస్తోంది.

అరు లక్షల ప్రభుత్వోద్యోగుల కోర్కెలలోని న్యాయాన్యాయాలను, ఉచితానుచితాలను ప్రతి ఒక్కరూ విడివిడిగా ఆలోచించవలసిన అవసరంవుంది రాష్ట్రం ఆర్థికంగా 52 కోట్ల ప్రభుత్వోద్యోగుల జీతభత్యాల కోసం భర్తీవుతున్నది. ప్రజల్లో సగానికి సగంపైగా దారిద్ర్య రేఖకు అట్టడుగున మగ్గిపోతున్న సమయంలో, ప్రతి ఒక్కరూ రాష్ట్రాభ్యుదయానికి పాటుపడవలసిన తరుణంలో, పేదరికం నిర్మూలన, విద్యాప్రగతి, శీఘ్ర పారిశ్రామీకరణ, సాంస్కృతిక పునరుజ్జీవనం వంటి జటిల సాంఘిక లక్ష్యాలను సాధించవలసిన అవసరం వుండగా మన శక్తి సామర్థ్యాలను ఏ కొద్ద మంది ప్రయోజనాల కోసమో వృధా చేయడం సముచితమేనా ?

ప్రజా ప్రతినిధులమైన మేమే కాకుండా కార్యాలయ నిర్వహణలైన ప్రభుత్వోద్యోగులకు కూడా ప్రజా సంక్షేమం చూడవలసిన బాధ్యత వుందా లేదా ?

విజ్ఞులయిన మీరే ఆలోచించండి.

ప్రభుత్వోద్యోగుల కోర్కెలు ఎంత వరకు సమంజసమైనవి ? దీనిపై ప్రజలే తీర్పు చెప్పాలి.

1983 ఏప్రిల్ 10 నాటి ప్రభుత్వ ఆర్డినెన్స్ (నెం. 5) నిజానికి ప్రభుత్వోద్యోగులకు ప్రయోజనాలను కలగించడానికి ఉద్దేశించబడినదే అయినప్పటికీ దీనిని తప్పుగా అర్థం చేసుకోవడం, వక్రంగా భాష్యం చెప్పడం దురదృష్టకరం.

ఈ ఆర్డినెన్సు వల్ల ప్రభుత్వోద్యోగుల హక్కులకు ఎలాంటి భంగకూ వాటిల్లదు. పైగా వారికి యితోధిక పరిరక్షణ కనుగుతున్నది. ఈ ఆర్డినెన్సు క్రింద చేసే నిబంధనలన్నీ శాసన సభ ముందు వుంచి ఆమోదం పొందవలసిన అవసరం వున్నది. ఈ రక్షణ ఇంతకుముందు ఎప్పుడూ ప్రభుత్వోద్యోగులకు లేదు.

నాన్ గజిటెడ్ ఉద్యోగులలో చాలా మందికి ప్రమోషన్‌ల విషయంలో ఎంతో అసంతృప్తి వుంది. సీనియారిటీ వున్నప్పటికీ ప్రతిభ పేరుతో తమకు ప్రమోషన్‌లు యివ్వకుండా అన్యాయాలకు గురి చేస్తున్నారనే అభిప్రాయం వారిలో ప్రబలంగా వున్నది. ఈ విషయాన్ని కృష్ణాంగా పరిశీలించి, పరి సమస్యను పరిష్కరించే ఉద్దేశంతో ఆర్డినెన్సులో 4 (2) సెక్షను ప్రవేశ పెట్టడం జరిగింది. దీని వల్ల నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సీనియారిటిని ప్రమోషన్‌కు ప్రాతిపదికగా తీసుకోవలసి వుంటుంది.

ఆర్డినెన్సు రాక ముందు ఏ ప్రభుత్వోద్యోగి అయినా 48 గంటలకు పైగా పోలీసు కస్టడీలో వున్నప్పుడు అతను ఉద్యోగం నుండి సస్పెండ్ అయినట్టే లెక్క. ఇది ఉద్యోగుల సంక్షేమానికి భంగకరమని ప్రభుత్వం గుర్తించి దీనిని ఆర్డినెన్స్ ద్వారా తొలగించడమైనది.

కొంతమంది ప్రభుత్వోద్యోగులు ఇప్పుడు వున్న నిబంధనలను తమ యిష్టానుసారం ద్వారా తమకు అనుకూలంగా సవరించుకుంటూ స్వప్రయోజనాలను సాధించుకుంటున్నారన్న అభిప్రాయం చాలామంది ఉద్యోగులలో వుంది. అందువల్ల ఇటువంటి అన్యాయాలు ఇక మీదట జరగకుండా నిరోధించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిబంధనల సవరణకు మార్గదర్శక సూత్రాలను నిర్దేశించింది. ఆర్డినెన్స్‌లోని 13 వ సెక్షన్ ఆ పొక్కం కోసం ఉద్దేశించబడినదే. అర్హత వున్న వ్యక్తులున్నప్పుడు అర్హత లేని వ్యక్తులకు నిబంధనలు సడలించి ఉద్యోగాలు గాని, ప్రమోషన్‌లుగాని ఇవ్వకుండా ఇక మీదట ఈ ఆర్డినెన్స్ నిరోధిస్తుంది. ప్రభుత్వోద్యోగులకు విస్తృతమైన రక్షణ కల్పించడానికి నిర్దేశించిన ఈ ఆర్డినెన్సు వారి ప్రయోజనాలకు ఎలా భంగకర మవుతుంది?

18 లక్షలకు పైగా ఉద్యోగార్థులైన యువకులు ఉపాధి కేంద్రాల ముందు ఉద్యోగం కోసం పడిగాపులు పడుతున్న సమయంలో రిటైర్‌మెంటు వయస్సును 55 సంవత్సరాలకు తగ్గించడం సరైన చర్య కాదా? ఈ చర్య వల్ల అనేక శాఖల్లో మొత్తం 30 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు ఇవ్వడానికి వీలు కాలేదా? దీని వల్ల పోలీసు శాఖలో, వైద్య శాఖలో — ఇలా అనేక శాఖలలో కొత్తవారికి ఉద్యోగాలు కల్పించలేదా?

ఇవన్నీ మీరు ఆలోచించండి -
మీరే న్యాయ నిర్ణేతలు, ధర్మ నిర్ణేతలు -
ప్రజా నిర్ణయం ప్రభుత్వానికి ఎప్పుడూ శిరోధార్యమే

డైరెక్టరు, సమాచార, పౌర సంబంధ శాఖ, హైదరాబాదు

DIPR No. 1811/Ad. I/C2/83

అంధ్ర నుంచి బియ్యం కొనుగోలు: కర్నాటక వెనుకంజ

బెంగుళూర్, జూలై 15:

ఆంధ్రప్రదేశ్ నుంచి 30 వేల టన్నుల బియ్యం కొనాలనే నిర్ణయాన్ని కర్నాటక ప్రభుత్వం మార్చుకున్నది. ఇందుకు రూ 15 కోట్ల ఖర్చుగాన మరో రూ 9 కోట్ల పని దీగా ఖర్చు చేయవలసి వుంటుందని ఇది లాభకరం కాదని రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి శ్రీ జి. బసవన్నప్ప విలేకరులకు చెప్పారు.

కర్నాటకలో ప్రస్తుతం ధాన్యం కొరతకు స్వార్థపరులు చర్యలే కారణమని వ్యాపారులు వ్యాయంగ వ్యవహారాలపై ఎనియోగదారుల ప్రయోజనాలు పరిరక్షించడం తప్పక తాడోపేడని అయన అన్నారు.

బస్సు బోల్తా: ఒకరి మృతి

పూనె జూలై 15:

ఇదటికి దక్షిణంగా 35 కిలోమీటర్ల దూరంలో పూనె-బెంగుళూరు రహదారిపైన నడాడి సమీపంలో ఒక ప్రైవేటు లక్జరీ బస్సు తిరబడి ఒక వ్యక్తి మరణించాడు. మరో ముగ్గురు గాయపడ్డారు బస్సు బొంబాయినుండి మంగుళూరు వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది.

అంధ్ర నుంచి బియ్యం కొనుగోలు: కర్నాటక వెనుకంజ

బెంగుళూర్, జూలై 15:

ఆంధ్రప్రదేశ్ నుంచి 30 వేల టన్నుల బియ్యం కొనాలనే నిర్ణయాన్ని కర్నాటక ప్రభుత్వం మార్చుకున్నది. ఇందుకు రూ 15 కోట్లు ఖర్చుగాన మరో రూ 9 కోట్ల పని దీగా ఖర్చు చేయవలసి వుంటుందని ఇది లాభకరం కాదని రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి శ్రీ జి. బసవన్నప్ప విలేకరులకు చెప్పారు.

కర్నాటకలో ప్రస్తుతం ధాన్యం కొరతకు స్వార్థపరుల చర్యలే కారణమని వ్యాపారులు వ్యాయంగ వ్యవహారాలపై ఎనియోగదారుల ప్రయోజనాలు పరిరక్షించడం తప్పక తాడోపేడని అయన అన్నారు.

హింద్ మజ్దూర్ కిసాన్ పంచాయతీ సభ

హైదరాబాద్, జూలై 15:

హింద్ మజ్దూర్ కిసాన్ పంచాయతీ జాతీయ కార్యవర్గం ఈ నెల 20, 21 తేదీలలో ఇక్కడి ఆంధ్ర వారర్యవర్తి బిరవత్ హాలులో శ్రీ జార్జి ఫెర్నాండెజ్ (ఎం.పి.) అధ్యక్షతన సమావేశమవుతుంది. ఆ రోజున 2 నుండి 12 వరకు దేశ వ్యాప్తంగా ఆందోళన జరపవలసిందిగా పిలుపునిచ్చారు. శ్రీయుతులు కర్పూరీ ఠాకూర్, రామ్ విలాస్ పాస్వాన్ ప్రభృతులు హాజరవుతారు.

వెబు. తరగతుల సంక్షేమ మండలి

రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ మండలి కార్యవర్గ సమావేశం ఈ నెల 24వ తేదీ ఉదయం 10-30కి హిమాయత్ నగర్ లిబర్టీ టాకీస్ దగ్గరగా ఉన్న తెల్లాన్ భవన్‌లో జరుగుతుంది. కొత్త అధ్యక్షుడిని కూడా అన్నదే ఎన్నుకొంటారు

జైల్ సింగ్‌కు ఆంద్రోపోవ్ సందేశం

మాస్కో, జూలై 15:

సోవియట్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైనందుకు తమకు అభినందనలు తెలుపుతూ సందేశాలు పంపినందుకు దేశాధ్యక్షులు శ్రీ జైల్‌సింగ్, ప్రధానమంత్రి శ్రీమతి గాంధీలకు శ్రీ ఆంద్రోపోవ్ ధన్యవాదాలు తెలియజేశారు.

రెండు దేశాలమధ్య స్నేహసహకారాలు అందాలు మరింత బలపడగలవన్న ఆకాంక్షను శ్రీ ఆంద్రోపోవ్ తమ సమాధానంలో వ్యక్తంచేశారు.

ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

కడిరి జూలై 15:

కడిరి తాలూకా జె.సి.ఎ.యు. ఆధ్వర్యంలో ఇక్కడ బహిరంగసభ జరిగింది. ఎన్.జి.వో. సంఘం అధ్యక్షుడు శ్రీ నయ్యపరెడ్డి అధ్యక్షత వహించారు.

తెలుగుదేశ

నీటి వనరులు లేని గ్రామాలకు ప్రాధాన్యత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 15:
మంచినీటి కార్యక్రమాల అమలులో నీటి వనరులు లేని గ్రామాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు చెప్పారు.

మిగతా గ్రామాలలో గల నీటి ఎద్దడిని బట్టి మంచి నీటి సౌకర్యాలు కల్పించబడుతుందని శ్రీ రామారావు తనను మంగళవారం కలసిన చిత్తూరు జిల్లా పరిషత్ అధ్యక్షులు, శాసన సభ్యుల నుద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు.

జిల్లాలో మంచినీటి కల్పనకు అనావృష్టి సహాయ కార్యక్రమాలకు హెచ్చు నిధులను కేటాయించాలని చిత్తూరు జిల్లా పరిషత్ అధ్యక్షులు దార్లపల్లి కుతూహలమ్మ ముఖ్యమంత్రికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

పాడుబడిన బావులు, అడ్డపుల పెంపకం, చెరువులు, చెక్‌డ్యాంల నిర్మాణ కార్యక్రమాలకు తమ ప్రాధాన్యం ఏర్పాటు చేస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. పిట్ట వ్యవసాయాన్ని తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆయన చెప్పారు.

అంతకుముందు రోజు కమీషనర్ శ్రీ ఎస్. వి. గిరి ప్రసంగిస్తూ, చిత్తూరు జిల్లాలో ఉపాధి కల్పించే కార్యక్రమాలకు రు. 424.06 లక్షలు కేటాయించబడినట్లు చెప్పారు. ఈ మొత్తంలో వర్తమాన సంవత్సరంలో కేటాయించిన రు. 141.75 లక్షలు గూడా చేరి ఉంది. అదే కేటగిరీలో ఈ జిల్లాలో గ్రామీణ నీటి సరఫరాకు రు. 310 లక్షలు కేటాయించబడ్డాయని. ఈ మొత్తంలో వర్తమాన సంవత్సరానికి ఇచ్చిన రు. 69 లక్షలు గూడా చేరి ఉందని ఆయన వివరించారు.



విజయవంతమయిన 11 వ సంయుక్త వారం!
రోజూ 3 ఆటలు 2—30 6—00 9—00



సుదర్శన్ 35 ఎంఎం
వి/సి—హైదరాబాద్
సీతారామ — వరంగల్
శ్రీనివాస — మిర్యాలగూడ
అలంకార
వి/సి—సికింద్రాబాద్
రాజరాజేంద్ర - న్యూప్రేమ్ — విజయవాడ, నల్గొండ
శ్రీనివాస — రామవరం, దాచారం
కిన్నెరసాని — ఖమ్మం

అడ్వాన్సు బుకింగ్:— రోజూ ఉ. 11 గం. నుండి సా. 1 వరకు & సా. 4 నుండి 5 గం. వరకు కలదు.

వాస్తవాలు మరుగుపరచి మాట్లాడే ముఖ్యమంత్రి

పొద్దటూరు ఎన్ టి టి హోమ్ జరిగిన పత్రికా విలేఖరుల సమావేశములో ముఖ్యమంత్రి రాయలసీమ వర్యటనలో ఉద్యోగుల నిజమైన కోర్కెలను మరుగుపరిచి సామాన్య ప్రజానీకాన్ని, యువకులకు "ఉద్యోగులపైకి ఉసిగొలిపి ప్రజాస్వామ్య కిటుకులను, ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని హరిస్తున్నారని యస్ జి. ఓ. సంఘం అధ్యక్షుడు తెలియజేశారు.

పొద్దటూరులో బహిరంగ సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి వాస్తవాని, మరుగుపరచి ఉద్యోగుల పిల్లలకు ప్రతి ఒక్కరికీ నెలకు స్కూలుఫీజు నిమిత్తం 150 రూపాయలు యివ్వాలని ఎన్. జి. ఓ లు కోరినట్లు ప్రజలకు చెప్పారు ఇది అసత్యమైనది. ఒక కుటుంబంలో ప్రయివేటు పాఠశాలలో చదివేవారికి కుటుంబంలో యిద్దరికిమాత్రం సంవత్సరానికి వారి ప్రభుత్వం రూ. 70 యిస్తూ దాన్ని రూ. 150కి పెంచిందని, అన్నారు అని నిర్ణయాన్ని మలుపుపరచవలసిన నైతిక బాధ్యత ముఖ్యమంత్రిపై వుందని ఆయన అన్నారు ఈ సదుపాయాన్ని ప్రభుత్వోద్యోగుల్లో కేవలం 2 శాతం మంది మాత్రమే వినియోగించుకుంటున్నారన్న విషయం మనకున్నది. రాష్ట్రం మొత్తం మీద ప్రభుత్వానికి ఈ ఖర్చు క్రింద అయ్యేది కేవలం, కొన్ని వేలు మాత్రమే దీన్ని ముఖ్యమంత్రి తీవ్రంగా చిత్రీకరిస్తూ, ప్రజలను ఉద్యోగులపైకి ఉసిగొల్పడం భావ్యంగా లేదనికూడా ఆయన విమర్శించారు.

ఉద్యోగులలో కనుంబ నియంత్రణ ప్రోత్సహించుటకు ఇంక్రిమెంట్లు ప్రవేశపెట్టి, ఒక్కొక్కరికి రు 3000 నుండి 50000 ఖర్చు పెట్టుతున్నామని ముఖ్యమంత్రి చెప్పడం పెద్దఅబద్ధమన్నారు. ఈ పథకం కేంద్రప్రభుత్వ అంగీకారంతో అమలుపరచ బడుతుందని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి, రాష్ట్ర శ్రేయస్సే ముఖ్యమని భావిస్తే, న్యాయసమ్మతమైన కోర్కెలు అంగీకరించి, సమ్మె విరమించి రాష్ట్రాన్ని అస్తవ్యస్త పరిస్థితినుండి కాపాడి వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. (కం)

ఇటీవల బ్యాంకాక్, సింగపూర్, కౌలాలంపూర్ పర్యటించివచ్చిన సాంస్కృతిక బృందాన్ని "బాలభారతి" సత్కరించింది. ఆచార్య తిరుమల ప్రసంగిస్తున్న దృశ్యం.

సాంస్కృతిక బృందానికి బాలభారతి సన్మానం

హైదరాబాదు, జూలై 15

నగరంలో ప్రముఖసంస్థ "బాలభారతి" ఇటీవల విదేశాలలో విజయవంతమయిన పదర్శనలు ఇచ్చివచ్చిన సాంస్కృతిక బృందాన్ని సత్కరించింది. బాంకాక్, కౌలాలంపూర్, సింగపూర్‌లలో నృత్యం, మేజిక్, సంగీతం, లలితాగానం ప్రదర్శించి వచ్చిన శ్రీమతి ఉషాగాయత్రి, ప్రొఫెసర్ బి. వి. పట్టాభిరామ్, శ్రీ పి. వి. చలపతిరావు, ఆచార్య తిరుమల బాలభారతి తరపున సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఇ. వి. సుబ్బారావు పుష్పమాలలు వేసి బాలభారతి "జ్ఞాపిక"లను అందజేశారు. సంస్థ అర్థ నైశంగ్ సెక్రటరీ శ్రీ జి. వెంకటరెడ్డి తమసంస్థ కార్యకలాపాలను వివరించారు

సన్మాన అనంతరం కళాకారులు విదేశాలలో తమ అనుభవాలను, వింతలను, విడ్డూరాలను విశదీకరించి, ప్రేక్షకులకు ఆనందం కలిగించారు. అనంతరం కుమారి పద్మ పర్యవేక్షణలో బాలురు పంతొమ్మిదేళ్ల వయస్సుగల చిన్నారి బాలికలు ముద్దుగొలిపించే నృత్యాన్ని ప్రదర్శించి పదిమందులకు ఆనందం కలిగించారు.

ముందుగా సంస్థ సెక్రటరీ శ్రీమతి సుశీలారాణి అతిథులను ఆహ్వానించగా అర్థనైజింగ్ సెక్రటరీ శ్రీ జి. వెంకటరెడ్డి వందన సమర్పణ గావించారు.

కేంద్ర సిబ్బందికి వేతన సంఘం

సౌత్‌బ్లెయిర్, జూలై 15: కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగుల కోసం నాల్గవ వేతన సంఘాన్ని నియమిస్తోందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీ శుక్రవారం ప్రకటించారు.

అండమాన్, నికోబార్ ప్రధానకార్యాలయం సమాఖ్య సమావేశంలో శ్రీ ముఖర్జీ ప్రసంగిస్తూ సంఘం కోసం ఎవరు ఆందోళన చేయనక్కరలేదని, సంఘం ఉద్యోగుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలిస్తుందనిచెప్పారు. ఉద్యోగులు ప్రభుత్వానికి కళ్ళు, చెవులు వంటివారని ఆయన అభివర్ణించారు. ప్రభుత్వ కార్యక్రమాల ఫలితాలను ప్రజలకు అందేటట్లు చూడవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులసమస్యలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించవచ్చునని అన్నారు.

మోపూరులో దాన్యంఅక్రమ రవాణా: లారీ పట్టివేత

నెల్లూరు, జూలై 15: నెల్లూరు జిల్లా వెంకటగిరి తాలూకా మోపూరు గ్రామంలో 105 బస్తాల ధాన్యము ను అక్రమ రవాణా చేయుచున్న లారీని ఈ నెల 12వ తేది రాత్రి పహరాలో వెంకటగిరి డివ్యూటి తహసిల్దారు శ్రీ వి. నాగభూషణం పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న 105 బస్తాల ధాన్యాన్ని గ్రామ మునసబుకు అప్పగించి దర్యాప్తు పారంభించారు.

లారీ డ్రయివరు, ధాన్యపు యజమానులు పరారు నిత్తగించారు. స్వాధీనం చేసుకున్న ధాన్యపు విలువ పదహారు వేల రూపాయలు చేస్తుందని అంచనా. డివ్యూటి తహసీల్దారు చాకచక్యంగా వలవన్ని పట్టుకోగలిగారు. దర్యాప్తు కొనసాగుతున్నది. స్వాధీనం చేసుకున్న ధాన్యం తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా ఎగుమతి చేయబడుటకు ఉద్దేశించబడిందని తెలుస్తున్నది. (శ)



Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna.
Phones: 36992, 35867.